




ESTD: 1999
www.voodayam.com

# వుదయం

వరంగల్ 08-10-2026 గురువారం | సంపుటి : 11 | సంచిక : 295 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur

Follow us on







# ఓటు హక్కు పరిరక్షణే ధ్యేయం

**ఇండియా కూటమి పోరాటం ఆగదు**
**నాటి బ్రిటీష్ వైఖరినే నేటి బీజేపీ అవలంబిస్తోంది**
**విపక్ష నేతల అరెస్టుపై మండిపడిన తెలంగాణ ముఖ్యమంత్రి**

## రాహుల్ నాయకత్వానికి కేంద్రం భయపడుతోంది



**హైదరాబాద్, అక్టోబర్ 7 (వుదయం) :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీలతో పాటు కాంగ్రెస్, ఇండియా కూటమికి చెందిన ఇతర పార్లమెంట్ సభ్యుల అక్రమ అరెస్టులు విఫల ప్రభుత్వ అహంకారానికి, నైరాశ్యానికి పరాకాష్ఠ అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో చోటుచేసుకుంటున్న విపరిణామాలపై, కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఆందోళన బాట పట్టాయి. దీనిలో భాగంగా మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం వైపు నిరసన ర్యాలీగా వెళ్తున్న విపక్ష నాయకులను పోలీసులు అడ్డుకుని ముందస్తు తీసుకున్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి, దేశ ప్రజల ఓటు హక్కును కాపాడటానికి రాహుల్ గాంధీ సాగిస్తున్న అకుంఠిత పోరాటాన్ని చూసి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీవ్ర భయాందోళనలకు గురవుతోందని విమర్శించారు. "మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ ప్రభుత్వం కూడా లోకమాన్య బాల్ గంగాధర్ తిలక్, మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి మహానాయకులను ఇలాంటి చిన్నపాటి సాకులు చెప్పే అరెస్టు చేసింది" అని ఆయన గుర్తుచేశారు. "బ్రిటిష్ జనతా పార్టీగా వ్యవహరిస్తున్న బీజేపీ ఒక విషయాన్ని స్పష్టంగా తెలుసుకోవాలి. దేశ ప్రయోజనాల కోసం దేనికైనా సిద్ధపడే మా సంకల్పాన్ని, పట్టుదలను ఏ శక్తులు సడలించలేవు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య శక్తులు విజయం సాధించే వరకు, చివరి రక్తం బొట్టు వరకు ఇండియా కూటమి పోరాడుతుంది" అని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దేశ యువత ఆశాకిరణాలను, వారి స్వరాలను అణచివేయడం బీజేపీ వల్ల కాదని పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సాగుతున్న ఈ ఉద్యమంలో విజయం సాధించే వరకు విశ్రమించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# తెలంగాణ బలం.. యువత నైపుణ్యమే

**ప్రపంచ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానం : మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, అక్టోబర్ 7 (వుదయం) :** తెలంగాణ రాష్ట్రానికి ఉన్న అతిపెద్ద బలం ఇక్కడి యువతలోని నైపుణ్యం, ప్రజ్ఞాపాటవాలు, అంతర్జాతీయ స్థాయి పోటీతత్వమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ అనన్యమైన ప్రతిభ కారణంగానే హైదరాబాద్ నగరం సాంకేతికత, నూతన ఆవిష్కరణలు, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు (జీసీసీ) దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా రూపుదిద్దుకుందోనని ఆయన పేర్కొన్నారు.జూబ్లీహిల్స్‌లో బుధవారం నిర్వహించిన డీఈ షా ఇండియా సంస్థ 30వ వార్షికోత్సవ వేడుకలకు మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా భాగ్యనగరంలో డీఈ షా సాధించిన మూడు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానం.. ఈ నగరంపై, ఇక్కడి ప్రతిభావంతులైన మానవ వనరులపై సదరు సంస్థకు ఉన్న అచంచలమైన నమ్మకానికి నిదర్శనమని చెప్పారు.

ఈ వేడుకల్లో భాగంగా డీఈ షా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు ఎడ్డీ ఫిష్‌మన్, అనూప్ ప్రసాద్, నీల్ కాట్‌జ్‌లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సంస్థ భారత విభాగానికి చెందిన మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్య గొర్రెపాటి, లక్ష్మీ ప్రసాద్ కోనేటిలతో పాటు సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని అపారమైన అవకాశాలను ప్రారంభంలోనే గుర్తించిన అంతర్జాతీయ స్థాయి ఆర్థిక, సాంకేతిక దిగ్గజాల్లో డీఈ షా ముందు వరుసలో ఉందని మంత్రి గుర్తుచేశారు. 1996లోనే ఈ సంస్థ తన తొలి భారతీయ కార్యాలయాన్ని ఇక్కడే ప్రారంభించిందని తెలిపారు. 'కేవలం 20 మంది సభ్యులతో ప్రారంభమైన డీఈ షా ఇండియా ప్రయాణం, నేడు హైదరాబాద్, బెంగళూరు, గురుగ్రామ్‌లలో 2,000 మందికి పైగా ఉద్యోగులతో విస్తరించడం అభినందనీయం. సాంకేతిక రంగాలు, ఆర్థిక పరిశోధనలు, ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కార్పొరేట్ విభాగాల్లో ఇక్కడి బృందాలు ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి సేవలు అందిస్తున్నాయి" అని వివరించారు. గడిచిన మూడు దశాబ్దాల కాలంలో హైదరాబాద్ సాధించిన ప్రగతితో డీఈ షా వృద్ధి ముడిపడి ఉందని వ్యాఖ్యానించారు. భాగ్యనగరం ప్రపంచస్థాయి సాంకేతికతకు, ఆర్థిక సేవల సంస్థల నిర్వహణకు కేంద్రబిందువుగా మారిందన్నారు. అంతర్జాతీయ సంస్థలు కేవలం తమ శాఖలను నడిపే వేదికగా కాకుండా, భవిష్యత్తు సాంకేతికతల అభివృద్ధికి, నూతన ఆవిష్కరణలకు తెలంగాణను ప్రధాన కేంద్రంగా ఎంచుకునేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఇదే క్రమంలో నియోపోలిస్ ప్రాంతంలో డీఈ షా తమ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని మంత్రి శ్రీధర్‌బాబు హృదయపూర్వకంగా స్వాగతించారు. ఈ నూతన కేంద్రం హైదరాబాద్ భవిష్యత్తుపై, తెలంగాణ వృద్ధి ప్రయాణంపై సంస్థకు ఉన్న గాఢమైన విశ్వాసానికి బలమైన సూచికని అన్నారు. రాష్ట్రంలో విస్తరించేందుకు ముందుకు వచ్చే ప్రపంచ స్థాయి సంస్థలకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి, సులభతర వాణిజ్య నిర్వహణ, పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ తెలంగాణను అంతర్జాతీయ స్థాయిలో మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

## ఫోర్త్ సిటీలో అమరవీరుల కాలనీ నిర్మించాలి



**జగిత్యాల అక్టోబర్ 7 (వుదయం) :** తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి శనిలా పరిణమించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. బుధవారం జగిత్యాలలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబంతో పాటు బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతి ఆరోపణల్లో, గడిచిన మూడేళ్ల వ్యవధిలో కనీసం మూడు రూపాయల అవినీతిని కూడా నిరూపించలేకపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ జీవితం తెరిచిన పుస్తకమని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో సరైన పాలన అందించడం చేతకాకనే రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలకు పాల్పడుతున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు.

## ఇంతే కదా...!




## 2047 నాటికి సముద్ర రంగానిదే కీలక పాత్ర : నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (ఎఎంస్) :** అంతర్జాతీయ భాగస్వామ్యాలు, పరస్పర విశ్వాసమే పునాదిగా స్వేచ్ఛాయుత, రక్షణాత్మకమైన, నిబంధనలకు లోబడిన సముద్ర వ్యవస్థను నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్ తన నౌకా రంగాన్ని, ఓడల నిర్మాణ సామర్థ్యాన్ని, పర్యావరణహిత నౌకాయానాన్ని విస్తరించేందుకు వేగంగా అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా వెల్లడించారు. కేంద్ర నౌకాయాన, జలమార్గాల మంత్రిత్వ శాఖ మరియు అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఉమ్మడిగా న్యూఢిల్లీలో నిర్వహించిన 'సాగర్‌మథన్: ది గ్రేట్ ఓషియన్స్ డైలాగ్' మూడో సంస్కరణ ముగింపు సమావేశానికి ప్రధాని మోదీ సందేశాన్ని పంపారు.

# నిమ్స్ లో పెరిగిన రోగుల తాకిడి

- **రోజుకు 5,000కుపైగా రోగులు..**
- **5వ తేదీన ఒక్కరోజే ఓపీ 5,635..**
- **ఇన్వెస్టిగేషన్స్ 5,088.. ఐపీ 306**



**హైదరాబాద్, అక్టోబర్ 7 (వుదయం) :** నిమ్స్ ఆసుపత్రిలో గత నెల రోజులుగా రోగుల తాకిడి గణనీయంగా పెరిగింది. ఓపీ, ఇన్‌పేషెంట్ సేవలతో పాటు వివిధ వైద్య పరీక్షలు (ఇన్వెస్టిగేషన్స్) చేయించుకునేందుకు వచ్చే రోగుల సంఖ్యలోనూ భారీగా పెరుగుదల నమోదవుతోంది. గతంలో నిమ్స్‌లో రోజుకు సుమారు 3,500 మంది ఓపీ రోగులు వస్తుండగా, ప్రస్తుతం ఈ సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇటీవల ఒకే రోజులో అత్యధికంగా 5,635 మంది ఓపీ రోగులు వైద్య సేవలు పొందారు.v అదేవిధంగా, ఇన్వెస్టిగేషన్స్ విభాగంలోనూ రోగుల తాకిడి పెరిగింది. ఒకే రోజులో అత్యధికంగా 5,088 మంది రోగులు వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే, ఒకే రోజులో 306 మంది రోగులు ఇన్‌పేషెంట్ విభాగంలో చికిత్స కోసం చేరినట్లు ఆసుపత్రి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎమర్జెన్సీ విభాగంలోనూ రోగుల తాకిడి గణనీయంగా పెరిగింది. గతంలో రోజుకు సుమారు 50 మంది రోగులు ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స కోసం అడ్మిట్ అయ్యేవారు. ప్రస్తుతం ఈ సంఖ్య రోజుకు 80 నుంచి 90 మందికి పెరిగింది. పెరుగుతున్న ఓపీ, ఐపీ, ఎమర్జెన్సీతో పాటు డయాగ్నస్టిక్ సేవలకు నిమ్స్‌పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తోంది. అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటంతో నిమ్స్‌కు వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. గతంలో ఓపీ రిజిస్ట్రేషన్ సేవల సమయం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఉండగా, ప్రస్తుతం మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీ రిజిస్ట్రేషన్ సేవలను పొడిగించారు. అలాగే, వివిధ వైద్య పరీక్షలకు సంబంధించిన రిపోర్టులను అదే రోజు అందిస్తుండటం కూడా రోగులకు సౌకర్యంగా మారింది. ఓపీ రిజిస్ట్రేషన్ సమయం పెంచడం, ఇన్వెస్టిగేషన్ రిపోర్టులను త్వరగా అందించడం వంటి అంశాలు కూడా రోగుల సంఖ్య పెరగడానికి కారణమై ఉండొచ్చని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

# దిల్లీలో భగ్గుమన్న 'ఇండి' కూటమి

**నడిరోడ్డుపై బైఠాయించిన ప్రియాంక గాంధీ**

**రాహుల్, ఖర్గే సహా పలువురు ఎంపీల నిర్బంధం..**

### జ్ఞానేశ్‌కుమార్ వైదొలిగే వరకూ పోరాటం ఆగదు: రాహుల్ గాంధీ



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి ):** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష 'ఇండి' కూటమి దేశ రాజధానిలో చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో భారీ ఎత్తున అవకతవకలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, సీఈసీ వైదొలగాలనే ఏకైక డిమాండ్‌తో విపక్ష ఎంపీలు జంతర్‌మంతర్ ముట్టడికి యత్నించారు. అయితే, అనుమతి లేదంటూ వారిని అశోకా రోడ్డు వద్దే దిల్లీ పోలీసులు బలవంతంగా నిలువరించి అదుపులోకి తీసుకున్నారు.

జంతర్‌మంతర్ బయలుదేరడానికి ముందు దిల్లీలోని సాగర్ రత్న హోటల్ వేదికగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ సీఈసీపై నేరుగా విరుచుకుపడ్డారు:

"జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని, ఆయన రాజీనామా సమర్పించేంత వరకు మా పోరాటం ఆగదు. ఈ దేశంలో అత్యంత పవిత్రమైన ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకే మేం పోరాడుతున్నాం. కేంద్ర ప్రభుత్వం మాపై ఎన్ని కేసులు పెట్టినా వెనకడుగు వేయం. నాపై వంద ఎఫ్ఐఆర్‌లు నమోదైనా సంతోషమే.. ఆ కేసులను గౌరవప్రదమైన పతకాలుగా భావిస్తాం. ఎన్నికల సంఘం పాల్పడుతున్న అరాచకాలను దేశవ్యాప్తంగా ప్రతి వీధికీ తీసుకెళ్తాం." అని రాహుల్ అన్నారు.

హోటల్ నుంచి మూడు ప్రత్యేక బస్సుల్లో విపక్ష ఎంపీలు జంతర్‌మంతర్ వైపు బయలుదేరగా, అశోకా రోడ్డు వద్ద భారీగా మోహరించిన పోలీసులు, కేంద్ర బలగాలు బారికేడ్లతో ఆ కాన్వాయ్‌ను అడ్డగించాయి. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు తమకు ఉందంటూ ఎంపీలు తీవ్ర వాగ్వాదానికి దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**పోలీసులు నాపై దాడి చేశారు: ప్రియాంక గాంధీ ఆగ్రహం**

పోలీసుల తీరుకు నిరసనగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా నడిరోడ్డుపై పడుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. "ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని కోరుతున్న పార్లమెంట్ సభ్యుల పట్ల వ్యవహరించే తీరు ఇదేనా? పోలీసులు నన్ను కిందపడేసి ఈడ్చుకెళ్లారు. నా చేతులు, శరీరమంతా రక్కేశారు. మహిళా ప్రజాప్రతినిధులని కూడా చూడకుండా దురుసుగా ప్రవర్తించారు. మేం ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదు" అని ప్రియాంక ధ్వజమెత్తారు. సీఈసీ రాజీనామా కోరుతూ సాగిన ఈ ఆందోళనలతో దిల్లీ నడిబొడ్డున భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఎన్నికల సంఘం పారదర్శకతను కోల్పోయిందని, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని విపక్ష కూటమి నేతలు స్పష్టం చేశారు






# నీటి సంరక్షణకు వెంకటాపురంలో కార్యాచరణ

- రైతు కుంటలు, ఇంకుడు గుంతల కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన
- అనువైన ప్రాంతాలను గుర్తించిన అధికారులు
- పనులకు లేఅవుట్ మార్కింగ్ ప్రక్రియ పూర్తి
- భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యతే లక్ష్యం

**కోహీర్, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**

కోహీర్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నీటి సంరక్షణ పనులకు అధికారులు కార్యాచరణ ప్రారంభించారు. గ్రామంలో అభివృద్ధి పనుల ప్రణాళికలో భాగంగా బుధవారం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, రైతులకు ఉపయోగపడే పలు నీటి సంరక్షణ పనులకు అనువైన ప్రాంతాలను గుర్తించారుసీఈఓ, ఎంపీడీఓ,ఉమాదేవి ఎంపీఓ,వెంకట్ రెడ్డి.ఏపీఓ, సుందర్ రావు,టీఏ పావని,పంచాయతీ సెక్రటరీ, అమరేశ్వర్...,గ్రామ సర్పంచ్ అశోక్, ఫీల్డ్ కుమార్ తదితరులు కలిసి గ్రామంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారం పాండ్లు (రైతు కుంటలు), డ్రైయిన్ ఎండ్ ఇంకుడు గుంతలు, వ్యక్తిగత ఇంకుడు గుంతల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించారు.అనంతరం గుర్తించిన ప్రాంతాల్లో ఆయా పనులకు సంబంధించిన లేఅవుట్ మార్కింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పూర్తి చేశారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాలను పెంపొందించడం, వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో ఈ పనులను చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కూలీలఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**దౌల్తాబాద్, అక్టోబరు 7 (వుదయం):**



దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగరాజుపల్లి శివారులో బుధవారం ఆటో అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. తూప్రాన్ నుంచి సూరంపల్లి గ్రామానికి పెయింటింగ్ పనుల కోసం వస్తుండగా మార్గమధ్యలో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఎల్ఎం అనే వ్యక్తి ఎడమ భుజం విరగగా, జితేందర్‌కు మడమకు ఫ్యాక్చర్ అయినట్లు సమాచారం. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. 108 సిబ్బంది ఈఎంటీ భాను, పైలట్ నర్సింహులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

# మహిపాల్‌రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు



- వెంటనే అరెస్ట్ చేయాలి
- ఎర్దనూర్ ఘటనపై FIR నమోదు.. రిమాండ్ చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి డిమాండ్

**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డి జిల్లా కంది మండలం ఎర్దనూర్ గ్రామ పరిధిలో సేవాలాల్ మహారాజ్ మాలధారణలో ఉన్న నేనావత్ గోపాల్‌పై జరిగిన ఘటనకు లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు నిరసన తెలిపారు సంబంధించి సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మహిపాల్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు కావడాన్ని లంబాడా హక్కుల పోరాట సమితి స్వాగతించింది. బాధితులకు న్యాయం చేయాలంటూ ప్రజా, గిరిజన సంఘాలు చేపట్టిన నిరసనలు, దీక్షలు, నిరంతర ఒత్తిడి ఫలితంగానే కేసు నమోదైందని సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా లంబాడా హక్కుల పోరాట సమితి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి మహేష్ రాథోడ్ మాట్లాడుతూ.. కేసులో నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎర్దనూర్ పరిధిలోని క్రషర్‌ను తొలగించాలని, గిరిజనుల భద్రతకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాతోల్ మజ్జి సర్పంచ్ శంకర్ నాయక్, బ్యాతోల్ మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్‌నాయక్, దీక్షా బాపులు,నాయక్'జగదీష్'శ్రీనివాస్'ప్రకాష్'భీమ్రావు'సేవాలాల్ మహారాజ్ పూజారిల్లు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యం

- సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి
- షాద్ నగర్ పట్టణ సిఐ సీతారాం

**షాద్‌నగర్, తెలంగాణ**



షాద్‌నగర్ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ముఖ్యమని.. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు కృషి చేయాలని పట్టణ సీఐ సీతారాం సూచించారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఈశ్వర్ కాలనీ మరియు పట్టణంలోని మరికొన్ని కాలనీల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో పట్టణ సిఐ సీతారాం కాలనీలో పర్యటించి సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు దొంగతనాల నివారణ, అప్రమత్తతపై అవగాహన కల్పించారు. పట్టణ సిఐ సీతారాం మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈశ్వర్ కాలనీతో పాటు ఇతర కాలనీలోను దొంగతనాలు జరుగుతున్నాయని,వాటిని అరికట్టేందుకు ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని సూచించారు. గతంలో తాను పనిచేసిన ప్రాంతాల్లో సీసీ కెమెరాల సహాయంతో పలు కేసులను సులభంగా ఛేదించిన సందర్భాలు ఉన్నాయని సీఐ తెలిపారు. సీసీ కెమెరాలు సక్రమంగా లేకపోవడం తోనే అనేక ప్రాంతాల్లో దొంగతనాలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ కాలనీలతో పాటు ఇళ్లల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. సీసీ కెమెరాలు సక్రమంగా లేకపోవడంతో దొంగతనాలు చోటు చేసుకున్న ప్రాంతాల్లో కేసులను ఛేదించేందుకు కొంత సమయం పడుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సీసీ కెమెరాలు ఉంటే కేసులను త్వరగా ఛేదించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రతి వీధి,ప్రధాన కూడళ్లతో పాటు కాలనీలోకి వచ్చే ,వెళ్లే మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరస్తులను గుర్తించడం సులభమవుతుందని చెప్పారు. నిఘా నేత్రాలు అందుబాటులో ఉండటం వల్ల దొంగతనాలకు పాల్పడే వ్యక్తులతో పాటు కిడ్నాప్ వంటి నేరాలకు పాల్పడేవారిలో కూడా భయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈశ్వర్ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీవాసులు ముందుకు వచ్చి పోలీసులకు సహకరించాలని సీఐ సీతారాం కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

# పూల సాగుతో సిరులు

- ప్రత్యామ్నాయ సాగువైపు రైతుల మొగ్గు..
- తక్కువ నీటితో పూల సాగు
- పండుగల సీజన్‌లో పెరుగుతున్న డిమాండ్
- రైతులకు ఆశాజనక ఆదాయం

**దుబ్బాక ప్రతినిధి (మిరుదొడ్డి), అక్టోబర్ 07, వుదయం:**





సంప్రదాయ పంటల సాగుతో పోలిస్తే తక్కువ నీరు, పరిమిత పెట్టుబడితో మంచి ఆదాయం పొందే అవకాశం ఉండటంతో రైతులు ప్రత్యామ్నాయ సాగువైపు అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా పండుగల సీజన్‌లో పూలకు పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకునేందుకు మిరుదొడ్డి మండలంలోని పలువురు రైతులు పూల సాగుపై దృష్టి సారిస్తున్నారు. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన రైతులు బంతి, పట్టుకుచ్చుల వంటి పూలను సాగు చేస్తూ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఆదాయం పొందుతున్నారు.

**పండుగల సీజన్‌లో గిరాకీ**

బతుకమ్మ, దసరా, దీపావళి తదితర పండుగలతో పాటు వివాహాలు, శుభకార్యాల్లో పూలకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. దీంతో పండుగల సమయంలో మార్కెట్‌లో పూలకు డిమాండ్ పెరుగుతోంది. ఈ అవకాశాన్ని గుర్తించిన రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ పూల సాగు చేపడుతున్నారు. ఇప్పటికే పంట చేతికందడంతో పూలను మార్కెట్‌కు తరలిస్తూ ఆదాయం పొందుతున్నారు.

**ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం**

పూల సాగులో పెట్టుబడి, కూలీల ఖర్చులు పోను ఎకరాకు సుమారు రూ.లక్ష వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. తక్కువ నీటితో సాగు చేయడంతో పాటు పండుగల సీజన్‌లో ధరలు కూడా ఆశాజనకంగా ఉండటంతో పూల సాగు తమకు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు. హోల్‌సేల్‌గా పూలను విక్రయిస్తూ ఆదాయం పొందుతున్నారు.

**తక్కువ నీటితో సాగు**

"ఎకరం భూమిని కౌలుకు తీసుకుని పూల సాగు చేస్తున్నాను. బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సమయంలో పూలకు మంచి డిమాండ్ ఉంటుంది. అందుకే తక్కువ నీటి వనరులతో పట్టుకుచ్చులు, బంతిపూలు సాగు చేస్తున్నాను. బంతిపూలు కిలో రూ.100 వరకు, పట్టుకుచ్చులు కిలో రూ.200 వరకు విక్రయిస్తున్నాను. పెట్టుబడి, కూలీల ఖర్చులు పోను పండుగల సీజన్‌లో సుమారు రూ.లక్ష వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది" అని రైతు రంగనబోయిన ముత్యం తెలిపారు.

# ఉపసర్పంచుల చెక్‌పవర్‌పై 'కోత'!

- కాంగ్రెస్ సర్కారుపై బీజేపీ నేత రామచంద్రరెడ్డి ధ్వజం..
- న్యాయపోరాటానికి సిద్ధమని వెల్లడి

**అలంపూర్ అక్టోబర్ 07 (వుదయం కరస్పాండెంట్)**



ఉపసర్పంచులకు ఉన్న చెక్‌పవర్‌ను రద్దు చేసేలా ప్రభుత్వం తీసుకొచ్చిన నిర్ణయం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. రామచంద్రరెడ్డి ఆరోపించారు. శాసనసభలో చర్చ లేకుండా జీవో ద్వారా కీలక నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని విమర్శించారు. ఉపసర్పంచులను భయభ్రాంతులకు గురిచేసి, ఇతర పార్టీలకు చెందిన వారిని కాంగ్రెస్‌లోకి ఆకర్షించేందుకు ప్రభుత్వం ఒత్తిడి తెస్తోందని ఆయన ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఉపసర్పంచుల హక్కులను హరించే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు. మాన్దొడ్డి ఉపసర్పంచ్‌కు షాక్‌జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం మాన్దొడ్డి గ్రామ ఉపసర్పంచ్ భీమన్నకు ఎలాంటి నోటీసులు, వివరణ తీసుకోకుండానే కలెక్టర్ ఆదేశాలతో డీపీవో చెక్‌పవర్‌ను రద్దు చేశారని రామచంద్రరెడ్డి ఆరోపించారు. గ్రామాభివృద్ధికి సంబంధించి పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోలేదన్నారు. ఈ వ్యవహారంపై కలెక్టర్‌ను ప్రశ్నించగా హైకోర్టును ఆశ్రయించాలని సూచించారని తెలిపారు. ఈ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాల్ చేస్తామని, రాష్ట్రంలోని కాంగ్రెసేతర ఉపసర్పంచుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని రామచంద్రరెడ్డి ప్రకటించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు, ఉపసర్పంచుల సంఘం ప్రతినిధులు, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# మౌనం వీడాలి.. హక్కుల కోసం గళమెత్తాలి!

- బాలికలపై వేధింపులు సహించొద్దు.. చట్టం అండగా ఉంటుంది
- అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నిష్కా పాత్రుడు

**గద్వాల, అక్టోబరు 7 (వుదయం బ్యూరో)**




బాలికలపై జరిగే వేధింపులు, హింస, అన్యాయాన్ని మౌనంగా భరించాల్సిన అవసరం లేదని.. ప్రతి బాలిక తన హక్కులను తెలుసుకుని, అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి నిష్కా పాత్రుడు స్పష్టం చేశారు. బాలికల రక్షణకు చట్టం పటిష్ఠమైన అండగా ఉంటుందని తెలిపారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో గద్వాలలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూ షన్స్ సొసైటీ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నిష్కా పాత్రుడు బాలికలకు హక్కులు, చట్టపరమైన రక్షణలు, న్యాయ సహాయంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, బాల కార్మికత్వం, అక్రమ రవాణా వంటి నేరాల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలికలను లైంగిక నేరాల నుంచి రక్షించే చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, బాలల సంరక్షణ చట్టం, మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం తదితర చట్టాలు బాలికల రక్షణకు అండగా ఉన్నాయని వివరించారు. ఎవరైనా వేధిస్తే భయపడొద్దు.. దాచిపెట్టొద్దు.. వెంటనే చెప్పండి" అని బాలికలకు సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, బాలల సహాయ కేంద్రాలను ఆశ్రయించాలని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. బాలికల భద్రత కుటుంబం ఒక్కదాని బాధ్యత కాదు.. సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్న ఆమె, బాలికలకు నాణ్యమైన విద్య, భద్రత, సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి. భవాని, జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ నరసింహులు, చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు శ్రీమతి సరోజ, శ్రీమతి లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌ల హక్కులను కాలరాయడమేనా..?

- ప్రభుత్వ కొత్త నిబంధనపై దోర్నాల యాదగిరి తీవ్ర ఆగ్రహం!
- సర్పంచ్‌ల అవినీతికి అడ్డుకట్ట వేసే 'చెక్ పవర్' అధికారాలనే కట్ చేస్తారా.?
- ఏకపక్ష ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలి
- మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు డిమాండ్

**అక్బర్‌పేట భూంపల్లి అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**



గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ సంతకం చేసిన 7 రోజుల్లోగా ఉప సర్పంచ్ సంతకం చేయకుంటే 'చెక్ పవర్ కట్' చేస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను అక్బర్‌పేట భూంపల్లి మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దోర్నాల యాదగిరి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ నిరంకుశ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉప సర్పంచ్‌లంతా కలిసికట్టుగా పోరాడుతామని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా దోర్నాల యాదగిరి మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్‌లు చేసే ఇష్టారాజ్యపు ఖర్చులు, నిధుల దుర్వినియోగం,అవినీతి పనులపై పర్యవేక్షణ ఉంచడానికే చట్టం ఉప సర్పంచ్‌లకు సమానమైన 'చెక్ పవర్' హక్కులను కల్పించిందని గుర్తుచేశారు. నిధుల వినియోగంలో అక్రమాలు జరిగినప్పుడు, పనులు సరిగ్గా చేయనప్పుడు ప్రశ్నించే హక్కు ఉప సర్పంచ్‌కు లేదా? అని ఆయన నిలదీశారు. కేవలం 7 రోజుల డెడ్‌లైన్ పెట్టి, సంతకం చేయకుంటే అధికారులకు అధికారాలు బదిలీ చేస్తామనడం స్థానిక సంస్థల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు.ఈ కొత్త నిబంధన వల్ల గ్రామాల్లో సర్పంచ్‌ల ఏకపక్ష పోకడలు మరింత పెరిగిపోతాయని, అవినీతికి ప్రభుత్వమే లీగల్ విండో తెరిచినట్లవుతుందని ఆరోపించారు. ఉప సర్పంచ్‌లు సంతకం పెట్టకపోవడానికి గల జాప్యాన్ని క్షేత్రస్థాయిలో విచారించకుండా, వారి అధికారాలను రద్దు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. అధికారులు, సర్పంచ్‌లు చేతులు కలిపి గ్రామ నిధులను లూటీ చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ వివాదాస్పద ఉత్తర్వులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు వెనకాడబోమని హెచ్చరించారు.



# టిపిసిసి మెంబెర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

- టిపిసిసి మెంబెర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి జన్మదిన వేడుకలు
- రోడ్డు భద్రతకు ప్రాధాన్యం.. హెల్మెట్ల పంపిణీ చేసిన రితిక్ రెడ్డి

**పూడూరు అక్టోబర్ 8, (వుదయం)**

వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం మన్నెగూడ చౌరస్తాలో యువ నాయకులు, టీ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి. రితిక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టీ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో డాక్టర్ టి. రితిక్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అందరి శుభాకాంక్షలు స్వీకరించారు.అనంతరం నిర్వహించిన హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ వాహనదారులకు హెల్మెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ టి.రితిక్ రెడ్డి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**ఊర్కొండ, అక్టోబర్ 07, వుదయం ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా ఉరవకొండ మండలం ఈరోజు

ఇప్పపాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన, పంచాయతీ పరిపాలన సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా గ్రామపంచాయతీలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.నూతన గ్రామపంచాయతీ భవనం పూర్తయితే గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మరిన్ని పనులను దశలవారీగా చేపట్టి ఇప్పపాడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పంచాయతీ తాళం పగలగొట్టి.. దుకాణం తెరిచిన వైనం

- కిరాయి బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు తాళం
- తాళం పగలగొట్టి దుకాణం తెరవడంపై చర్చ

**దౌల్తాబాద్, అక్టోబరు 7 (వుదయం):**





మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ (గ్రామపంచాయతీ సముదాయం (షాపింగ్ కాంప్లెక్స్)లో కిరాయి బకాయిల వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. కిరాయి బకాయిలు చెల్లించకపోవడంతో పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది ఓ దుకాణానికి తాళం వేశారు. అయితే సదరు దుకాణదారు బకాయిలు చెల్లించకుండానే పంచాయతీ సిబ్బంది వేసిన తాళాన్ని పగలగొట్టి దుకాణాన్ని తెరిచినట్లు సమాచారం.

గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని కొన్ని దుకాణాలకు సంబంధించి కొంత కాలంగా కిరాయి బకాయిలు పేరుకుపోయినట్లు పంచాయతీ వర్గాలు తెలిపాయి. బకాయిలు చెల్లించాలని పలుమార్లు సూచించినప్పటికీ స్పందన లేకపోవడంతో నిబంధనల ప్రకారం సంబంధిత దుకాణానికి తాళం వేసినట్లు తెలిసింది. అధికారులు తాళం వేసిన అనంతరం దానిని పగలగొట్టి దుకాణాన్ని తిరిగి తెరవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**అధికారుల చర్యకు సవాలా?**

పంచాయతీ ఆధీనంలోని ఆస్తికి సంబంధించిన కిరాయి బకాయిల వసూళ్లలో భాగంగా అధికారులు చర్యలు తీసుకున్న తర్వాత తాళం పగలగొట్టడం పంచాయతీ అధికారుల ఆదేశాలను ధిక్కరించినట్లుగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

ఇప్పటికే దౌల్తాబాద్ షాపింగ్ కాంప్లెక్స్‌లో కిరాయి బకాయిలు, దుకాణాల నిర్వహణ, వినియోగంపై పలు సందర్భాల్లో చర్చ జరుగుతోంది. తాజాగా పంచాయతీ సిబ్బంది వేసిన తాళాన్ని పగలగొట్టి దుకాణం తెరిచిన ఘటన వెలుగులోకి రావడంతో మరోసారి ఈ అంశం చర్చనీయాంశమైంది. పంచాయతీకి రావాల్సిన కిరాయి బకాయిలను వసూలు చేసి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలపై రైతన్న ఆగ్రహం



- చేగుంట–గజ్వేల్ రోడ్డు పై బైఠాయించి 2 గంటల పాటు ధర్నా.

**దౌల్తబాద్ అక్టోబర్ 07(వుదయం):**

అప్రకటిత విద్యుత్ కోతల పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేగుంట-గజ్వేల్ రోడ్డు పై రెండు గంటల పాటు పురుగుల మందు డబ్బాలతో ధర్నా నిర్వహించి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గుర్రాల సోఫా, వీరనగర్ చౌరస్తాల వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందడం లేదని, పంటలు ఎండిపోతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి,విద్యుత్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పంటలు చేతికందే సమయానికి విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని వ్యవసాయం మీద ఆధారపడిన రైతులు పంటలు పండగపోతే చావే శరణ్యం అంటూ పురుగుమందు డబ్బాలతో ఆందోళన చేపట్టారు. రైతుల ఆందోళనతో రోడ్డుపై వాహనాలు దారిపొడవునా నిలిచిపోయాయి. కరెంటు ఇవ్వాలని ఓ రైతు పోలీసులను వేడుకున్నాడు. విద్యుత్ అధికారులు వచ్చి హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని రైతులు స్పష్టం చేశారు.స్థానిక పోలీసులు రైతులను సముదాయించినా ఆందోళన విరమించలేదు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ తుక్కాపూర్ ఏడిఈ మధుసుదన్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. విద్యుత్ సరఫరా సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నా విరమించారు.

# ఎస్సీ కాలనీలో సీసీ సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**వుదయం ప్రతినిధి నిజాంపేట**

నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ ఎస్సీ కాలనీలో 20 లక్షల వ్యయంతో సీసీ సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదనపల్లి రోహిత్ రావుకు గ్రామస్తుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ బత్తుల స్వప్న,ఉపసర్పంచ్ కుమ్మరి రామచంద్రం, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, గ్రామ అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి స్రవంతి, వార్డు సభ్యులు శారద,రాణి, శాల కవిత, సంజీవులు,మధు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## షాద్‌నగర్‌లో ఏడో రోజూ నిరసనలు



**షాద్‌నగర్:**
తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న వర్క్ ఇన్‌స్పెక్టర్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాల తగ్గింపునకు కారణమైన G.O.Rt. No.1181, Finance (HRMVII) Department, తేదీ 12072026పై ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ GO కారణంగా గతంలో చెల్లిస్తున్న వేతనాల స్థానంలో తగ్గించిన వేతనాలు చెల్లించే పరిస్థితి ఏర్పడిందని ఉద్యోగులు తెలిపారు.

**వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు గతంలో రూ.22,750/- వేతనం చెల్లించగా,**
GO 1181 మరియు తదనంతర ఉత్తర్వుల నేపథ్యంలో రూ.16,600/కు తగ్గించినట్లు పేర్కొన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ల వేతనం కూడా రూ.19,500/గా పేర్కొనబడింది.ఈ వేతనాల తగ్గింపును నిరసిస్తూ షాద్‌నగర్ పురపాలక సంఘంలోని వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు గత ఏడు రోజులుగా నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన చేపడుతున్నారు.ఇదే క్రమంలో ఈరోజు షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ శంకరయ్య గారిని కలిసి వినతిపత్రం సమర్పించి, G.O.Rt.No.1181 వల్ల తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు.

**వేతనాలను పెంచాలని మాత్రమే కాకుండా, ఇప్పటికే పొందుతున్న వేతనాలను తగ్గించకుండా యథావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే గారిని కోరారు.**
రెండు నెలలుగా తగ్గించిన వేతనాలు తీసుకోకుండా నిరసనవేతనాల తగ్గింపుతో ఉద్యోగుల కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా తగ్గించిన వేతనాలను తీసుకోకుండా ఉద్యోగులు తమ నిరసనను కొనసాగిస్తున్నారు. దీంతో ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, రుణాల వాయిదాలు, కుటుంబ పోషణ మరియు నిత్యావసర ఖర్చులు భరించడం కష్టంగా మారిందని తెలిపారు.

**వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మున్సిపాలిటీలలో నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజలకు సంబంధించిన అనేక ప్రభుత్వ కార్యక్రమాల అమలులో భాగస్వాములవుతున్నారని ఉద్యోగులు తెలిపారు.**
అలాంటి ఉద్యోగుల వేతనాలను తగ్గించడం వల్ల తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

**"మాకు అదనపు వేతనం కావాలని అడగడం లేదు.**
గతంలో చెల్లిస్తున్న వేతనాలను తగ్గించకుండా కొనసాగించాలన్నదే మా ప్రధాన డిమాండ్" అని ఉద్యోగులు స్పష్టం చేశారు.కాబట్టి ప్రభుత్వం G.O.Rt. No.1181, Finance (HRMVII), dated 12072026ను పునఃపరిశీలించి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాల తగ్గింపు వల్ల ఏర్పడిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు.ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని, వారి కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని, గతంలో చెల్లిస్తున్న వేతనాలను యథావిధిగా కొనసాగించాలని వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు విజ్ఞప్తి చేశారు.

## గౌతమ్ రాజుకు కీలక బాధ్యతలు



- ఎండోమెంట్ సెల్ ఈసీ మెంబర్‌గా నియామకం.. హైదరాబాద్ జిల్లా బాధ్యతలు అప్పగింత

**ముషీరాబాద్, అక్టోబర్ 7 (ఉదయం):**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎండోమెంట్ సెల్ (ధార్మిక)లో పి.ఆర్. గౌతమ్ రాజుకు కీలక బాధ్యతలు అప్పగించారు.

**ఆయనను ఎండోమెంట్ సెల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) మెంబర్‌గా నియమిస్తూ పార్టీ తెలంగాణ** ఎండోమెంట్ సెల్ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**అలాగే హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన బాధ్యతలను కూడా ఆయనకు అప్పగించారు.**
రాష్ట్ర కన్వీనర్ అన్నోజుల సూర్యప్రకాష్, జాయింట్ కోకన్వీనర్ నిరంజన్ దేశాయి, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ శివప్రసాద్, జిల్లా కన్వీనర్ ఆర్.పి. ప్రసాద్, జిల్లా కోకన్వీనర్ మల్లికార్జున్, జాయింట్ కన్వీనర్ జి. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పి.ఆర్. గౌతమ్ రాజుకు ఈ బాధ్యతలు అప్పగించారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎండోమెంట్ సెల్ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ** పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

**హైదరాబాద్ జిల్లాలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా** ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

**పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, కార్యకర్తలు మరియు ప్రజలతో సమన్వయం** చేసుకుని ఎండోమెంట్ సెల్‌ను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

**పి.ఆర్. గౌతమ్ రాజుకు నూతన బాధ్యతలు అప్పగించడంపై పార్టీ నాయకులు,** కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## బతుకమ్మ.. దసరా వేడుకల నిర్వహణకు

- తెల్లాపూర్‌లో ప్రత్యేక ఏర్పాట్లు.. మాజీ చైర్మన్ మల్లేపల్లి సోమిరెడ్డి

**రామచంద్రపురం, అక్టోబర్ 7(ఉదయం)**
తెల్లాపూర్ పరిధిలో బతుకమ్మ, విజయ దశమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ మాజీ చైర్మన్,
**తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మల్లేపల్లి సోమిరెడ్డి తెలిపారు.**
ప్రతి ఏటా నిర్వహించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈసారి కూడా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు.
**అక్టోబర్ 10న ఎంగిలిపూల బతుకమ్మ, 18న సద్దుల బతుకమ్మ, 20న విజయదశమి వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.**
బతుకమ్మ వేడుకలకు మహిళలు,



యువత పెద్ద అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.
**వేడుకల నిర్వహణకు సంబంధించి తెల్లాపూర్ చెరువు వద్ద చేయాల్సిన ఏర్పాట్లను స్థానిక బీఆర్ఎస్** నాయకులు, ప్రముఖులు, యువకులతో కలిసి సోమిరెడ్డి పరిశీలించారు. వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## అమీన్పూర్ సర్కార్ బడి: సరికొత్త వెలుగులు

- రూ.74.50 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన
- పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి
- విద్య అందించడమే లక్ష్యం పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్పూర్ అక్టోబర్ 07, ఉదయం**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పటాన్చెరు నియోజకవర్గంలో విద్యారంగ
**అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.**
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ.25 కోట్ల అంచనా వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణం, సుల్తాన్‌పూర్‌లో ఒక ఎకరం 10 గుంటల విస్తీర్ణంలో రూ.49.50 కోట్ల అంచనా రశాలలనిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..**
పటాన్చెరు నియోజకవర్గంలోని 9 డివిజన్ల పరిధిలో రూ.364 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.
**ఇప్పటికే ప్రారంభమైన పనులను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు** అందుబాటులోకి తీసుకురావడమే



లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.కొత్తగా నిర్మించనున్న పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు,
**ఆధునిక మౌలిక వసతులు, అవసరమైన విద్యా సదుపాయాలతో పాటు నాణ్యమైన బోధన అందించేలా**
ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తద్వారా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లోనూ మెరుగైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.
**పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసి,**
ప్రతి విద్యార్థికి సమానమైన విద్యా అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణంతో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక వసతుల పరంగా గణనీయమైన విస్తరణకు అవకాశం ఏర్పడనుంది.
**భవిష్యత్ తరాలకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించే దిశగా ఈ నిర్మాణ పనులు కీలకంగా నిలవనున్నాయి.**
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ ప్రజా ప్రతినిధులు రాజు, భాస్కర్ గౌడ్, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, TGEWIDC ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ సుధాకర్, డిఈలు రాజు, వెంకటరమణ, ఏఈ వరుణ్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంలో ముదిరాజుల భారీ ర్యాలీ, ధర్నా

- బీసీ "డి" నుంచి బీసీ"ఏ"లో చేర్చాలని డిమాండ్

**జిన్నారం అక్టోబర్ 7(ఉదయం ప్రతినిధి)**
ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏ కేటగిరీలోకి చేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిన్నారం మండల
**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు.**
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ కుల బాంధవులు, సంఘాల నాయకులు, పెద్దలు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లపై నినాదాలు చేశారు.
**జిన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది.**
అనంతరం ముదిరాజ్ నాయకులు ఆర్ఐ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ ప్రధాన డిమాండ్‌ను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు.
**ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ-ఏ జేఏసీ చైర్మన్ గుండ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ముదిరాజ్ పోరాట కమిటీ అధ్యక్షుడు సుంకర బోయిన మహేష్ మాట్లాడుతూ..**
.ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏలోకి



మార్చి బీసీఏ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి ఉపాధి, సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జనాభాకు అనుగుణంగా ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని,
**ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులతో పాటు ప్రభుత్వంలో మంత్రి పదవులు, కీలక బాధ్యతల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.**
ముదిరాజుల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ రవి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు గంగు రమేష్, బాలు గారి నర్సింలు, ముదిరాజ్ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ పోతారం సత్తయ్య, జలగరి మల్లేష్, ఎం. పెంటేష్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
**అలాగే అమ్ములూరు నర్సింగ్ రావు, పంతులు సత్యనారాయణ,**
మల్లేష్, వీర్నాల సత్యనారాయణ, మాణిక్ రావు, దువ్వగుంట మల్లేష్, పుట్టి భాస్కర్, ఎన్. సత్యనారాయణ, వెంకటేష్ బాల్‌రాజ్, అంతయ్య, పట్నం శ్రీనివాస్, పూజారి రాజు, భూసిగారి కృష్ణ, గణేష్, రతన్, నారాయణ, పెంటయ్య, బిక్షపతి, రమేష్, వీరరెడ్డిపల్లి అశోక్, కనుకుంట వెంకటేష్, వీరన్నగూడెం వీరేష్‌తో పాటు వివిధ గ్రామాల
**ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు.**
ముదిరాజుల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, బీసీడీ నుంచి బీసీఏలోకి చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

## చారిత్రక అన్వేషణలో స్త్రీవాదులు



- ఆతిథ్య ఉపన్యాసంలో వివరించిన ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఊర్వశి బుటాలియా

**పటాన్చెరు (ఉదయం):**
ప్రముఖ స్త్రీవాద రచయిత్రి, ప్రచురణ కర్త, కార్యకర్త, జుబాన్ బుక్స్ సహ వ్యవస్థాపకురాలు ఊర్వశి బుటాలియా, బుధవారం హైదరాబాదులోని గీతం విశ్వవిద్యాలయంలో 'ఆర్కైవ్ అన్వేషణలో స్త్రీవాదులు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్ఎస్) లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం నిర్వహించింది. సాంప్రదాయ చారిత్రక రికార్డులలో తరచుగా కనిపించని మహిళలు, అణగారిన వర్గాల గొంతులు, అనుభవాలను వెలికితీయడంలో ఆర్కైవ్‌ల ప్రాముఖ్యతను బుటాలియా విశ్లేషించారు. జుబాన్ ఆర్కైవ్ ప్రస్థానం నుంచి స్ఫూర్తి పొందుతూ, ఎవరి చరిత్రలు భద్రపరచబడుతున్నాయి, ఎవరి గొంతులు వినిపించడం లేదు అనే ప్రశ్నలను వేయడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. ప్రత్యామ్నాయ, సమాజ ఆధారిత ఆర్కైవ్‌లు అణగారిన వర్గాల చరిత్రలను ఎలా మరింత స్పష్టంగా, సులభంగా అర్థమయ్యేలా చేయగలవో వివరించారు.
దాదాపు 1,500 పోస్టర్లు, 120 మౌఖిక చరిత్ర ఇంటర్వ్యూల సేకరణ, డిజిటలైజేషన్ తో సహా, భారతదేశ వ్యాప్తంగా స్త్రీవాద ఉద్యమాలను నమోదు చేయడానికి జుబాన్ చేస్తున్న ప్రయత్నాల గురించి ఆమె వివరించారు. పరిరక్షణ, మెటాడేటా సృష్టి, కాపీరైట్, సమ్మతి వంటి సవాళ్లు, అలాగే చారిత్రక సామగ్రికి ప్రజల ప్రాప్యతను విస్తరించడంలో డిజిటల్ ఆర్కైవ్‌ల పాత్ర గురించి కూడా ఆమె చర్చించారు. బుటాలియా డిజిటల్ ఆర్కైవ్‌ను ప్రదర్శించి, ముఖాముఖి ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు.తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్‌ఇన్‌ఛార్జ్ డాక్టర్ శామ్యూల్ థరు అతిథిని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్లం, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మోండల్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు గొప్ప వరం సీఎం సహాయ నిధి

- బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్

**బాచుపల్లి, అక్టోబర్ 7,(ఉదయం ప్రతినిధి ),**
నిజాంపేట్‌లోని రాజీవ్ గృహకల్పకు చెందిన పప్పు వెంకటేశ్వర్లుకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా
**రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే**
కె.పి. వివేకానంద్ సిఫారసు మేరకు నిమ్స్ ఆసుపత్రిలో జీబీస్ చికిత్స కోసం ఈ ఆర్థిక సహాయం మంజూరు చేశారు.
**ఈ సందర్భంగా ఎల్ఓసీ పత్రాన్ని3 బాధిత కుటుంబానికి బిఆర్ఎస్** నాయకులు అందజేశారు.
**బాధిత కుటుంబానికి వైద్య చికిత్స కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన**



**ఎమ్మెల్యే**
వివేకానంద్‌కు బీఆర్ఎస్ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
**ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**
రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, ప్రదీప్, మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాసానిగూడలో ఎన్.ఐ.ఆర్.డి అధికారుల పర్యటన





**శంకర్ పల్లి అక్టోబర్ 07 (ఉదయం)**
శంకర్ పల్లి మండలం మాసాని గూడ గ్రామంలోని పొదుపు సంఘాలను ఎన్ ఐ ఆర్ డి కోఆర్డినేటర్ లఖన్ సింగ్ ఆధ్వర్యంలో దేశంలోని 12 రాష్ట్రాల రాష్ట్రస్థాయి,
**జిల్లాస్థాయి అధికారులు బుధవారం కలిశారు. గ్రామ పొదుపు సంగం, మరో రెండు చిన్న సంఘాలు**
లతా సంఘం, సత్యనారాయణ సంఘం సభ్యులతో అధికారులు మాట్లాడి వారి పొదుపు వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో లతా సంఘం 26 సంవత్సరాల నుండి కొనసాగుతుందని,
**ఒక్కో సభ్యురాలు 30 వేల రూపాయలు పొదుపు చేసుకున్నారని సంఘం సభ్యులు అధికారులకు**
వివరించారు. ప్రభుత్వం నుండి 20 లక్షల రూపాయల రుణాన్ని పొంది గేదెలు, మేకలు, మంగలి షాపు, పిండి గిర్ని మరియు వ్యవసాయ అవసరాలకు రూపాయలను వాడుకున్నామని తెలిపారు.
**కాగా ఈ వ్యాపారంతో ఖర్చులు పోగా నెలకు రూ. 15000 నుండి, రూ. 30 వేల వరకు సంపాదిస్తున్నామని చెప్పారు.**
గ్రామంలో 30 పొదుపు సంఘాలు ఉన్నాయని అధికారులకు వివరించారు.
**ఈ సంవత్సరంలో బ్యాంకు నుండి ఒక కోటి 10 లక్షల రూపాయలు తీసుకొని పొదుపు సంఘాలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సిఐఎఫ్ నుండి 60 లక్షల రుణాలు తీసుకున్నామని చెప్పారు.**
తాము సంఘంలో చేరకముందు తీసుకున్న రూపాయలకు అధిక వడ్డీ చెల్లించేవారమని వారికి వివరించారు.
**ప్రస్తుతం తీసుకున్న రుణాలకు నెలకు ఒక రూపాయి మాత్రమే వడ్డీ చెల్లిస్తున్నామని తెలిపారు.**
పది లక్షలు, ఐదు లక్షలు రుణాలు ఎలాంటి షూరిటీ లేకుండా న్నామని చెప్పారు. ప్రభుత్వం నుండి రుణాలకు కట్టిన వడ్డీ రూ.1,98,979 రూపాయలు తిరిగి వచ్చాయని తెలిపారు. సంఘంలో చేరిన తర్వాత తాము ధైర్యంగా ఉన్నామని,
**గౌరవం కూడా పెరిగిందని అధికారులకు తెలిపారు.**
కాగా వివరాలు తెలుసుకున్న 12 రాష్ట్రాల అధికారులు ఈ రకంగా గ్రామాలలో పొదుపు సంఘాలు నడవడం
**సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్చన ప్రభు**
గౌడ్, ఏ పి ఎం రవీందర్, సీసీ సుధాకర్, అధ్యక్షురాలు మంగమ్మ, వివో ఏ స్వరూప, 12 రాష్ట్రాల అధికారులు, వీరాజ్ కుమార్, వివేక్ పాండ్యా, శైలేంద్ర, ఉపసర్పంచ్ భూ లక్ష్మమ్మ, లతా సంగం, సత్యనారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE XXth JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTAT: HYDERABAD**
**O.S.No. 2991 OF 2026**
**Between :**
M. Sunitha and Others ..Plaintiffs
**AND**
MRO Nampally and another ..Defendants
**SUMMONS**
TO.
All Concerned
(Defendant No.2)
Please take notice that the above named plaintiffs filed suit for declaration of plaintiff's as Legal heirs/ legal status of the Mallam Ashok S/o M. Yadagiri, who died on 13-08-2020, against the defendants. The above said suit stands posted to 26-10-2026 for your appearance and answer if any in the above said court at 10.30 A.M. Please come and appear before the Hon'ble court by person or through an advocate, failing which the matter will be decided as per law.
**BY ORDER OF THE COURT**
**Sd/-**
**T.S. 1887/1998**
**B. Srinivas Goud.**
**M. Surya Prakash,**
**K. Raja Rao 1704.**
**Advocates.**
**#1-8-315 & 316, Chikkadpally. Hyderabad-500020**
**Cell: 9000033354, 9908380063.**
**E mail: srinivas.bendhi @gmail. com Counsel for Plaintiff's**

**IN THE COURT OF THE Xth JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S.No. 3005 OF 2026**
**Between :**
Kurada Uma and Others Plaintiffs
**AND**
MRO Himayathnagar and another Defendants
**SUMMONS**
TO, All Concerned
(Defendant No.2)
Please take notice that the above-named plaintiffs filed suit for declaration of plaintiffs as Legal heirs/ legal status of the Kurada Venkata Rajasekher S/o Kurada Ramakrishna Rao, who died on 14-02-2026, against the defendants. The above said suit stands posted to 27-10-2026 for your appearance and answer if any in the above said court at 10.30 A.M. Please come and appear before the Hon'ble court by person or through an advocate, failing which the matter will be decided as per law.
**BY ORDER OF THE COURT**
**Sd/-**
**T.S. 1887/1998**
**B. Srinivas Goud,**
**M. Surya Prakash,**
**K. Raja Rao 1704,**
**Advocates, # 1-8-315 & 316, Chikkadpally, Hyderabad-500020**
**Cell: 9000033354, 9908380063,**
**Email: srinivas.bendhi@gmail. com Counsel for Plaintiff's**

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE - CITY CIVIL COURT AT HYDERABAD**
**OS. No. 2893 OF 2026**
**Between :**
1. Mr. Anup Rathi, S/o. Late Ramesh Chandra Rathi, Age : 44 years, Occ: Business, R/o. 7-1-235/23, Prashant colony, Balkampet, Ameerpet, Hyderabad - 500016 2. Smt. Pushpalata Rathi, W/O Late Ramesh Chanra Rathi, Age:73 Years, Occu: Business, R/O: 7-1-235/23, Prashant Colony, Balkampet, Ameerpet, Hyderabad – 500 016 3. Mr. Anand Rameshchandra Rathi , S/o Late Ramesh Chandra Rathi, Age: 53 Yrs, Occu: Business, R/o. :1485 Rocky Shoals, Ln. Swanee GA,USA 30024. 4. Mrs. Shital Vinod Bhalla ,D/O Late Ramesh Chandra Rathi, W/O Mr. Vinod Bhalla ,Age: 51 yrs, Occu: Household, R/O:Ravindra Dal Mill, MIDC-2 Malkapur, Akola, Maharashtra – 444 001. (Plaintiff No.2 and 3 & 4 represented by their GPA Holder Mr. Anup Rathi, Plaintiff No.1)
**Plaintiffs no 1 to 4**
**AND**
1. The Tahsildar, Ameerpet (Sanath nagar) Mandal Revenue Office, Hyderabad, 500030. 2. All concerned.
**Defendants**
**PUBLICATION**
Please take the notice that the plaintiffs herein has filed above suit for declaration of plaintiffs as legal heirs of the deceased Late Ramesh Chandra Rathi in OS.No.2893 of 2026 on the file of the Hon'ble V Junior Civil Judge, City Civil Court at Hyderabad and above case is posted for your appearance at above mentioned court on 16.10.2026 and person/s having objections shall makeit convenient to present either in person or through your counsel before the above Hon'ble court at 10.30 a.m. on 16.10.2026. If you fail to appear on the above date the matter will be heard exparte.
**(By order of the Court)**
**Sd/-**
**Sri. M/s. DHRITAM LEGAL, Srikant Rathi, Kalyani Deshmukh, P Venkatesh Nayak**
**Advocates,**
**Ground Floor, 3-6-146/A/1, Street No. 17, AP State Housing Board, Himayatnagar, Hyderabad, Telangana 500029. M.No. 8919374750.**

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. Nagar**
**O.S. No. 721 of 2026**
**Between :**
Kallem Saraswathi & others **Plaintiffs**
**AND**
Mandal Revenue Officer, Saroornagar & another **Defendants**
Please take notice that, on 22-09-2026, the Plaintiffs namely: (i) Kallem Saraswathi (ii) Kallem Kruthika & (iii) Kallem Sai Prakash Reddy have instituted above mentioned Original Suit for Declaration to Declare themselves as Legal Heirs of late KALLEM YADAGIRI REDDY against the Defendants namely: (i) Mandal Revenue Officer, Saroornagar & (ii) All Concerned. That, above mentioned Hon'ble Court was pleased to post aforesaid Original Suit to **26-10-2026** for appearance of Defendants including All Concerned. If the Defendants including All Concerned, fail to appear either in person or through advocate in **OS. No. 721 of 2026 on 26-10-2026 at 10:30 a.m**. before the Court of the Hon'ble V Junior Civil Judge, Ranga Reddy District, at: L.B. Nagar said **OS. No. 721 of 2026** would be decided in the absence of Defendants including All Concerned, and basing on the material available on record. 26-10-2026 at 10:30 a.m. before the Court of the Hon'ble V Junior Civil Judge, Ranga Reddy District, at: L.B. Nagar
**//BY ORDER OF HON'BLE COURT//**
**Sd/-**
**Rohit Reddy Sadhu, Advocate.**
**Office at: Flat No.207, II Floor, Sai Sri Towers, Street No.4, Himayathnagar, Hyderabad, Telangana - 500 029.**
**Mobile No. 8143529742.**

**IN THE COURT OF HONBLE XXVII ADDITIONAL CHIEF JUDGE COURT AT :: SECUNDERABAD**
**O.S. NO: 65 OF 2026**
**Between :**
BADETI SAI NEHA & THOTA PANESHWAR **Plaintiffs 1 & 2**
**AND**
THE TAHSILDHAR SECUNDERABAD MANDAL,HYDERABAD DISTRICT & ALL CONCERNED **Defendants 1 & 2**
**To All Concerned**
That the above-named plaintiffs are filed the above suit for declaration to declare the Plaintiffs has Legal Heirs of deceased Late CHALAMKURI SOWJANYA who died intestate Dated 25/11/2021 Against you and another, said suit is posted on 15/10/2026 for objections. If any person or persons is / are having any objections may appear before the Hon'ble Court on dtd 15/10/2026 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.
**AS PER DOCUMENT SCHEDULE OF PROPERTY SUIT SCHEDULE PROPERTY- A**
All that the G1, Ground Floor of "Bai Shyam Badan" with Plinth area of 1455 Sft, (including common area) undivided share of land area admessuring 45 Sq yards, out of the total land of 562.35 Sq. Yards in H.No.10-3-85/14 (old), H.No 223 (New), on Plot No.72/8, situated at East Marredpally, Secunderabad and bounded by:
NORTH : Open to Sky
SOUTH : Open to Sky
EAST : Open to Sky
WEST : Corridor& Open to Sky
**SUIT SCHEDULE PROPERTY B**
All that the Flat No.A304 in Third Ploor of Niharika Interlake, admeasuring 2600 Sft., along with 65.0 5q. yards of undivided share of land (out of total land admeasuring 8712.0 sq. yards) inclusive of balconies, open spaces, corridors and other common areas and also along with two covered Car Parking in the building known as "Niharika Interlake", being constructed in survey Nos 44 and 46 situated at Khajaguda Village, Serilingampally Mandal under GHMC Circle 11, Ranga Reddy District, Telangana and bounded by:
NORTH : Open to Sky
SOUTH : Open to Sky
EAST : Open to Sky
WEST : Common Corridor
**SUIT SCHEDULE PROPERTY- C**
All that the undivided Office Space admeasuring 149.58 in super built up area in the Sixth Level/Floor of block B in the building known as "Purva Summit" constructed in survey No.8 situated at Kondapur Village, Serilingampally Mandal, Ranga Reddy District which is bounded by:
EAST : Road and Madhavpur Village Boundary
WEST : land in sy.no.8
NORTH : land in sy.no.9
SOUTH : land in sy no.8
**//By Order of the court// Dated 14/08/2026**
**Sd/-**
**Advocate on record of the suit:SD/-**
**D SHASHI PREETAM**
**Advocate**
**F NO-2B, The pearl apt,Erramanzil,Hyderabad, Telangana-500082, Ph-9885747787**



"ప్రజల ఆశీర్వాద బలమే నన్ను ఇంతకాలం నడిపించింది. గుజరాత్ సిఎంగా ప్రమాణం ఇంతగా ఆలోచించలేదు. 25 ఏళ్లుగా నిరంతర ప్రజా సేవ అందిస్తానని నాడు ఊహించలేదు. ఆశీస్సులు అందించిన దేశ ప్రజలందరికీ శిరస్సు వంచినమస్కరిస్తున్నా. నన్ను ఇంతగా ఆదరిస్తోన్న ప్రజలను ఎన్నటికీ మర్చిపోలేను. ప్రజా సేవ చేసేందుకు నాకు భగవంతుడు శక్తినిచ్చాడు. ప్రజలు,భగవంతుడు ఆశీస్సులతో దేశానికి మరింత సేవ చేస్తా. ప్రజా సేవలో ఏనాడు వెనుదిరగను. ప్రజలే నా దృష్టిలో దేవుడి స్వరూపం. వారు నాపై ఎంతో విశ్వాసండుంచారు."

- నరేంద్ర మోడీ, ప్రధాని

## వే'మన' పద్యం

ఆపదలగువేళ నరసి బంధుల చూడు
భయమువేళ చూడు బంటుతనము
పేదవేళ జూడు పెండ్లాము గుణమును
విశ్వదాభిరామ వినురవేమ



# చైనాను క్రీడల్లో అందుకోలేమా!

క్రీడల్లో ప్రపంచ అగ్రశక్తిగా ఎదగాలని భారత్ ఎన్నో ఏళ్లుగా ప్రకటిస్తోంది. ఒలింపిక్స్‌లో పతకాల సంఖ్యను పెంచుతామని, అంతర్జాతీయ స్థాయిలో భారత క్రీడాకారుల సత్తా చాటుతామని పాలకులు తరచూ చెబుతున్నారు. కానీ ఆచరణలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. క్రీడా మౌలిక వసతులు, నిధుల కేటాయింపు, శిక్షణ, ప్రతిభా అన్వేషణ, క్రీడాకారులకు సామాజిక భద్రత వంటి కీలక అంశాల్లో చైనాతో పోలిస్తే భారత్ ఇంకా చాలా వెనుకబడి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో చైనాను క్రీడల్లో అందుకోవడం సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తక మానదు.భారత్ ఏటా క్రీడలకు కేటాయిస్తున్న నిధులు సుమారు 40 నుంచి 53 కోట్ల డాలర్ల వరకు ఉంటే, చైనా 2,000 నుంచి 3,300 కోట్ల డాలర్ల వరకు ఖర్చు చేస్తోంది. నిధుల విషయంలోనే ఇంత భారీ అంతరం ఉన్నప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పోడియం స్థానాల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం? అసలు ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన క్రీడాకారులను తయారు చేయగల మౌలిక వ్యవస్థ మన దేశంలో ఉందా అన్నదే ముందుగా ప్రశ్నించుకోవాలి.మౌలిక వసతుల పరిస్థితి కూడా అంతే దయనీయంగా ఉంది. చైనాలో చిన్నా, పెద్దా కలిపి సుమారు 1.70 లక్షల స్టేడియాలు, క్రీడా వేదికలు ఉన్నట్లు అంచనాలు చెబుతున్నాయి. భారత్‌లో వాటి సంఖ్య సుమారు వెయ్యి మాత్రమే. వాటిలో అంతర్జాతీయ ప్రమాణాలకు సరితూగే వసతులు కలిగినవి వందకు మించవు. క్రికెట్‌కు సంబంధించిన భారీ ఆదాయాన్ని సమకూర్చే స్టేడియాలు ఉన్నప్పటికీ, ఆ ఆదాయంలో గణనీయమైన భాగం ఇతర క్రీడల అభివృద్ధికి మళ్లుతున్నదా అంటే సమాధానం నిరాశ కలిగించేదే.

చైనా క్రీడాభివృద్ధి విధానంలో మరో ముఖ్యమైన అంశం చిన్న వయస్సులోనే ప్రతిభను గుర్తించడం. నాలుగు నుంచి ఆరు సంవత్సరాల వయస్సులోనే పిల్లల్లోని శారీరక సామర్థ్యాలను, సహజ ప్రతిభను గుర్తించి, ఏ క్రీడకు వారు అనుకూలంగా ఉంటారో అంచనా వేస్తారు. జిమ్నాస్టిక్స్‌కు ఎవరు సరిపోతారు? ఎత్తు అవసరమైన వాలీబాల్, బాస్కెట్‌బాల్‌కు ఎవరు అనుకూలం? ఈత, అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడల్లో ఎవరికి సహజ ప్రతిభ ఉంది? అన్నదాన్ని గుర్తించి తగిన శిక్షణ అందిస్తారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక క్రీడా పాఠశాలలు, శిక్షణ కేంద్రాల ద్వారా అవకాశాలు కల్పిస్తారు. అంతేకాదు, క్రీడాకారులను తయారు చేసే కోచ్‌లకు కూడా అక్కడ వృత్తిపరమైన భద్రత ఉంది. కోచ్‌లు పూర్తి కాలపు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండటం, వారు తయారు చేసిన క్రీడాకారుల ప్రతిభను బట్టి వేతనాలు, ఉద్యోగోన్నతులు నిర్ణయించడం వల్ల శిక్షణ వ్యవస్థలో జవాబుదారీతనం ఏర్పడుతుంది. ప్రతిభను వెలికితీసిన క్రీడాకారుడికి కూడా క్రీడా జీవితం ముగిసిన తరువాత గౌరవప్రదమైన జీవనానికి భరోసా ఉంటుంది.భారత్‌లో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. 'ఖేలో ఇండియా' పథకాన్ని 2017లో ప్రారంభించినప్పుడు దేశాన్ని ప్రపంచ క్రీడాశక్తిగా తీర్చిదిద్దుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంతకు ముందు అమలులో ఉన్న అనేక పథకాలను ఇందులో విలీనం చేసింది. అయితే దానికి తగ్గట్టుగా నిధుల కేటాయింపులు జరగలేదు. ఏటా సుమారు రూ.1,300 కోట్ల నుంచి రూ.1,600 కోట్ల వరకు మాత్రమే ఖర్చు చేస్తూ ప్రపంచ క్రీడాశక్తిగా మారాలని ఆశించడం ఎంతవరకు ఆచరణ సాధ్యం?నిపుణులు, పార్లమెంటరీ కమిటీలు ఈ పథకం అమలుపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో 202631 మధ్య కాలానికి రూ.36,441 కోట్లు ఖర్చు చేయాలని కేంద్రం నిర్ణయించడం కొంత ఆశాజనకమైన పరిణామమే. కానీ ఇది గతంతో పోలిస్తే పెద్ద పెరుగుదల అయినప్పటికీ, దేశ జనాభా, క్రీడా అవసరాలు, అంతర్జాతీయ పోటీ స్థాయిని దృష్టిలో ఉంచుకుంటే ఇంకా ఎంత చేయాల్సి ఉందో స్పష్టమవుతుంది. నిధుల కేటాయింపు లేకుండా ఎన్ని హామీలు ఇచ్చినా క్రీడా రంగం అభివృద్ధి చెందదు. మన దేశంలో క్రీడలకు ఏటా తలసరి ఖర్చు కేవలం రూ.24కు పరిమితమైందని అంచనాలు చెబుతున్నాయి. చైనా దానికి ఎనిమిది రెట్లు, ఆస్ట్రేలియా 30 రెట్లు, అమెరికా అంతకంటే ఎక్కువగా ఖర్చు చేస్తున్నాయి. 202425లో కేంద్రం, రాష్ట్రాలు కలిపి భారత్‌లో క్రీడలకు సుమారు రూ.12,500 కోట్ల నుంచి రూ.14,600 కోట్ల వరకు కేటాయించగా, చైనాలో అది రూ.85 వేల కోట్ల నుంచి రూ.లక్ష కోట్ల వరకు ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి. ఈ వ్యత్యాసం చూస్తే క్రీడల్లో మన వెనుకబాటుతనం కేవలం ప్రతిభ కొరత వల్ల కాదని, ప్రధానంగా విధానపరమైన నిర్లక్ష్యం వల్లేనని అర్థమవుతుంది.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

## భరతమాత గగన
# నిఘా నేత్రం ఎయిర్ ఫోర్స్



దేశ భూతల సరిహద్దుల్లో ఇండియన్ ఆర్మీ, సముద్ర జలాలు/ తీర ప్రాంతాల కాపలాలో భారత నావికాదళం, గగనతల నిఘా నేత్రంగా భారతీయ వైమానిక దళం అనబడే త్రివిధ దళాలు అనుక్షణం దేశ భద్రతలో కీలకపాత్రను పోషిస్తున్నాయి. గగన తలంలో భరతమాత రక్షణ కవచంగా విశిష్ట సేవలు అందిస్తూ, ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన రక్షణ శక్తిగా భారతీయ వైమానిక దళం లేదా వాయుసేన (ఇండియన్ ఏయిర్ ఫోర్స్) పేరొందింది. బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్‌ను లొంగదీసుకోవడమే లక్ష్యంగా 08 అక్టోబర్ 1932 రోజు భారత వైమానిక దళం ఏర్పాటు చేయబడింది. 2026 భారత వైమానిక దళ దినోత్సవ ఇతివృత్తంగా "భారత వాయు సేన తప్పులేదని, చొరబడని, ఖచ్చితమైన సేన" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏట 15 జనవరి రోజు భారతీయ ఆర్మీ దినోత్సవం, 04 డిసెంబర్ రోజు భారతీయ నావికాదళ దినోత్సవాలను నిర్వహించుకుంటున్నాం. వీటికి తోడుగా 07 డిసెంబర్ రోజు భారతీయ సాయుధదళాల దినోత్సవం (ఇండియన్ ఆర్మ్డ్ ఫోర్సెస్ డే) నిర్వహిస్తున్నారు. భారత ద్వీపకల్పంలో మూడు వైపుల సముద్ర జలాలు, నాలుగవ వైపు ఉత్తరాన హిమాలయ పర్వతాలు పెట్టని గోడల్లా దేశానికి సహజ రక్షణను కల్పిస్తున్నాయని మనకు తెలుసు.

4వ అతి పెద్ద వాయుసేన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ :

ప్రపంచంలో 4వ అతి పెద్ద వాయుసేనగా (అమెరికా, రష్యా, చైనా) నిలిచిన భారతీయ వాయుసేన నినాదంగా "టచ్ ది స్కై విత్ గ్లోరీ (సగౌరవంతో లేదా కీర్తితో ఆకాశాన్ని తాకుదాం)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. భారతీయ వైమానిక దళంలో ఏడు కమాండ్ విభాగాలతో (47 వింగ్స్, 19 ఫార్వర్డ్ బేస్ సపోర్ట్ యూనిట్స్) 1,70,000 మంది సుశిక్షితులైన సైనికులు, 1,500 ఏయిర్ క్రాఫ్టులు రక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాయి. భారత రాష్ట్రపతి సుప్రీం కమాండర్‌గా, ఆపరేషనల్ అధిపతిగా ఏయిర్ ఛీఫ్‌ల నాయకత్వంలో సేవలు అందిస్తున్న వాయుసేన ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. గగన సీమలో నిరంతరం గస్తీ తిరగడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు పౌర సమాజాన్ని రక్షించడం అనే ప్రధాన విధులను కూడా వాయుసేన సమర్థవంతంగా నిర్వహిస్తున్నది. భారత వాయుసేనలో అత్యాధునిక ఆయుధ సంపత్తిలో భాగంగా మిగ్ విమానాలు, సుఖోయ్, తేజాస్, జాగ్వార్, బోయింగ్ 707, హెలికాప్టర్లు, మెసైల్స్ లాంటివి అనేకం ఉన్నాయి. భారత వాయుసేన పాల్గొన్న ముఖ్య సంక్షోభాలు లేదా యుద్ధాల్లో ఇండోచైనా వార్ (1962), ఆపరేషన్ కాక్టస్(1988), ఆపరేషన్ విజయ్(1961, 1999), కార్గిల్ల వార్ (1999), ఇండోపాక్ వార్ (1947, 1965, 1971, 1999), కాంగో క్రైసిస్(196065), ఆపరేషన్ పూమలై(1987), ఆపరేషన్ పవన్(1987), ఆపరేషన్ మేఘదూత్(1984), గోవా దండయాత్ర (1961) లాంటివి పేర్కొనవచ్చు.

ఆపరేషన్ సిందూర్ పోరాటంలో భాగంగా భారత త్రివిధ దళాలు పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టించడం, పాక్ కాళ్ల బేరానికి రావడం చూసాం, త్రివిధ దళాలను చూసి గర్వపడ్డాం. నేడు జరుగుతున్న యుద్ధాల్లో వాయుసేన మాత్రమే గెలుపోటములను నిర్ణయిస్తుంది. భారతీయ వాయుసేన వ్యవస్థాపక దినోత్సవం రోజున పెరెడ్లు, త్యాగధనులకు శ్రద్ధాంజలి, యువతకు స్ఫూర్తి రగిలేచ్చే కార్యక్రమాలు, వాయుసేన సత్తాను చాటే ప్రదర్శనలు లాంటివి నిర్వహిస్తారు. అసాధారణ వీరత్వానికి ప్రతీకలుగా మన వైమానిక దళాలు అపార శక్తిని ప్రదర్శిస్తూ, దేశాన్ని కంటికి రెప్ప వలె కాపాడడంలో విజయవంతం కావడం హర్షణీయం. మన త్రివిధ దళాలకు సావాసం చేస్తూ జై జవాన్, జై కిసాన్, జై హింద్ అంటూ దిక్కులు పిక్కటిల్లే విధంగా నినదిద్దాం.



మధుసూదన్ రెడ్డి
9949700037

## భారత వైమానిక దళ దినోత్సవం
# ప్రపంచంలోనే 4 వ పెద్దది ఐఎఫ్



భారత వైమానిక దళ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 8న నిర్వహించ బడుతుంది. భారతీయ వైమానిక దళం (ఇండియన్ ఎయిర్ ఫోర్స్) 1932, అక్టోబరు 8వ తేదీన స్థాపించబడి ప్రపంచం లోనే నాలుగో అతిపెద్ద వైమానిక దళంగా పేరు పొందింది. అంతటి శక్తివంతమైన వైమానిక దళం యొక్క సేవలను గుర్తిస్తూ ప్రతిఏటా అక్టోబర్ 8న భారత వైమానిక దళ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. 1932, అక్టోబర్ 8న ఏర్పడిన భారత వైమానిక దళం బ్రిటీష్ తరపున రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నది. దానికి గుర్తుగా 1945లో రాయల్ భారత వైమానిక దళంగా మార్చబడింది.1950లో గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన తరువాత భారత వైమానిక దళంగా రూపాంతరం చెందింది. 1933 ఏప్రిల్ 1న భారత వైమానిక దళానికి తొలి ఎయిర్‌క్రాఫ్ట్ వచ్చింది. తొలినాళ్ళలో కేవలం ఐదు మంది పైలట్స్, ఒక ఆర్ఏఎఫ్ మాత్రమే ఉండేవారు. మొత్తం ఐదు ఆపరేషనల్ కమాండింగ్ కేంద్రాలను కలిగిన ఐఎఫ్‌కు 1,130 కంబోట్ 1,700 నాన్ కంబోట్ ఎయిర్‌కాఫ్ట్‌లు ఉన్నాయి. ప్రపంచం లోనే నాలుగో అతిపెద్ద వాయు సేనగా భారత వైమానిక దళం పేరు గడించింది. తనకు అవసరమైన సిబ్బందికి అధునాతన శిక్షణ ఇచ్చుకోవడం లోను, అధునాతన యంత్ర సామాగ్రిని సమకూర్చుకోవడం లోను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ముందంజలో ఉండటమే కాకుండా.. ప్రపంచ దేశాలతో పోటీ పడుతోంది. ఇండియన్ ఎయిర్ ఫోర్సుకు తొలి ఐదుగురు పైలట్‌స్‌గా విధులు నిర్వహించిన ఘనత హరీష్‌చంద్ర సిర్కార్, సుబ్రొతో ముఖర్జీ, భూపేంద్ర సింగ్, అజాద్ భక్షా అవాన్, అమర్జీత్ సింగ్‌లు వైమానిక చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. ఆ తర్వాత సుబ్రతో ముఖర్జీ తొలి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. తర్వాత రెండో ప్రపంచ యుద్ధానికి ముందు.. అంచలం చెలుగా మరింత మంది సిబ్బందిని ఐఎఫ్ నియమించు కుంది. వారిలో ఇంజనీర్, కే.కే.ముజుందర్, నరేంద్ర, దల్జీత్ సింగ్, హెన్రీ రంగనాథన్, ఆర్.హెచ్.డి సింగ్, బాబా మెహర్ సింగ్, ఎస్.ఎన్.గోయల్, ప్రిత్‌పాల్ సింగ్, అర్జన్ సింగ్‌లు అగ్రగణ్యులు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో భారత వాయుసేన క్రీయాశీలక పాత్రను పోషించింది. తొలి వైమానిక దళ దాడి అర్కన్ ప్రాంతంలోని జపనీస్ సైనిక స్థావరంపై జరిపింది. ఈ యుద్ధం తర్వాత ఐఎఫ్‌ను అంచలం చెలుగా వృద్ధి చెందింది. యూఎస్‌కు చెందిన వుల్టీ వెంగీయన్స్, బ్రిటీష్ హాకర్ హరికేన్, వెస్ట్‌లాండ్ లైసండర్ వంటి అధునాతన ఎయిర్ క్రాఫ్ట్‌లు ఐఎఫ్‌లో వచ్చి చేరాయి. అంతేకాకుండా.. భారతావనిపై పొరుగు దేశాలు దాడికి తెగబడినపుడల్లా భారత వాయుసేన కీలక పాత్ర పోషించింది.

ముఖ్యంగా.. 1960లో ఏర్పడిన కాంగో సంక్షోభ సమయంలోను, 1962లో జరిగి ఇండోచైనా పోరు సమయం లోను, కాశ్మీర్ కోసం 1965లో పాకిస్తాన్‌తో జరిగి యుద్ధ సమయంలోను, 1971లో జరిగిన బంగ్లాదేశ్ విముక్తి పోరాటం లోను, 1984లో జరిగి ఆపరేషన్ మేఘదూత్ లోను, 1988లో ఆపరేషన్ కాక్టస్ లోను, 1999లో జరిగిన ఆపరేషన్ సఫేద్ సాగర్ (కార్గిల్ వార్) సమయాల్లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సేవలు ప్రశంసనీయం. భారత వైమానిక దళంలో ప్రస్తుతం ఉన్న ఎయిర్ క్రాఫ్ట్‌లలో మిగ్21, హాల్‌హెచ్‌జెటి 36, హెచ్‌జెటి16 కిరణ్, హెచ్‌పిటి32 దీపక్, ఇయూషిన్ II78 ఎంకెఎల్, ఇయూషిన్ II76, అంటోనోవ్ ఎఎన్32, అవ్రో748, డిఓ228, ఇఆర్‌జె135, బోయింగ్ 737, ఎంఐ8, ఎంఐ17, ఎంఐ35, ఎంఐ26, హెచ్ఎఎల్ చేతక్, హెచ్ఎఎల్ చీటా, హెచ్ఎఎల్ ధృవ్, సుకోయ్30, మిరజ్2000, మిగ్29, జగర్, మిగ్27, మిగ్23 తేజాస్, హెచ్ఎఎల్ లైట్ కంబొట్ హెలికాప్టర్, బహాళ రవాణా, ఐఎల్76 రకం ఎయిర్ క్రాఫ్ట్‌లతో పాటు. స్వదేశ ఎయిర్‌క్రాఫ్ట్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ హాక్ ఎంకే132 రకం వంటి పలు రకాలు వాయుసేన అమ్ముల పొదిలో ఉన్నాయి. 1.70 లక్షల మంది సిబ్బందితో, 1300 విమానాలతో భారత వైమానిక దళం ప్రపంచం లోనే నాలుగవ పెద్ద వైమానిక దళంగా ప్రసిద్ధి పొందింది.

భారత వైమానిక దళంలో ఐదు ఆపరేషన్ కమాండ్‌లు, రెండు ఫంక్షనల్ కమాండ్‌లు ఉన్నాయి.

ఆపరేషన్ కమాండ్‌లు: 1.సెంట్రల్ ఎయిర్ కమాండ్, అలహా బాద్; 2.ఈస్టర్ న్ ఎయిర్ కమాండ్, షిల్లాంగ్; 3.సదరన్ ఎయిర్ కమాండ్, తిరువనంత పురం; 4.సౌత్ వెస్టర్న ఎయిర్ కమాండ్, గాంధీనగర్; 5.వెస్టర్న ఎయిర్ కమాండ్, న్యూఢిల్లీ; డిఫెన్స్ రీసెర్చ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. దీన్ని 1958లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ క్షిపణులను తయారు చేయడంలో ప్రధానపాత్ర వహిస్తుంది. మన దగ్గర ఉన్న క్షిపణుల్లో బ్రహ్మోస్.. సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఇది ధ్వని కంటే వేగంగా ప్రయాణిస్తుంది. దీన్ని భారత్, రష్యాలు సంయుక్తంగా నిర్మించాయి. భారత దేశం లోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మాస్కోవా నది పేర్ల మీద ఈ క్షిపణికి బ్రహ్మోస్ అని పేరు పెట్టారు. దీని పరిధి 290 కిలోమీటర్లు. ఇది 2.5 నుంచి 2.8 మ్యాక్ వేగంతో ప్రయాణిస్తుంది.

నిర్భయ్ అనే సబ్‌సోనిక్ క్షిపణి.. ధ్వని వేగం (1 మ్యాక్) కంటే తక్కువ వేగంతో ప్రయాణిస్తుంది. దీని పరిధి 1,000 కి.మీ. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత పాకి స్తాన్‌తో 1947, 1965, 1971, 1999లలో నాలుగుసార్లు యుద్ధాలు చేసింది. 1971లో పాకిస్తాన్‌ను ఓడించి, బంగ్లాదేశ్ ఏర్పాటుకు కారణమైంది. 1962లో చైనాతో యుద్ధం చేసింది. భారత రక్షణ వ్యవస్థలో త్రివిధ దళాలు ఉన్నాయి. అవి.. సైనిక దళం, వైమానిక దళం, నావికా దళం. భారత రక్షణ దళాల అధిపతి (సుప్రీం కమాండర్) రాష్ట్రపతి. రక్షణ దళాలు కేంద్ర రక్షణ శాఖ మంత్రి ఆధీనంలో ఉంటాయి. ప్రస్తుత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. త్రివిధ దళాల ప్రధాన కార్యాలయాలు న్యూఢిల్లీలో ఉన్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...

# కరీంనగర్ మట్టిలో మరో కావ్య పరిమళం: నేదునూరి కనకయ్య

వైవిధ్య జీవితంలో బహుముఖీన స్ఫూర్తి ఏ ఒక్కరి సొంతం కావు. చెమటోడ్చే శ్రమ గీతంలో బాధలు, కన్నీళ్ళు పేదరికం చారలు మరెన్నో. ఆ ఇబ్బందులు అవరోధాలు ఎదురొచ్చినా మొక్కవోని ధైర్యంతో కృషిచేసిన సాధారణ మొక్కలో కనిపించే అసాధారణ ఆకుపచ్చ అక్షరాల చెట్టు నేదునూరు కనకయ్య. ఆయన పేదరికాన్ని జయించిన అజేయుడు.అక్షరాలతో శ్వాసించిన గొప్ప అధ్యాపకుడు ఆయన. అన్నీ తానై సామాజిక రుగ్మతలపై పోరాడే నిరంతర చిరునామా. బాధలను ఎదిరించే ధైర్యం, యుక్తి, శక్తి, విద్యను తన సేవాగుణంతో సమాజానికి చేరవేస్తున్న కరీంనగర్ విద్యాగంధం, కమ్మని కవిత్వం రాస్తున్న కవి సృజన జీవి. ఓ సంఘసంస్కర్త...ఓ ఆర్థిక సామాజికవేత్త. ఆయనలో మనిషిని పలుకరించే బహుజన గీతాలున్నాయి.అవే ఆయనకు సామాజిక ప్రాణదీపాలు.

కరీంనగర్ కమ్మని కావ్యంలో ఆర్థికశాస్త్ర లెక్చరర్ గా సామాజిక సేవలో తరించిన నేదునూరు కనకయ్య ఒక పేజీని రాసిన భద్రపరిచింది కాలప్రవాహం. కష్టాల కడలిని ఈదిన గొప్ప స్వాప్నకుడు. జీవిత ప్రయోగశాలలో పేదరికం టెస్ట్ ట్యూబ్ లో అంచెలంచలుగా సగటు విద్యార్థిగా ఎదిగిన ఆయన తల్లిదండ్రులు నేదునూరి వీరమ్మ బాలయ్య దంపతులకు అక్టోబర్ 14,1955న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి మండలంలో కల్లెపెల్లి పల్లెటూరులో బహుజన సామాజిక జాతిలో శాలివాహన కులంలో పుట్టారు.తండ్రి వ్యవసాయంతో పాటు కులవృత్తిగా మట్టితో కుండలుచేసి కుటుంబ జీవనం సాగించారు. కనకయ్య తండ్రితకి కుటుంబ సభ్యులకు సహాయకారిగా ఉండి కులవృత్తిలో,వ్యవసాయ క్షేత్రంలో పనిచేశారు.

కుండలు కాల్చే వామిలోకి పొరుక పుల్లలను ఏరుకొచ్చే పని,అలాగే గొడ్లను కాయడం కూడా ఆయన జీవన నేస్తాలుగా మారాయి.కడు పేదరికం ఒక వైపు తాండవించడం,మరోవైపు నిరక్షరాస్యత కుటుంబం ఎక్కిరించడం వంటి సామాజిక రుగ్మతలు కాలరెగిరేసే కాలంలో కరెంటు లేని వీధులు ,ఇళ్లలో గుడ్డిదీపాల వెలుగే గుడ్డిలో మెల్లగా మెరిసి మొక్కవోని ధైర్యం ఆయనను దీపదారిగా ముందుకు నడిపించడం ఒక చరిత్ర.

ఆయన బాల్యమంతా కష్టాల కల్పతరువుగా ఉన్న రోజులలో చదువు, బడిబాట కూడా సాహస పోరాటమే. పుట్టిన ఊరులో ప్రాథమిక బడిలో, బెజ్జెంకి పాఠశాలలో సెకండరీ విద్య కరీంనగర్ లో ఇంటర్,డిగ్రీ విద్య చదివిన కనకయ్య హైదరాబాద్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కాలేజీలో ఎం.ఏ., చదివారు. అంతేకాదు కరీంనగర్ జిల్లాలోని అన్ ఆర్గనైజ్డ్ చైల్డ్ లేబర్ సోషియో ఎకనామిక్ కండీషన్స్ పై ఎం.ఫిల్ కె.యూ, వరంగల్ లో ప్రొ.వెంకట నారాయణగారి మార్గదర్శకత్వంలో పూర్తిచేశారు.ఆయన విద్యా జీవితంలో అది మరో ముందడుగు.అలాగే మరెన్నో కోర్సులను చేసిన గొప్ప విద్యా శిఖరం అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.లోతుగా ఆలోచిస్తే కనకయ్యలో గల అక్షర దాహం అర్థమవుతుంది. చేసుకోవచ్చు. దాన్ని తీర్చుకునే యజ్ఞంలో ఆయన చేసే కృషి తపన స్పష్టంగా కనిపిస్తుంది. ఇక కరీంనగర్ బిషప్ జూనియర్ కాలేజీలో ఆర్థిక శాస్త్ర లెక్చరర్ గా బోధన వృత్తిని చేపట్టడం కనకయ్య జీవితంలో పెద్ద మలుపు.అదే ఆయన జీవన మైలురాయి కూడా. విద్యార్థి జీవితంలో నాయకత్వ లక్షణాలను పునికిపుచ్చుకున్న కనకయ్య వివిధ పాఠశాలలో కాలేజీల్లోనూ విద్యార్థి సంఘ అధ్యక్షకార్యదర్శ పదవులను చేపట్టారు.విద్యాలోకం బాగోగులు అభివృద్ధితో పేద విద్యార్థుల సంక్షేమం కోసం పారదర్శకంగా పనిచేసిన సగటు మనిషి నేదునూరి కనకయ్య.బాల్యం నుండీ అనేక విషయాలను అనుభవ పాఠాలుగా ఆకళింపు చేసుకొని జీవితాన్ని తీర్చిదిద్దుకునే కళను నేర్చుకున్నారు. సమస్యలు ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగిన గొప్ప సాహస విద్యా యాత్రికున్ని ఆయనలో చూసి బాగుపడ్డ విద్యార్థుల గాథలేన్నో... మానవీయత సమానత ధ్యేయంగా ఆయన కొన్ని వేలమంది విద్యార్థులను తీర్చిదిద్దినారు.అదో ఘన రికార్డుగా అక్షరబద్ధమైన ఆలోచనల సుక్షేత్రం కూడా. కనకయ్య వివాహం బంధం 1980లో మేడమ్ సరిత తో జరిగింది.ఆమె హైదరాబాద్ లోని ప్రఖ్యాత సంఘసేవకులు జలిగామ ఈశ్వరయ్య కూతురు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రముఖ న్యాయకోవిదుడు జస్టిస్ కుమారయ్యగారి మనుమరాలు. దాంతో సంఘసేవ విద్యాభ్యాసంతో పాటు బోధన మారాకు తొడిగింది కాబోలు.పెద్దలు అనుభవజ్ఞుల సహచర్యం ఆయన ఆలోచనలకు సానపెట్టి స్థిరచిత్తంతో సాకారంచేసుకునే అవకాశం ఆయనలో లోతుగా చొచ్చింది కాబోలు. కనకయ్య సార్ లో మరో అత్యంత విలువైన కోణం సాహిత్య సృజన. అంపశయ్య నవీన్ ప్రముఖ నవల రచయిత గారి రచనలు చదివి రచన వ్యాసంగం పట్ల ప్రభావితుడయి కవిగా రచయితగా గెలిచి నిలిచాడు. కవిత్వం సామాజిక వ్యాసాలు ఆయన దినచర్యలో భాగం.కళ్యాణ్ కలంపేరుతో సృజన చేయడం ఆయనలోని సేవాగుణం విద్యాదాన శీలతకు మానవీయ పార్శ్వం పూల పుప్పొడి వాసనలా అలుముకుంది. ఆయన రచనలు, సాహిత్య కృషి అపారమైనది.విస్తృతమైనది కూడా.ఆయన కళ్యాణ్ కలం పేరుతో రాసిన సంపాదక లేఖలు,కవితలు, పాటలు, వ్యాసాలు,పత్రిక ప్రకటనలు, లేఖలు, సెమినార్ పత్రాలు,నాటికలు మొదలగు సాహిత్య ప్రక్రియలలో రచనలు చేశారు. బి.ఎ., మొదటి సంవత్సర విద్యార్థిగానే "స్వార్థానికి సంకేళ్లు" నాటిక రాసి కళాశాలలో ప్రదర్శించారు. ఆయన రచయితగా" వాడిన బతుకులు"కథ కూడా రాయడం కొసమెరుపు.. ఇంకా... అట్లనే1990లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకోసం "అర్థశాస్త్రం ప్రాథమిక సూత్రాలు"అను పాఠ్యపుస్తకం రాసారు. అసంఘటిత రంగం లో బాలకార్మికుల సాంఘిక ఆర్థిక పరిస్థితులు వేతనాలు ( కరీంనగర్ పట్టణములో ప్రైవేట్ హోటళ్లలో పనిచేస్తున్న బాలకారికుల జీవితాలమీధ రాసిన) పరిశోధనాత్మక వ్యాసం ఐక్యరాజ్యసమితి ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ILO) పబ్లిష్ చేసిన పుస్తకములో ప్రచురించబడ్డది.200లకు పైగా వ్యాసాలు,1000కి పైగా సంపాదకలేఖలు రాశారు. ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడుగా పలు సదస్సులు అనేక కార్యక్రమాలు నిర్వహించడం ఆయనలోని ప్రత్యేకత. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్ అసోసియేషన్ 6వ వార్షిక సదస్సులో సబ్మిట్ చేసిన పేపర్ ఆన్ ఇరిగేషన్ డెవలప్ మెంట్ ఇన్ కరీంనగర్ జిల్లా కాగా, 2324జనవరి 1988 శాతవాహన ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ కరీంనగర్, ఆల్ ఇండియా లేబర్ ఎకనామిక్స్ కాన్ఫరెన్స్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ డిసెంబర్ 2224,1990 హైదరాబాద్, 2009లో "ఇంటర్మీడియట్ పరీక్ష విధానంలో సంస్కరణలు" అను అంశంపై జిల్లా ఎకనామిక్స్ ఫోరం అధ్వర్యంలో కార్యక్రమం తో పాటు 2013లో తెలంగాణ వివేక రచయితల సంఘం, తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం ఆధ్వర్యంలో "తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తు కార్యక్రమాల నిర్వహణపై సిరిసిల్లలో సదస్సు నిర్వహించారు.



నేదునూరి కనకయ్య
9440245771

# జాతీయం-అంతర్జాతీయం

## నా భవిష్యత్తుపై ఎప్పుడూ ఆలోచించలేదు

**న్యూఢిల్లీ,**

ముఖ్యమంత్రిగా, ప్రధానిగా 25 ఏళ్ల అధికార ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నరేంద్రమోదీ.. భాజపా శ్రేణుల్లో కొత్త ఉత్తేజం నింపే ప్రయత్నం చేశారు. దేశీయంగా, అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతోన్న తరుణంలో 'మనం చేయగలం' అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు దిల్లీలో ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప్ సభలో ఈ మేరకు మాట్లాడారు. అలాగే తన భవిష్యత్తు గురించి ఎప్పుడూ ఆలోచించలేదని వ్యాఖ్యానించారు.

**"ప్రజల ఆశీర్వాద బలమే నన్ను ఇంతకాలం నడిపించింది.**

గుజరాత్ సీఎంగా ప్రమాణం చేసినప్పుడు ఇంతగా ఆలోచించలేదు.25 ఏళ్లుగా నిరంతర ప్రజాసేవ అందిస్తానని నాడు ఊహించలేదు. ఆశీస్సులు అందించిన దేశ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. నన్ను ఇంతగా ఆదరిస్తోన్న ప్రజలను ఎన్నటికీ మర్చిపోలేను. ప్రజా సేవ చేసేందుకు నాకు భగవంతుడు శక్తినిచ్చాడు. ప్రజలు, భగవంతుడి ఆశీస్సులతో దేశానికి మరింత సేవ చేస్తా. ప్రజా సేవలో ఏనాడూ వెనుదిరగను.'25 ఏళ్ల' సేవకు హ్యాట్సాఫ్ప్రజలే నా దృష్టిలో దేవుడి స్వరూపం. వారు నాపై ఎంతో విశ్వాసం ఉంచారు..

**దానిని ఎప్పటికీ వమ్ము చేయను. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎంతోమంది మద్దతుగా నిలిచారు.**

ప్రజా సేవలో ఉన్నప్పుడు విమర్శలు వస్తూనే ఉంటాయి. వాటిని పట్టించుకుంటే.. ముందుకు వెళ్లలేం. వ్యక్తిగతంగా నన్ను విమర్శిస్తే అది వారి విజ్ఞతకే వదిలేస్తాను.

**నన్ను రాజకీయంగా బలోపేతం చేసేది నా ప్రత్యర్థులే. వారు ఎంతగా విమర్శిస్తే.. నేను అంతగా ఆలోచిస్తాను. నేను నిరంతర విద్యార్థిని"**

అని మోదీ మాట్లాడారు.అలాగే వికసిత్



భారత్ గురించి మోదీ (PM Modi) ప్రస్తావించారు. "2047 నాటికి వికసిత్ భారత్‌ను సాధించి తీరుతాం. ఆత్మనిర్భర్ భారత్, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ సాధ్యమే. అంతరిక్షంలో అడుగుపెట్టడం, ఒలింపిక్స్ నిర్వహణ..

**ఇలాంటివన్నీ సాధ్యమే. ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపు చూస్తోంది.**

దేశాభివృద్ధికి ఇదే మంచి సమయం. నూతన చరిత్ర లిఖించే సమయం ఆసన్నమైంది. అన్ని రంగాల్లో నూతన ఆవిష్కరణలకు ఇదే సమయం. సమస్యలు ఉంటే.. పరిష్కారం కూడా దాని వెంటే ఉంటుంది. సంకల్ప బలం ఉంటే దేనినైనా సాధించవచ్చు. 25 ఏళ్లు అంటే ఒక విజయంగానే కాదు..

**సేవగానూ భావిస్తాను. ఒక లక్ష్యం కోసం పనిచేస్తున్నప్పుడు ఎప్పటికీ అలసిపోను. భారత్ అభివృద్ధే నా జీవిత ఆశయం. దేశ అభివృద్ధి కోసం..**

ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటా. అడవుల్లో గిరిజన సమాజాలకు సేవ మన దేశ పైలట్ స్మిత్ మచ్చర్‌పైనే చర్చ జరుగుతోంది. భారతీయ పైలట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**ఒక రోజు భారత్‌లో తయారైన విమానం గురించి భారత్ మాట్లాడుతుంది.**

దేశ శక్తి సామర్థ్యాలు ప్రపంచానికి తెలియజెప్పే సమయం ఎంతో దూరంలో పెడుతోంది. దానిని ఎవరూ ఆపలేరు. ఒకప్పుడు ఉగ్రవాదం పెనుముప్పుగా పరిణమించింది.

**ప్రజలు ఆందోళనతో జీవనం సాగించారు.**

గత ప్రభుత్వాలు ఉగ్రవాదంపై మెతకవైఖరి ప్రదర్శించాయి. దేశ భద్రతకు ముప్పు వస్తే.. ప్రతిఘటన ఎలా ఉంటుందో మేం చూపించాం" అని దేశ సైనిక సామర్థ్యాలను కొనియాడారు.

## ఇరాన్ పోరులో అమెరికా ఆయుధనష్టం

**ఇరాన్**

యుద్ధంలో అమెరికా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. ఈ నష్టం దాదాపు రూ.31 వేల కోట్లు ఉంటుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. యుద్ధం మొదలైనప్పటి నుంచి అగ్రరాజ్య మిలిటరీ 81 సైనిక విమానాలను కోల్పోయింది.

**వీటిలో అత్యంత అధునాతన యుద్ధ విమానాలైన F-35A లైట్నింగ్ II స్టెల్త్ ఫైటర్, 12 F-15E స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ వంటివి కూడా ఉన్నాయి.**

ఒక్కొక్కటి రూ.289 కోట్ల విలువైన నాలుగు F15 జెట్‌లు సైతం ధ్వంసమయ్యాయి. సెప్టెంబర్ 910 తేదీలలో జోర్డాన్‌లోని మువఫ్ఫాక్ సాల్టి ఎయిర్ బేస్‌పై ఇరాన్ జరిపిన

**వైమానిక దాడులలో మరో ఎనిమిది F-15E జెట్‌లు స్వల్పంగా దెబ్బతిన్నాయి.**

అయితే వాటికి మరమ్మతులు చేసి.. తిరిగి సేవలోకి తీసుకువచ్చినట్లు అమెరికా సైనిక వర్గాలు వెల్లడించాయి. ఒక్కొక్కటి 30 నుంచి 50 మిలియన్ డాలర్ల విలువ చేసే 45 MQ9 రీపర్ డ్రోన్‌లు కూడా ధ్వంసమయ్యాయి. నిఘా,

**క్షిపణి దాడులకు ఉపయోగపడే ఈ డ్రోన్‌లు ప్రస్తుతం అమెరికా వద్ద 135 మాత్రమే ఉన్నాయి.**

తంలో అమెరికా వైమానిక దళం (Air Force)లో ఏ సమయంలోనైనా కనీసం 189 రీపర్ డ్రోన్‌లు ఉండేవి.

**తన వద్ద ఉన్న అధునాతన యుద్ధ విమానాలలో ఒకటైన ఐదోతరం**

F34A విమానం, E3 సెంటినల్ నిఘా విమానాలను కూడా ఇరాన్‌పై దాడుల్లో అగ్రరాజ్యం కోల్పోయింది.

**అయితే.. మొత్తం నష్టానికి సంబంధించిన గణాంకాలు అధికారికంగా వెల్లడించలేదు.సోచి తీరంలో సముద్రమే మండుతోందా..?**

ట్యాంకర్‌పై దాడితో ఒలికిన చమురు ..!అమెరికా కోల్పోయిన కీలక ఫైటర్ జెట్లు..ఎఫ్15ఈ స్ట్రైక్ ఈగిల్ యుద్ధ విమానాలు

**12ఎఫ్-35ఏ లైట్నింగ్ II స్టెల్త్ యుద్ధ విమానం-1ఏ-10 వార్‌థాగ్ దాడి**



విమానాలు 2కేసీ135 స్ట్రాటోట్యాంకర్ గగనతల ఇంధన సరఫరా

**విమానాలు-7ఈ-3 సెంట్రీ గూఢచార విమానం-1ఎంసీ-130జే కమాండో II ప్రత్యేక కార్యకలాపాల విమానాలు-2హెచ్‌హెచ్-60డబ్ల్యూ జాలీ గ్రీన్ II యుద్ధ శోధన-రక్షణ హెలికాప్టర్-1ఎంక్యూ-4సీ ట్రైటాన్ అధిక ఎత్తులో ఎక్కువసేపు ఎగిరే**

డ్రోన్1ఎంక్యూ1 బహుళ ప్రయోజన డ్రోన్‌లు 3ఏహెచ్64 అపాచీ దాడి హెలికాప్టర్ 1ఏహెచ్6 లిటిల్ బర్డ్ తేలికపాటి దాడి హెలికాప్టర్లు 4ఎంహెచ్60 సీ హాక్ సముద్ర హెలికాప్టర్ 1

## హోర్ముజ్ జలసంధి చమురు కీలకదారు



**వాషింగ్టన్:**

గత కొద్ది రోజులుగా హోర్ముజ్ జలసంధి గుండా లక్షలాది బ్యారెళ్ల చమురు రవాణా జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

**మధ్యప్రాచ్యంలో ఘర్షణలు ప్రారంభం కాకముందుతో పోలిస్తే ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి**

ద్వారా చమురు సరఫరా మరింత ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్ వెలుపల విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్‌లో ద్రవ్యోల్బణం దాదాపు 300 శాతానికి చేరుకుందని, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న

**ఘర్షణల ప్రభావంతో ప్రపంచ చమురు నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని సౌదీ అరామ్కో వెల్లడించింది.**

అరామ్కో చీఫ్ ఎగ్జిక్యూటివ్ అమీన్ నాసర్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే, తగ్గిపోయిన చమురు నిల్వలు తిరిగి మునుపటి స్థాయికి చేరుకోవడానికి రెండేళ్ల వరకు సమయం పట్టే అవకాశం ఉందని హెచ్చరించారు.

**మధ్యప్రాచ్యంలో సంఘర్షణల కారణంగా చమురు సరఫరా దెబ్బతినడంతో అత్యవసర డిమాండ్‌ను తీర్చేందుకు**

పలు దేశాలు భారీగా ఇంధనాన్ని మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలు దల, హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా రవాణా, ఎగుమతుల్లో ఏర్పడిన అంతరాయాలు ప్రపంచ చమురు మార్కెట్‌లో ఆందోళనలను మరింత పెంచుతున్నాయి.

**ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తిదారుల్లో ఒకటైన సౌదీ అరేబియాకు చెందిన అరామ్కో..**

ముఖ్యంగా ఆసియా దేశాలకు చమురు ఎగుమతుల్లో కీలక [illegible] పోషిస్తోంది. ఈ నేపథ్యంలో మధ్యప్రాచ్య ఘర్షణల ప్రభావంతో ప్రపంచ చమురు నిల్వలపై ఆందోళనలు పెరుగుతున్న వేళ అరామ్కో అధిపతి చేసిన హెచ్చరిక ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇండియా బ్లాక్ నేతలపై ఎఫ్ఐఆర్

**న్యూఢిల్లీ :**

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు ఇండియా బ్లాక్ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదైంది.

**ఇండియా బ్లాక్ నిరసన సమయంలో ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి బలవంతంగా ప్రవేశించారంటూ రాహుల్‌గాంధీ,**

ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫిర్యాదులో కనీసం 10 మంది ఎంపిలు సహా పలువురు ముఖ్యమైన నేతల పేర్లను చేర్చారని ఢిల్లీ పోలీస్ అధికారి ఒకరు బుధవారం మీడియాకు తెలిపారు. నేరపూరిత అతిక్రమణ ఆరోపణల కింద కేసు నమోదు చేశారని, దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు. ర్యాలీ సమయంలో ఈసిఐ వైపు వెళ్లకుండా అడ్డుకున్నప్పటికీ బా



రికేడ్లను ఛేదించుకుని నిరసనకారులు ముందుకు సాగారని,

**రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ సహా ఇతర ప్రతిపక్ష నేతలు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి చేరుకున్నారని,**

అక్కడ కొన్ని గంటలపాటు బైఠాయించారని అన్నారు. ఆకాశవాణి సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశామని అన్నారు.

**మంగళవారం చేపట్టిన ఇండియా బ్లాక్ ర్యాలీకి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి ఎటువంటి అనుమతి కోరలేదని పోలీసులు తెలిపారు.**

దీంతో ర్యాలీకి అనుమతి లేదని, మరోవైపు న్యూఢిల్లీలో భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్ 163 కింద ఆంక్షలు అమల్లో ఉన్నాయని అన్నారు.

**పార్లమెంటు నుండి భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) కార్యాలయం వైపుగా ఇండియా బ్లాక్ మంగళవారం నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే.**

10 మంది ఎంపిలు సహా సుమారు 260 మందిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అయితే రాహుల్ గాంధీ బలవంతంగా ఆ ప్రాంగణంలోకి ప్రవేశించారన్న ఆరోపణను కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ మసూద్ తోసిపుచ్చారు.

**ఆయనతో పాటు ఇతర ఎంపిలు కూడా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.**

ఆకాశవాణి దేశానికి చెందినవే తప్ప ఏ రాజకీయ పార్టీకి చెందినది కాదని అన్నారు. అలాగే ప్రతిపక్షాలు అధికారులను కలిసే అవకాశాన్ని కూడా నిరాకరిస్తున్నారని ఆరోపించారు. ఎఫ్ఐఆర్‌కు ప్రతిపక్షాలు భయపడబోవని హెచ్చరించారు.

## రేపిస్టులను బహిష్కరించండి



**ఇథాకా (న్యూయార్క్) :**

సామూహిక అత్యాచారానికి గురైన సహ విద్యార్థినికి సంఘీభావం తెలుపుతూ, రేపిస్టులపై ఐవీ లీగ్ పాఠశాల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్నెల్ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినిపై జరిగిన లైంగిక వేధింపుల ఘటన అమెరికాలో తీవ్ర సంచలనం కలిగించింది.

**ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని, క్యాంపస్‌లో జరిగే లైంగిక దాడులన్నింటికీ ఒకే విధమైన శిక్షలు విధించాలని,**

లైంగిక హింసవేధింపుల ఫిర్యాదుల విషయంలో ఎలా స్పందించాలనే దానిపై క్యాంపస్ పోలీసులకు మెరుగైన శిక్షణ ఇవ్వాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. కార్నెల్ వర్సిటీ అధ్యక్షుడు మైఖేల్ కోట్లికాఫ్,

**పాలనా యంత్రాంగంలోని ఇతర సభ్యులు తమ పదవులకు రాజీనామా చేయాలని కూడా వారు పట్టుపట్టారు.**

వీరి విధానాలు క్యాంపస్‌లో 'అత్యాచార సంస్కృతి'ని కొనసాగించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సామూహిక అత్యాచార ఘటనతో సంబంధం ఉన్న ఏ విద్యార్థినైనా బహిష్కరించాల్సిందేనని,**

వారి డిగ్రీలను కూడా రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ ప్రదర్శనలో వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. 'ఒకే పోరాటం...

**ఒకే యుద్ధం', 'న్యాయం లేకుంటే శాంతి లేదు' అని నినాదాలు చేశారు. 'మేము బాధితుల పక్షాన నిలబడతాం',**

'ఊరడింపు మాటలు కాదు...జైలు శిక్షలు కావాలి' అని రాసి ఉన్న ప్లకార్డులు ధరించారు.ఘటనతో సంబంధమున్న క్యాంపస్ ఫ్రాటర్నిటీ సభ్యులపై సరైన విచారణ జరిపి వారిని శిక్షించడంలో విశ్వవిద్యాలయం విఫలమైందని బాధితురాలైన జేన్ డో (పేరు మార్చడం జరిగింది) ఆరోపించారు. 2024 అక్టోబరులో ఫ్రాటర్నిటీకి చెందిన అనేక మంది సభ్యులు తనకు మత్తుమందులు, మద్యం ఇచ్చి స్పృహ కోల్పోయిన తర్వాత లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపారు. ఈ మేరకు బాధితురాలు గత నెలలో ఓ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు.

**ఘటన జరిగిన సమయంలో ఆమె వయసు 20 సంవత్సరాలు.**

ఏడుగురు ఫ్రాటర్నిటీ సభ్యులతో పాటు ఫ్రాటర్నిటీ ఛాప్టర్, స్థానిక బార్, తాను చదువుతున్న పాఠశాలను, దాని విశ్వవిద్యాలయాన్ని ఆమె తన దావాలో ప్రతివాదులుగా చేర్చారు.

**సంఘటన జరిగిన కొన్ని వారాల తర్వాత బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.**

దీంతో యూనివర్సిటీ అధికారులు అంతర్గత విచారణ జరిపించారు. దర్యాప్తు సంస్థలు కూడా విచారణను చేపట్టాయి. అయితే ఈ కేసులో క్రిమినల్ అభియోగాలు మోపేందుకు స్థానిక ప్రాసిక్యూటర్ నిరాకరించారు. విచారణ నివేదికపై తాను తీసుకున్న చర్యలను కార్నెల్ సమర్థించుకుంది. ఛాప్టర్‌ను మూసివేసింది.

**ఫ్రాటర్నిటీ సభ్యులపై బహిష్కరణ వేటు వేసింది.**

ఆంక్షలతో పాటు పలు క్రమశిక్షణా చర్యలు తీసుకుంది.

**ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి యూనివర్సిటీ పాలకులు శిక్షలను తగ్గించుకునే అవకాశాన్ని కల్పించడాన్ని బాధితురాలు తప్పుపట్టారు.**

దావా వేసినప్పటి నుంచి తమకు బెదిరింపులు వస్తున్నాయని బాధితురాలు, ఆమె న్యాయవాది చెప్పారు.

## జ్ఞానేష్ కుమార్ ఛత్తీస్‌గఢ్ పర్యటన వాయిదా

**రాయ్‌పూర్:**

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కు చెందిన ఇద్దరు సీనియర్ అధికారుల రెండు రోజుల ఛత్తీస్‌గఢ్ పర్యటన వాయిదా పడింది.

**'అనివార్య కారణాల' వల్ల అక్టోబర్ 7, 8 తేదీల్లో జరగాల్సిన**

పర్యటనను వాయిదా వేసినట్లు మంగళవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఛత్తీస్‌గఢ్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం వెల్లడించింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్)పై విమర్శలు ఎదుర్కొంటున్న జ్ఞానేష్ కుమార్.. ఈసీఐకి



చెందిన ఇతర

**సీనియర్ అధికారులతో కలిసి ఢిల్లీ నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లాల్సి ఉంది.**

అయితే ఈ పర్యటనను ఈసీఐ వాయిదా వేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి సమాచారం అందింది.

**"ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కమిషన్‌కు చెందిన ఇతర సీనియర్ అధికారుల**

ఛత్తీస్‌గఢ్ పర్యటన కార్యక్రమాన్ని ఈసీఐ వాయిదా వేసింది.

**సవరించిన పర్యటన తేదీలు కమిషన్ నుంచి అందిన తర్వాత విడిగా తెలియజేస్తాం"**

అని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం జారీ చేసిన లేఖలో పేర్కొంది. ఇక పర్యటనలో భాగంగా సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను రాష్ట్ర అతిథిగా ప్రకటించి, ఆయనకు అవసరమైన ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో దంతేవాడలోని దంతేశ్వరి అమ్మవారి ఆలయం,

**కబీర్‌ధామ్‌లోని భోరండియో ఆలయం, బస్తర్ జిల్లాలోని చిత్రకూట్ జలపాతాన్ని సందర్శించేలా షెడ్యూల్ రూపొందించినట్లు సమాచారం.**

అయితే పర్యటన వాయిదాకు సంబంధించిన కారణాలపై మరిన్ని వివరాలను ఈసీఐ వెల్లడించలేదు. సవరించిన తేదీలను తర్వాత ప్రకటించే అవకాశం ఉంది.

## యువత భవితను దెబ్బతీస్తున్న చోరీ

**న్యూఢిల్లీ :**

ఓట్ల చోరీ, ఎన్నికల అక్రమాలు, ఓటర్ల జాబితాలో యువత పేర్ల నమోదులో జరుగుతున్న లోపాలు యువతతో పాటు దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ప్రతినిధి సౌరవ్ దాస్ అన్నారు. ఈ అంశాలపై దేశవ్యాప్తంగా యువత ఆందోళనకు సిద్ధమవుతోందని,

**అక్టోబర్ 10న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు.**

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.పార్లమెంట్ స్ట్రీట్‌లో బుధవారం సౌరవ్‌దాస్ మీడియాతో మాట్లాడారు. అక్టోబర్ 10న సిజెపి, దేశవ్యాప్తంగా యువత కలిసి జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టనున్న విషయాన్ని తెలియజేస్తూ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక లేఖ సమర్పించినట్లు తెలిపారు.



శాంతిభద్రతల పరిరక్షణ,

**నిరసనకు సహకారం, అవసరమైన ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని పోలీసులను కోరినట్లు చెప్పారు.**

ఢిల్లీ పోలీసులు అధికారిక నోటిఫికేషన్‌ను స్వీకరించారని, తాము అవసరమైన హామీపత్రాన్ని సమర్పించడంతోపాటు అన్ని అధికారిక ప్రక్రియలను పూర్తి చేశామని తెలిపారు. పోలీసులు సహకరిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓట్ల చోరీ, ఎన్నికల హైజాకింగ్ వంటి అంశాలపై ప్రధానంగా యువత గళమెత్తనుందని దాస్ తెలిపారు. ఓటర్ల జాబితాలో జెన్‌జెడ్ తరానికి చెందిన యువతను చేర్చడంలో ఎన్నికల సంఘం విఫలమవుతోందని విమర్శించారు.

**ఓట్ల చోరీ, ఎన్నికల అక్రమాలు, యువత పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేయడంలో ఎదురవుతున్న సమస్యలు తమ భవిష్యత్తుతోపాటు**

దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయన్న ఆందోళనతోనే యువత నిరసనకు సిద్ధమవుతోందని అన్నారు.

**ఇది కేవలం సిజెపికి సంబంధించిన అంశం కాదని, ప్రజలకు సంబంధించిన అంశమని దాస్ పేర్కొన్నారు.**

అక్టోబర్ 10న జరగనున్న నిరసనలో జెన్‌జెడ్ సహా దేశవ్యాప్తంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చలో ఢిల్లీ' తమ నినాదమని, యువత తమ హక్కుల కోసం గళమెత్తాలని ఆయన కోరారు.

## నటి కాళ్లకు సిబ్బంది నమస్కారం

భారత్‌లో సెలబ్రిటీ కల్చర్ గురించి భారతీయ అమెరికన్, హాట్‌మెయిల్ సహ వ్యవస్థాపకుడు సబీర్ భాటియా సోషల్ మీడియాలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**గతంలో అమెరికాలో తాను నిర్వహించిన ఓ పార్టీకి ప్రముఖ బాలీవుడ్ నటిని ఆహ్వానించినట్లు**

గుర్తు చేసుకున్నారు. స్థానికంగా ఉన్న భారతీయ రెస్టారెంట్ నుంచి విందు ఏర్పాట్లు చేశామన్నారు.

**ఆ సమయంలో భోజనం వడ్డించే క్యాటరింగ్ సిబ్బందిలో ఓ వ్యక్తి..**

ఆ నటిని చూడగానే వెంటనే వెళ్లి ఆమె పాదాలకు సాష్టాంగ నమస్కారం చేశాడని తెలిపారు.

**ఒక సినీ తారకు ఇంతటి గౌరవం ఇవ్వడం చూసి..**

తనతో పాటు అక్కడ ఉన్న అమెరికన్ మిత్రులు, ఇతర అతిథులు ఆశ్చర్యపోయారన్నారు. అయితే ఆ నటి పేరును మాత్రం వెల్లడించలేదు.

**సెలబ్రిటీలను ఆరాధించే కల్చర్ భారతీయ సంస్కృతిలో ఒక భాగంగా కలిసిపోయిందన్నారు.**

ఆయన పోస్టుపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## రసాయన శాస్త్రంలో ఇద్దరికి నోబెల్ పురస్కారం

**స్టాక్‌హోమ్ :**

రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ఇద్దరు శాస్త్రవేత్తలు ఈ ఏడాది నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. ఫ్రాన్స్‌కు చెందిన హెన్రీ కగాన్, జపాన్‌కు చెందిన కెన్సో సొవాయ్‌లు ఈ పురస్కారం అందుకోనున్నారు.

**అసిమెట్రిక్ ఆర్గానిక్ సింథసిస్‌లో నాన్‌లీనియర్ ప్రభావాలు, ఆటోకాటలిసిస్ ఆవిష్కరణలు చేసినందుకు**

గాను నోబెల్‌కు ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది. హెన్రీ కాగన్, కెన్‌సో సోయి అభివృద్ధి చేసిన రసాయనిక చర్యలు శతాబ్దానికి పైగా ఉన్న ఓ రసాయనిక రహస్యానికి పరిష్కారం చూపాయని రసాయన శాస్త్ర నోబెల్ కమిటీ చైర్ హైనర్ లింకె తెలిపారు.

**హోమోకైరాలిటీ సహజసిద్ధంగా ఎలా ఏర్పడుతుందన్న ప్రశ్నకు వీరి పరిశోధనలు సమాధానం చూపించాయని ఆయన పేర్కొన్నారు.**

వీరు అభివృద్ధి చేసిన రసాయనిక చర్యలు అద్భుతమైనవని అన్నారు.హెన్రీ కాగన్ ఫ్రాన్స్‌లోని బులోన్‌బిలాంకూర్‌లో జన్మించారు. ఫ్రాన్స్‌లోని ఓర్సేలో ఉన్న యూనివర్సిటీ పారిస్‌సుడ్‌తో ఆయన అనుబంధం ఉంది.

**కెన్‌సో సోయి జపాన్‌లోని హిరోషిమాలో జన్మించారు.**

టోక్యో యూనివర్సిటీ ఆఫ్ సైన్స్‌తో ఆయన అనుబంధంగా ఉన్నారు. మెటల్‌ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకు గాను గతేడాది ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ పురస్కారం లభించిన సంగతి తెలిసిందే.

## రవాణా వాడకంలో కేవలం 15%

- **ఉద్యోగులలో ద్విచక్ర వాహనాలు, కార్ల వాడకమే అధికం**

**న్యూఢిల్లీ :**

విధి నిర్వహణ కోసం బయటికి పోయే వారిలో బస్సు, రైలు, ట్రామ్, ఆటోరిక్షా వంటి ప్రజా రవాణా సౌకర్యాలను ఉపయోగించుకుంటున్నది కేవలం పదిహేను శాతం మంది మాత్రమే. మిగిలిన వారిలో 46 శాతం మంది ద్విచక్ర వాహనాలను,

**కార్లను వాడుతున్నారని దేశంలో తొలిసారిగా నిర్వహించిన జాతీయ కుటుంబ ప్రయాణ సర్వే (ఎన్‌హెచ్‌టీఎస్) తెలిపింది.**

జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) ఈ సర్వేను నిర్వహించింది.

**దేశవ్యాప్తంగా ఉద్యోగులలో 43 శాతం మంది ద్విచక్ర వాహనాలను, మూడు శాతం మంది కార్లను వినియోగిస్తున్నారు.**

పట్టణ ప్రాంతాలలో వీటిపై ఆధారపడుతున్న వారి సంఖ్య మరింత అధికంగా ఉంది. అక్కడ 53 శాతం మంది ఉద్యోగులు ద్విచక్ర వాహనాలను, 5.7 శాతం మంది కార్లను వాడుతున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలను వాడుతున్న రాష్ట్రాలలో గోవా (83.3 శాతం), పంజాబ్ (64.7 శాతం), తెలంగాణ (64.3 శాతం), తమిళనాడు (61.6 శాతం), కేరళం (59.7 శాతం) ఉన్నాయి.

**ప్రయాణాలపై నెలవారీగా ఎక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రాలలో ఢిల్లీ (రూ.2,038), గోవా (రూ.1,874), కేరళం (రూ.1,415),**

చండీగఢ్ (రూ.1,383), హర్యానా (రూ.1,212) ఉన్నాయి.

**సర్వేలో బయటపడిన మరో ఆసక్తికరమైన విషయమేమంటే 28.3 శాతం మంది కాలినడకన పని ప్రదేశానికి చేరుకుంటున్నారు.**

10.7 శాతం మంది సైకిళ్లపై వస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో



మూడో వంతు మంది కంటే ఎక్కువగా...అంటే 36 శాతం మంది కాలికి పని చెప్పి పనికి వెళుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వీరి సంఖ్య 14 శాతం మాత్రమే.

**2025 జూన్-2026 జూన్ మధ్యకాలంలో ఈ సర్వేను నిర్వహించారు.**

కిలోమీటరు కంటే ఎక్కువ దూరాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. రాకపోకలను రెండు ట్రిప్పులుగా లెక్కించారు.

**పని ప్రదేశానికి చేరుకోవడానికి ఉద్యోగికి సగటును ఇరవై ఐదు నిమిషాల సమయం పడుతోందని సర్వే తెలియజేసింది.**

పట్టణ ప్రాంతాలలో ఇది 27 నిమిషాలు కాగా గ్రామీణ ప్రాంతాలలో 23 నిమిషాలుగా ఉంది.

**ఉదయం పది గంటలకు ముందే 95 శాతం మంది ఉద్యోగులు**

ఇంటి నుంచి బయలుదేరుతున్నారు. పని ప్రదేశానికి వెళ్లి రావడానికి ఉద్యోగులు ప్రతి నెలా సగటున రూ.785 ఖర్చు చేస్తున్నారు.

**మహిళలతో పోలిస్తే పురుషులలో ఈ ఖర్చు ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఈ వ్యత్యాసం మరింత అధికంగా ఉంటోంది.**

అక్కడ మహిళలు సగటున రూ.307 ఖర్చు చేస్తుంటే పురుషులు రూ.674 ఖర్చు చేస్తున్నారు.

**విద్యార్థుల విషయానికి వస్తే 37 శాతం మంది కాలినడకనే విద్యా సంస్థలకు చేరుకుంటున్నారు.**

29.5 శాతం మంది బస్సులలో, 15.8 శాతం మంది సైకిళ్లపై వెళుతున్నారు. 88 శాతం మంది విద్యార్థులు తమ విద్యా సంస్థలకు చేరుకోవడానికి సగటున 30 నిమిషాల సమయం తీసుకుంటున్నారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## పత్తి తీసుకొచ్చే రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**8-12 శాతం లోపు తేమ ఉండేలా పత్తిని సిద్ధం చేసుకోవాలి**
**జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిపై**
**కౌలు రైతులు తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**



**ఖమ్మం, వుదయం బ్యూరో అక్టోబర్-07**

2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తిని కనీస మద్దతు ధర క్రింద విక్రయించేందుకు రైతులు పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిపై :

2026-27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిపై చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం, మద్దులపల్లి, మధిర, వైరా ప్రాంతాల్లోని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు పత్తిని తీసుకువచ్చే ముందు తమకు సంబంధించిన కొనుగోలు కేంద్రం, జిన్నింగ్ మిల్లు వివరాలను ముందుగానే తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.

తేమ శాతాన్ని ముందుగానే పరీక్షించుకోవాలి:

పత్తిలో తేమ శాతం నాణ్యత, ధరపై ప్రభావం చూపుతున్నందున రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు.రు.

8 శాతానికి మించి తేమ ఉన్నప్పుడు ప్రతి అదనపు ఒక్క శాతం తేమకు రూ.86.67 చొప్పున ధరలో తగ్గింపు ఉంటుందని అధికారులు తెలిపారు. కౌలు రైతులు తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి:

కౌలు రైతులు సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు అవసరమైన తాత్కాలిక రిజిస్ట్రేషన్ (Temporary Registry) ప్రక్రియను ముందుగానే పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. సిసిఐ ద్వారా పత్తి విక్రయించే సమయంలో రైతు ఆధార్ ధృవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నంబర్ లేని రైతులు ఆధార్ నమోదు గుర్తింపు పత్రంతో పాటు పాన్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటరు గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ప్రభుత్వం గుర్తించిన ఇతర గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

'కపాస్ కిసాన్' యాప్ ద్వారా స్లాట్ బుకింగ్:

2026-27 సీజన్‌లో సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు రైతులు 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు కేంద్రాల వివరాలు, పత్తి విక్రయ వివరాలు, తక్పట్టి, చెల్లింపులు తదితర వివరాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. రైతులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని కనీస మద్దతు ధర పథకం ప్రయోజనాలను పొందాలని సూచించారు.

రైతుల సందేహాల నివృత్తికి వాట్సాప్ హెల్ప్‌లైన్ 8897281111, 'కపాస్ కిసాన్' యాప్ టోల్‌ఫ్రీ నంబర్ 18005995779 ను సంప్రదించాలని తెలిపారు. జిన్నింగ్ మిల్లు/కొనుగోలు కేంద్రం వివరాలను తెలుసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా. ఉదయం ప్రతినిధి. 7 అక్టోబర్ 2026.**



గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కేసులో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు నేడు నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు.కేసు విచారణను పూర్తి చేసిన నాంపల్లి ప్రత్యేక కోర్టు తుది తీర్పుగా కేసును కొట్టివేసింది.ఎమ్మెల్యే గారితో పాటు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూతి శ్రీకాంత్ గారు, యాదాద్రి డీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీ కాకునూరి మహేందర్ గారు, కాంగ్రెస్ యువ నాయకులు శ్రీ ఏడుమేకల మహేష్, ప్రదీప్ గారు రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్ గారు తదితరులు కోర్టుకు హాజరయ్యారు. తీర్పు అనంతరం నాయకులంతా కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలు, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం



**ఖమ్మం**
**వుదయం బ్యూరో అక్టోబర్ 7:**

జాతీయ ఆరోగ్య మిషన్ కింద వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం డాక్టర్ బి రామారావు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఖమ్మం.,ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి) కార్యాలయ పరిధిలోని జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్న 99 పోస్టులను కాంట్రాక్ట్ / అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామక ప్రక్రియను జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ గారి అధ్యక్షతన ఏర్పడిన జిల్లా ఎంపిక కమిటీ (DSC) ద్వారా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యమైన సమాచారం & మార్గదర్శకాలు:

పోస్టుల సంఖ్య: 99

నియామక విధానం: కాంట్రాక్ట్ / అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన

దరఖాస్తు స్వీకరణ తేదీలు: 0810 2026 నుండి 13102026 వరకు (కార్యాలయ పనివేళల్లో 5.00P.M.)

దరఖాస్తు చేసుకునే విధానం: అర్హులైన అభ్యర్థులు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారమ్‌తో పాటు సంబంధిత విద్యార్హతలు, కుల, స్థానికత మరియు ఇతర ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను జతచేయాలి.

దరఖాస్తు సమర్పించాల్సిన చిరునామా:
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం,
రూమ్ నం. F1, కలెక్టరేట్ కాంప్లెక్స్
వి. వెంకటాయపాలెం, ఖమ్మం.

పోస్టుల వివరాలు, విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక నిబంధనలు తదితర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://khammam.telangana.gov.in/ ను సందర్శించాల్సిందిగా కోరడమైనది. నిర్ణీత గడువు (13102026, 5.00 P.M.) ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబోమని స్పష్టం చేశారు.

## సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు

**నిన్నటివరకు కళకళ.. నేడు వెలవెల**
**అనంతగిరి, అక్టోబర్ 07( వుదయం ):**



మొన్నటివరకు కాలువ నీటితో కళకళలాడిన కొత్తగూడెం మేజర్ కాలువ ప్రస్తుతం నీటి జాడ లేక వెలవెలబోతోంది. చాకిరాల నుంచి కొత్తగూడెం వరకు ప్రవహించే కాలువలో మొన్నటి వరకు పరవళ్లు తొక్కిన సాగునీరు ప్రస్తుతం కనుమరుగవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.కాలువలో నీరు రాకపోవడంతో పంటలకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాగునీటిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్న రైతులకు కాలువ నీరే ప్రధాన ఆధారం. గతంలో కాలువ నిండుగా ప్రవహించడంతో పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడేవి. ప్రస్తుతం కాలువలో నీరు లేకపోవడంతో రైతులు సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు, నీరు అందకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి కాలువకు విడతలవారీగా అన్న సాగునీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. కాలువకు నీరు అందించి పంటలను కాపాడటంతో పాటు రైతులకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సాగునీటి విడుదలపై అధికారులు స్పష్టతనిచ్చి, రైతుల సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## సేవా సంకల్పంతో కదిలిన బీజేపీ శ్రేణులు

**భారీ బైక్ ర్యాలీ.. ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు కార్యకర్తలు**
**పరకాల, అక్టోబర్ 7**
**(వుదయం ప్రతినిధి):**



సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా జ్యోతి యాత్ర-భారీ బైక్ ర్యాలీ'లో పరకాల బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, యువత, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయం నుంచి ఉదయం భారీ సంఖ్యలో బైక్‌లపై బయలుదేరిన పార్టీ శ్రేణులు హనుమకొండకు చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ జెండాలతో బీజేపీ శ్రేణులు కదలడంతో ర్యాలీ సందడిగా సాగింది. అంబేద్కర్ జంక్షన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 'వికసిత్ భారత్' యాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు.ఈ సందర్భంగా గాజుల నిరంజన్ మాటాడుతూ.. పార్టీ కార్యక్రమానికి సమయం కేటాయించి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త, యువత, పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, నాయకులు ఆకుల రాంబాబు, బాసాని సోమరాజు, ముత్యాల దేవేందర్, బీజేవైఎం జిల్లా నాయకులు కొలనుపాక రేవంత్ సిద్ధు, కక్కు రాజుతో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, యువత, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

**– ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**
**హనుమకొండ, అక్టోబర్ 07**
**(వుదయం జిల్లా ప్రతినిధి) :**



హనుమకొండ జిల్లాలో ఈ నెల 10వ తేదీ నుంచి 21 వరకు జరగనున్న బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వివిధ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో వారు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... అధికారులు ముందస్తు ప్రణాళికతో, బాధ్యతయుతంగా వ్యవహరించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ... వేయి స్తంభాల గుడిలో ఎంగిలి పూల బతుకమ్మ, పద్మాక్షమ్మ ఆలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవ ప్రాంతాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, పటిష్టమైన ట్రాఫిక్ నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, బడా వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, భద్రకాళి ఆలయ ప్రధానార్చకులు శేషు, వేయి స్తంభాల గుడి ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, శంకర్ శర్మతో పాటు పలువురు అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు పాఠశాలల కు నాయకత్వం వహించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి జిల్లా.అక్టోబర్**
**(వుదయం ప్రతినిధి ప్రతినిధి)**



జిల్లాలోని విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు ప్రధాన పాత్ర పోషించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయుల ఒక రోజు సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎఫ్.ఎల్.ఎన్.లో ప్రగతి సాధించడానికి ప్రతి పాఠశాలలో వారానికి ఒక గంట సేపు రీడింగ్ అవర్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు.మండలాలు మరియు కాంప్లెక్స్‌ల వారీగా సమీక్ష చేసి, వివిధ విషయాలలో వెనుకబడి ఉన్న ప్రధానోపాధ్యాయులను కారణాలు అడిగి తెలుసుకుని, తిరిగి జరిపే సమీక్షా సమావేశంలో ప్రగతి మెరుగు చూపించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరులో,ఇతర విద్యా విషయాల్లో జిల్లాను ఉన్నత స్థానంలో ఉండేలా కృషి చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి మాట్లాడుతూ... ఎఫ్.ఎల్.ఎన్, ఎ.ఎక్స్.ఎల్, మధ్యాహ్న భోజనం,నోటు పుస్తకాలు,పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలు,ప్రతిభా గ్రేడ్ ఇండెక్స్,అకాడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్,పూర్వ ప్రాథమిక విద్య,ఎఫ్.ఆర్.ఎస్,ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, యు.డైస్ డ్రాప్ బాక్స్ ,ఆధార్, అపార్,టాయిలెట్స్,విద్యుత్తు,త్రాగు నీరు,సమగ్ర శిక్ష,పి.ఎం.శ్రీ సివిల్ పనులు మరియు నిధుల ఖర్చు,ఏకరూప దుస్తులు, బూట్లు,బెల్టులు,ఎస్.హెచ్.వి.ఆర్,ప్రశస్త మరియు ఓపెన్ స్కూల్ లో ప్రవేశాలు,పదవ తరగతి పరీక్షల ప్రణాళిక మొదలైన అంశాల మీద సమగ్ర సమీక్ష జరిపారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సీ.హెచ్.శ్రీనివాస్, జిల్లా కామన్ పరీక్షల బోర్డు అధికారి పాండు, ప్రభుత్వ పరీక్షల విభాగం అదనపు కార్యదర్శి శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారులు

అండాలు,శ్రీహరి అయ్యంగార్, పెసరు లింగారెడ్డి,జానీ ఆఫ్జన్, ఎం.నరహరి,జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్,స్కౌట్స్ అధికారి కే.కే.శ్రీధర్,పాఠ్య పుస్తకాల సహ శాఖాధికారి బి.రమేష్, ఎఫ్.ఎల్. ఎన్.రాష్ట్ర బాధ్యులు కావ్య, చందన,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు,మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్ళు,కేజీబీవీ ఎస్. ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే





**దిల్లీలో భగ్గుమన్న 'ఇండి' కూటమి**
**జ్ఞానేశ్‌కుమార్ వైదొలిగే వరకూ పోరాటం ఆగదు: రాహుల్ గాంధీ**
**రాహుల్, ఖర్గే సహా పలువురు ఎంపీల నిర్బంధం..**
**నడిరోడ్డుపై బైఠాయించిన ప్రియాంక గాంధీ**
**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 07**
**(వుదయం ప్రతినిధి ):**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష 'ఇండి' కూటమి దేశ రాజధానిలో చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో భారీ ఎత్తున అవకతవకలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, సీఈసీ వైదొలగాలనే ఏకైక డిమాండ్‌తో విపక్ష ఎంపీలు జంతర్‌మంతర్ ముట్టడికి యత్నించారు. అయితే, అనుమతి లేదంటూ వారిని అశోకా రోడ్డు వద్దే దిల్లీ పోలీసులు బలవంతంగా నిలువరించి అదుపులోకి తీసుకున్నారు. జంతర్‌మంతర్ బయలుదేరడానికి ముందు దిల్లీలోని సాగర్ రత్న హోటల్ వేదికగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ సీఈసీపై నేరుగా విరుచుకుపడ్డారు. ''జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని, ఆయన రాజీనామా సమర్పించేంత వరకు మా పోరాటం ఆగదు. ఈ దేశంలో అత్యంత పవిత్రమైన ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకే మేం పోరాడుతున్నాం. కేంద్ర ప్రభుత్వం మాపై ఎన్ని కేసులు పెట్టినా వెనకడుగు వేయం. నాపై వంద ఎఫ్ఐఆర్‌లు నమోదైనా సంతోషమే.. ఆ కేసులను గౌరవప్రదమైన పతకాలుగా భావిస్తాం. ఎన్నికల సంఘం పాల్పడుతున్న అరాచకాలను దేశవ్యాప్తంగా ప్రతి వీధికీ తీసుకెళ్తాం.'' అని రాహుల్ అన్నారు. హోటల్ నుంచి మూడు ప్రత్యేక బస్సుల్లో విపక్ష ఎంపీలు జంతర్‌మంతర్ వైపు బయలుదేరగా, అశోకా రోడ్డు వద్ద భారీగా మోహరించిన పోలీసులు, కేంద్ర బలగాలు బారికేడ్లతో ఆ కాన్వాయ్‌ను అడ్డగించాయి. రంగంలోకి దిగిన పోలీసులు రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీసులు నాపై దాడి చేశారు: ప్రియాంక గాంధీ ఆగ్రహం

పోలీసుల తీరుకు నిరసనగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా నడిరోడ్డుపై పడుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.''ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని కోరుతున్న పార్లమెంట్ సభ్యుల పట్ల వ్యవహరించే తీరు ఇదేనా? పోలీసులు నన్ను కిందపడేసి ఈడ్చుకెళ్లారు. నా చేతులు, శరీరమంతా రక్కేశారు. మహిళా ప్రజాప్రతినిధులని కూడా చూడకుండా దురుసుగా ప్రవర్తించారు. మేం ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదు'' అని ప్రియాంక ధ్వజమెత్తారు. సీఈసీ రాజీనామా కోరుతూ సాగిన ఈ ఆందోళనలతో దిల్లీ నడిబొడ్డున భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఎన్నికల సంఘం పారదర్శకతను కోల్పోయిందని, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని విపక్ష కూటమి నేతలు స్పష్టం చేశారు

## విద్యార్థుల ఆకలి తీర్చేందుకు సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం

**విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి**
**- ఎమ్మెల్యే నాగరాజు**
**హసన్‌పర్తి అక్టోబర్07**
**(వుదయం ప్రతినిధి):**



విద్యార్థుల ఆకలి తీర్చి వారు పాఠశాలలో ఏకాగ్రతతో చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సీఎం బ్రేక్‌ఫాస్ట్" కార్యక్రమం హసన్‌పర్తి మండలంలో బుధవారం ప్రారంభమైంది. హసన్‌పర్తి బాలికల ఉన్నత పాఠశాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

హసన్‌పర్తి మండలంలోని 52 పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించగా, సుమారు 4,500 మంది విద్యార్థులు ఈ. పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ సమయానికి పాఠశాలకు హాజరై పాఠశాల ప్రారంభానికి ముందే అల్పాహారం తీసుకుని చదువుపై పూర్తి శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటువారి ఆరోగ్యం విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారుని పాఠశాలల్లో అందిస్తున్న భోజన నాణ్యతను అధికారులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జెడ్పీ సీఈఓ శేషాద్రి, జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజు గౌడ్, మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమనవాణి, మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ.మహేందర్ అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## పోషణతోనే ఆరోగ్యవంతమైన సమాజం

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, అక్టోబర్ 07:**
**(వుదయం ప్రతినిధి):**

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్టార్ బ్లాంకెట్ హాల్ లో 9వ పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కుటుంబంలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సీడీపీఓ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు జహీర్, తాహెర్, అంజలి, వీరమ్మ, నాగమ్మ, కళావతి, జ్యోతి, ఝాన్సీ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**పోలీస్ ఉద్యోగాలపై కలెక్టర్, ఎస్పీ సూచన**
**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి**
**అక్టోబర్ 7 :**

నల్లగొండ పట్టణ కేంద్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఇస్తున్న ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని వారు పరిశీలించి అభ్యర్థులతో మాట్లాడారు.సుమారు 350 మంది నిరుద్యోగ యువతీ యువకులకు 45 రోజులపాటు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. రాత పరీక్షతోపాటు పోలీస్ ఉద్యోగ ఎంపిక ప్రక్రియలోని అన్ని దశలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు.ప్రతిరోజూ చదువుతోపాటు గత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తూ మాక్ టెస్టులు రాయాలని ఎస్పీ సూచించారు. మొబైల్ ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ ఉద్యోగ సాధనపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. శారీరక దృఢత్వం కోసం ప్రతి రోజూ పరుగు, వ్యాయామం చేయాలని సూచించారు.అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉచిత శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగం సాధించాలని యువతకు పిలుపునిచ్చారు.

## చిన్నారికి మంత్రి రూ.2 లక్షల సాయం



**మూగ, చెవిటి దంపతుల బిడ్డకు వైద్య చికిత్స కోసం ఆర్థిక చేయూత**
**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి**
**అక్టోబర్ 7 :**

హైదరాబాద్ కష్టాల్లో ఉన్న కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండగా నిలిచారు. మూగ, చెవిటి దంపతులకు జన్మించిన చిన్నారి వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పనిగిరి గ్రామ వాసులు జంపాల మహేష్‌కుమార్, రజిత దంపతులు ఇద్దరూ మూగ, చెవిటివారు. వారికి జన్మించిన బిడ్డ కూడా అదే సమస్యతో పుట్టింది. చిన్నారికి వైద్యం అందిస్తే మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు సూచించినప్పటికీ.. చికిత్సకు లక్షల్లో ఖర్చవుతుందని చెప్పడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న దంపతులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి స్పందించి.. చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల తక్షణ ఆర్థిక సాయం అందించారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించే విషయంలో వైద్యులతో స్వయంగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు.''బిడ్డ విషయంలో ఆందోళన చెందవద్దు. మెరుగైన వైద్యం అందించేందుకు నేను అండగా ఉంటా.. ఏ సహాయం కావాలన్నా చేస్తా'' అని మంత్రి వారికి భరోసా కల్పించారు

## ఆల్ఫోర్స్‌లో కోలాహలంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు




**హనుమకొండ, అక్టోబర్ 07**
**(వుదయం ప్రతినిధి) :**

ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడానికే కులమతాలకు అతీతంగా కళాశాలలో పండుగలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే పూలనే దేవతగా ఆరాధించే విశిష్ట సంస్కృతి ఒక్క తెలంగాణలోనే ఉందన్నారు. విద్యార్థులు పండుగలను, పరీక్షలను ఒకేలా స్వీకరిస్తూ, ఒత్తిడికి లోనుకాకుండా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## 5 సంవత్సరాల లోపు చిన్నారుల ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి ..కలెక్టర్

**పెద్దపల్లి, అక్టోబర్-07 (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు సులభతరం చేసేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో రెండు రోజులపాటు ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపా రు. అక్టోబర్ 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శిబిరం మొదటి రోజు బుధవారం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు, సంరక్షకులు శిబిరానికి హాజరై ఆధార్ నమోదు సేవలను వినియోగించుకున్నారు. 5 సంవత్సరాల లోపు చిన్నారుల ఆధార్ నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం అక్టోబర్ 8న కూడా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. రామగుండం పరిధిలోని అర్హులైన చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఆధార్ నమోదు చేయించాలని సూచించారు.చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, భవిష్యత్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా మరియు ఇతర అవసరాలకు ఆధార్ సంబంధిత సేవలు అందుబాటులో ఉండేలా ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కావున 5 సంవత్సరాల లోపు చిన్నారుల తల్లిదండ్రులు అక్టోబర్ 8న రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్పాహార వితరణ ప్రారంభం

**రూ. 7 వేల విలువైన100 స్టీల్ ప్లేట్లు విరాళంగా అందజేత**



**ధర్మపురి, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అల్పాహార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేర్నిక్స్ మైక్రోసిస్టమ్స్,శ్రీ సత్య సాయి అన్నపూర్ణ సేవా ట్రస్ట్ సంయుక్త సహకారంతో ఇంట రీమీడియట్ విద్యార్థులకు ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభు త్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కాసర్ల నరసింహ మూర్తి విద్యార్థుల వినియోగం నిమిత్తం సుమారు రూ. 7 వేల విలువ చేసే 100 స్టీల్ ప్లేట్లను విరాళం గా అందజేశారు. విద్యార్థుల కోసం ఉపాధ్యాయుడే స్వయంగా ముందు కొచ్చి సామాజిక స్పృహ చాటుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ రావుల శైలజ, ప్రభుత్వ ఉన్నత పాఠశా ల ప్రధానోపాధ్యాయులు మహేందర్, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)డి. శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్ ఆక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి):**



కరీంనగర్ జిల్లా కేంద్ర కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను బుధవారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ )డి. శ్రీనివాస్ రెడ్డి రాజ కీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ )డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్;బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిది మడుపు మోహన్, సి పి యం పార్టీ ప్రతినిధి మిలకూరి వాసుదేవారెడి , టీ డి పి పార్టీ ప్రతినిధి ఎరబెల్లి రవీందర్, ఎంఐఎం పార్టీ ప్రతినిది మజిత్ హుస్సేన్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలకు చెక్.. అప్రమత్తతే ఆయుధం!

-- మోసానికి గురైతే 'గోల్డెన్ అవర్'లో 1930కు ఫోన్ చేయాలి

-- సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు

--విద్యార్థులకు ఎస్పీ మహేష్ బి.గితే సూచన

**రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 07 (వుదయం ప్రతినిధి) :**



సైబర్ నేరాల బారిన పడకుండా ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించడమే రక్షణ మార్గమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. సోషల్ మీడియాను వినియోగించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ అవగాహనకార్యక్రమంలో భాగంగా అగ్రహారంలోని జేఎన్‌టీయూహెచ్ కళాశాలలో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సైబర్ టీమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎస్పీ హాజరై విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సైబర్ నేరాలపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కొత్త రూపాల్లో విస్తరిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా ఆధారిత నేరాలు పెరుగుతున్నాయన్నారు. మహిళలను లక్ష్యంగా చేసుకునే సైబర్ నేరగాళ్లు తొలుత సోషల్ మీడియాలో పరిచయం పెంచుకుని, నమ్మకం కలిగించిన తర్వాత వ్యక్తిగత వివరాలు, ఫొటోలు సేకరిస్తున్నారని చెప్పారు. అనంతరం వాటిని మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడుతూడబ్బులు డిమాండ్ చేస్తున్నారని హెచ్చరించారు. నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, ఫేక్ లింకులు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, గిఫ్ట్ ఆఫర్లు, లక్కీడ్రా పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యాశ, భయం, అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకుని సైబర్ నేర గాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే భయపడకుండా 'గోల్డెన్ అవర్'లో 1930కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. త్వరగా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసి తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు, లోన్‌యాప్‌లు, షేర్ మార్కెట్ మోసాలు, ఏపీకే ఫైల్స్, కొరియర్ మోసాలు, క్రెడిట్ కార్డులు, మ్యాట్రిమోనీ, లాటరీ, గిఫ్ట్, మల్టీలెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్ తదితర సైబర్ మోసాలపై సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జునైద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు సైబర్ భద్రతపై కుటుంబ సభ్యులు, స్నేహితులకు అవగాహన కల్పించాలని ఎస్పీ కోరారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వీరప్రసాద్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జునైద్, జేఎన్‌టీయూహెచ్ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధ్యాపకులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి మోటార్ల చోరీకి అడ్డుకట్ట...

**ఏంటీఎఫ్ సిబ్బందిని అభినందించిన జీఎం రాధాకృష్ణ..**



**మంచిర్యాల/మందమర్రి అక్టోబర్ 07(వుదయం ప్రతినిధి)**

సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఎస్అండ్‌పీసీ, ఎంటీఎఫ్ సిబ్బంది అప్రమత్తత అభినందనీయమని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. బుధవారం ఉదయం మంజునాథ ఫంక్షన్‌హాల్ ఎదురుగా ఉన్న సోలార్ ప్లాంట్ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యాన్‌ను ఎంటీఎఫ్ సిబ్బంది తనిఖీ చేయగా, అందులో సింగరేణికి చెందిన రెండు ఖరీదైన కరెంట్ మోటార్లు తరలిస్తున్నట్లు గుర్తించారు. వ్యాన్‌తో పాటు మోటార్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. సకాలంలో స్పందించి సంస్థ ఆస్తులను కాపాడిన సెక్యూరిటీ సిబ్బందిని జీఎం రాధాకృష్ణ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## హైవే బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణపై క్షేత్ర స్థాయిలో పరిశీలన...

**రైతులతో మాట్లాడి భూముల వివరాలపై ఆరా తీసిన అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్**

**జగిత్యాల అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**



వెల్గటూర్ మండలంలో హైవే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి చేపట్టనున్న భూసేకరణ ప్రక్రియపై అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ రెవెన్యూ డివిజనల్ అధికారి పి మధుసూదన్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టారు హైవే బ్రిడ్జి నిర్మాణం కోసం అవసరమైన భూములను అధికారులు పరిశీలించి భూసేకరణకు సంబంధించిన అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. ఆయా భూముల వివరాలు భూసేకరణ వల్ల కలిగే ప్రభావం రైతుల అభిప్రాయాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులు పేర్కొన్నారు. భూముల పరిశీలనలో భాగంగా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్న రికార్డులు భూములపరిస్థితిని పరిశీలించి హైవే బ్రిడ్జి నిర్మాణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు. ఈ పరిశీలనలో మండల రెవెన్యూ అధికారి శేఖర్ రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు.

## చిట్యాల భోరికి.. రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు — ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**



ఆదిలాబాద్ పట్టణానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిట్యాల భోరి గ్రామానికి మెరుగైన రహదారి, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం రహదారులు, వంతెనల నిర్మాణానికి సుమారు రూ.20 కోట్ల విలువైన ప్రతిపాదనలు సిద్ధంచేశామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.చిట్యాల భోరిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం విలేజ్ ఆర్గనైజేషన్ (వీఓ)భవననిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణానికి సమీపంలో ఉన్నప్పటికీ గ్రామానికి పూర్తిస్థాయిలో రహదారి, మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమన్నారు. గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి రూ.80 లక్షలు, కల్వర్టు నిర్మాణానికి సుమారు రూ.50 లక్షలు కేటాయించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ నిధులను వినియోగించుకుని గ్రామంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి చిట్యాల భోరిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పాయల్ శంకర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో మండలాధ్యక్షుడు దయాకర్, చిట్యాల భోరి సర్పంచ్ లక్ష్మి వసంత్ కార్తీక్ దత్తు, లోహార సర్పంచ్ వాసు, రఘుపతి, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

**ధ్రువీకరణ పత్రాల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్**

**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)7 అక్టోబర్ 2026**



నిర్మల్ జిల్లాలో 89 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో అంగన్వాడీ టీచర్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల వారీగా అందిన దరఖాస్తుల వివరాలు, అర్హతల పరిశీలన, ధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియలో అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుదారులు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలను పకడ్బందీగా పరిశీలించాలని, ఎలాంటి సందేహాలకు అవకాశం లేకుండా అవసరమైన స్థాయిల్లో పత్రాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆదేశించారు. భర్తీ ప్రక్రియకు సంబంధించిన సమాచారం, తదుపరి దశల వివరాలను దరఖాస్తుదారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిల్లో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హత పత్రాల పరిశీలనను పూర్తి చేయాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే, పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, భర్తీ చేయిస్తామని చెప్పే వ్యక్తులకు ఎలాంటి డబ్బులు చెల్లించవద్దని ఆయన సూచించారు. భర్తీ ప్రక్రియకు సంబంధించి అధికారిక సమాచారం మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, సీడీపీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి దిశగా.. మహిళా సంఘాలకు చేయూత - కలెక్టర్



**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**

మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ఎన్ఆర్ఎల్ఎం పథకం కింద మేకల పెంపకం చేపట్టేందుకు రాజర్షిషాగూడ గ్రామానికి చెందిన మహిళా సంఘాలకు రుణ సహాయం అందించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ గ్రామీణ మండలం రాజర్షిషాగూడకు చెందిన ఝాన్సీ లక్ష్మీ, అంజలి మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక సహాయ చెక్కులను కలెక్టర్ అందజేశారు. ఒక్కో సంఘంలో నలుగురు సభ్యుల చొప్పున గుర్తించి, ఒక్కో సంఘానికి రూ.లక్ష చొప్పున రుణ సాయం అందించినట్లు తెలిపారు. ఇందులో ఒక్కో సభ్యురాలికి రూ.25 వేల చొప్పున లభిస్తుందని వివరించారు. అందిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మేకల పెంపకాన్ని చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మేకలను సక్రమంగా పెంచుతూ వాటి ద్వారా ఆదాయాన్ని పెంచుకుని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని స్వయం ఉపాధి రంగంలో ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఓ రవీందర్ రాథోడ్, ఏపీఎం అనిల్, డీపీఎం శోభ, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):**



కామారెడ్డి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన ఈవీఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని ఈవీఎం గోదామును నెలవారీ తనిఖీలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పని తీరు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎం గోదాము వద్ద పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బందోబస్తు కొనసాగించాలని సూచించారు. గోదాము పరిసరాలను 24 గంటల పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందండి.ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

కాగజ్‌నగర్ మండలంలోని అరెగూడ గ్రామంలో ఈ రోజు వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో రైతు సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆయిల్ పామ్ సాగు చేస్తున్న 16 మంది రైతులను, కపాస్ క్రాంతి పథకం కింద అధిక సాంద్రత కలిగిన పత్తి సాగు చేస్తున్న ఐదుగురు రైతులను సన్మానించడం జరిగింది.అనంతరం ఆయిల్ పామ్ గెలల కొనుగోళ్లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి మరియు పత్తి కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు మళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. యాసంగిలో మొక్కజొన్న, జొన్న, పెసర, పుచ్చకాయలు, కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని, ఎల్‌నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.ధాన్యం, మొక్కజొన్న, పత్తి పండించే రైతులకు పూర్తి మద్దతు ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, తద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 1,750 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, ఈ సంవత్సరం మరో 1,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ అదనంగా సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న రైతులకు నాలుగో సంవత్సరం నుంచి ఎకరానికి లక్ష రూపాయలు, ఎనిమిదో సంవత్సరం నుంచి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకా శం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమంకర్ పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, జిల్లా వ్యవసాయ అధికారి డా. వెంకటి, ఏడీఏ మనోహర్, ఏఓ రామకృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్త డా. మధుబాబు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నదీమ్, సుప్రియ, ఎస్ఐ నరేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాముల వద్ద పటిష్ట భద్రత.. జిల్లా కలెక్టర్



**ఆసిఫాబాద్, (వుదయం ప్రతినిధి):**

జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాము వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలతో 24 గంటల పాటు నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత తెలిపారు. బుధవారం ఆమె ఈవీఎం గోదామును తనిఖీ చేసి సీల్స్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, భద్రతా రికార్డులను పరిశీలించారు. ఈవీఎం యంత్రాల భద్రత విషయంలో అన్ని చర్యలు పకడ్బందీగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గోదాము వద్ద ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్యాంలాల్, సిబ్బంది ముసావీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్, అక్టోబర్ 07 :**



జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట అగ్నిమాపక శాఖ అధికారి శంకర్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## అమ్మపల్లిలో భూముల రీసర్వేపై అవగాహన సదస్సు

- **మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ**

**మహబూబ్ నగర్**

జడ్చర్ల మండలం అమ్మపల్లి గ్రామంలో చేపట్టనున్న భూముల రీసర్వేపై నిర్వహించిన గ్రామసభ/అవగాహన సదస్సులో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ ఎస్ఎల్ఆర్, జడ్చర్ల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రీసర్వేలో ఆధునిక రోవర్ సర్వే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూములను ఖచ్చితంగా కొలవడంతో పాటు, భూముల హద్దులను నిర్ధారించడం జరుగుతుందని వివరించారు.రీసర్వే పూర్తయిన అనంతరం భూముల హద్దులను స్పష్టంగా గుర్తించి, సంబంధిత భూయజమానులకు ల్యాండ్ పార్సెల్ మ్యాప్స్ (LPMs) అందజేయడం జరుగుతుందని తెలిపారు. భూముల హద్దులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించి భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, సమగ్రంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రీసర్వే కార్యక్రమం సజావుగా, సమర్థవంతంగా పూర్తయ్యేందుకు గ్రామస్థులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## సైబర్ జాగృకత దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు





- **డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలపై అవగాహన తప్పనిసరి.**
- **యం.ఎన్.ఆర్. యూనివర్సిటీ విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: వుదయం**

అక్టోబర్ నెల మొదటి బుధవారం సైబర్ జాగృకత దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలపై యం.ఎన్.ఆర్. యూనివర్సిటీ-సంగారెడ్డి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్, ఐపీఎస్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB) డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సైబర్ జాగృకత దివస్ కార్యక్రమం ద్వారా సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు ఎవరూ అతీతులు కారని, ప్రజల అవసరాలు, అత్యాశ, భయాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు, పార్ట్‌టైమ్ జాబ్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, ఇంపర్సనేషన్ మోసాలు తదితర సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

**డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త:**

తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, OTP, PIN, CVV, పాస్‌వర్డ్‌లు, UPI PIN వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. బ్యాంకు అధికారులు, పోలీసుల పేరుతో ఫోన్ చేసే వ్యక్తులను నమ్మి వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలను వెల్లడించవద్దని తెలిపారు. డిజిటల్ చెల్లింపులు చేసే సమయంలో నగదు సరైన వ్యక్తి లేదా ఖాతాకే వెళ్తుందో నిర్ధారించుకున్న తర్వాతే చెల్లింపు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ షాపింగ్‌లో అప్రమత్తంగా: ఆన్‌లైన్‌లో భారీ డిస్కౌంట్లు, ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాల ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గుర్తుతెలియని వెబ్‌సైట్లు లేదా వ్యక్తులకు ముందస్తుగా నగదు చెల్లించకుండా, విశ్వసనీయమైన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు.పెట్టుబడి మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్, క్రిప్టోకరెన్సీ, షేర్ మార్కెట్ పేరుతో వచ్చే ప్రకటనలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. తొందరపెట్టి డబ్బులు పెట్టుబడి పెట్టించే వ్యక్తులు లేదా సంస్థల వివరాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.డిజిటల్ అరెస్ట్ మోసాలపై జాగ్రత్త: పోలీసులు, సీబీఐ, కస్టమ్స్, ఇతర ప్రభుత్వ అధికారుల పేరుతో ఫోన్ చేసి కేసులు, అరెస్టు లేదా చట్టపరమైన చర్యల పేరుతో భయపెట్టి డబ్బులు డిమాండ్ చేసే సమాచారాన్ని ఎస్పీ సూచించారు. ప్రభుత్వ సంస్థలు ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా విచారణ పేరుతో డబ్బులు డిమాండ్ చేయవని తెలిపారు.సైబర్ నేరాలపై పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు.పోస్ * థింక్ * వెరిఫై సైబర్ నేరరహిత తెలంగాణ వైపు అడుగులు. ఈ అవగాహన కార్యక్రమంలో సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, కృష్ణ చలం - వైస్ ఛాన్సలర్, ఎం.ఎన్.ఆర్. యూనివర్సిటీ, రాజేశ్వరన్ - రిజిస్ట్రార్, ఎం.ఎన్.ఆర్. యూనివర్సిటీ, గిరి ప్రసాద్ - డిప్యూటీ డైరెక్టర్, ఎన్.ఆర్. క్యాంపస్ తదితరులు ఉన్నారు.



## సిద్ధిపేట దశాబ్ది ఉత్సవాల 10K రన్‌ను విజయవంతం చేయండి

- **సిద్ధిపేట స్పోర్ట్స్ అసోసియేషన్ కన్వీనర్ పాల సాయిరాం**

**సిద్దిపేట, అక్టోబర్ 7 (వుదయం బ్యూరో)**

సిద్దిపేట జిల్లా ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 9న జరిగే తలపెట్టిన 10K రన్‌ను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిద్దిపేట స్పోర్ట్స్ అసోసియేషన్ కన్వీనర్ పాల సాయిరాం పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9న ఉదయం 6 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి ప్రారంభమయ్యే ఈ పరుగు మెదక్ రోడ్డు, వెంకటేశ్వర ఆలయం, కమాన్ రోడ్డు, నర్సాపూర్ చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్, హౌసింగ్ బోర్డు కాలనీ, కోమటిచెరువు చౌరస్తా మీదుగా తిరిగి డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకుంటుందని వివరించారు. ఈ ర్యాలీని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రారంభించనున్నారని తెలిపారు. పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని, రన్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ దశాబ్ది లోగోతో కూడిన టీషర్ట్‌తో పాటు డిజిటల్ సర్టిఫికెట్ అందజేస్తామని స్పష్టం చేశారు.సిద్దిపేట జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రత్యేక చొరవతో క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత లభించిందని సాయిరాం కొనియాడారు. జిల్లాలో అన్ని క్రీడా సౌకర్యాలను ఆధునీకరించి సిద్దిపేటను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దారని, ఇక్కడి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం హర్షణీయమన్నారు. ఈ 10K రన్‌లో యువత, మహిళలు, సీనియర్ సిటిజన్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధి రాజు, ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యుడు అక్బర్ నవాజ్, పిండి అరవింద్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు లాయక్, రవీందర్, రెడ్డి యాదగిరి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రజనీకాంత్ రెడ్డి, మైనార్టీ యూత్ అధ్యక్షుడు అజీజ్, పెర్క నాగరాజు, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ కోసం ప్రధానికి వెన్నుదన్నుగా నిలుద్దాం



- **ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి**

**నారాయణపేట అక్టోబర్ 7:**

వికసిత భారత్ 2047 వరకు ప్రధాని నరేంద్రమోడీ కి ప్రజలంతా వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి కోరారు.బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు ప్రధాని నరేంద్రమోడీ 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తి చేసుకున్న. సందర్భంగా వికసిత భారత్ సంకల్ప సభ లో భాగంగా పట్టణంలో భారీ కాగడాల ప్రదర్శన ర్యాలీ నిర్వహించా రు.అనంతరం ఎస్ ఆర్ గార్డెన్ లో డిజిటల్ తెరపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోడీ 13 ఏళ్లు గుజరాత్ సి ఎం గా 12 ఏళ్లు భారత ప్రధాని గా ప్రజాసేవలో ఉండడం గర్వకారణమని అన్నారు.12 ఏళ్లలో ప్రధాని నరేంద్రమోడీ భారత దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టారు అని అన్నారు.అన్ని రంగాల్లో అభివృద్ధి తో పాటు ప్రజాసంక్షేమం లో మచ్చలేని ప్రధానిగా నిలిచారన్నారు.దేశాన్ని 2047 నాటికి విశ్వ గురు స్థానంలో నిలబెట్టాలని పట్టుదలతో ఉన్నారని అన్నారు.అలాంటి ప్రధానికి దేశ ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కానీ ప్రతిపక్షాలకు అధికారం పగటి కలగా భావించి సర్ పేరుతో అసత్య ప్రచారం ఆందోళనలు చేస్తున్నాయని విమర్శించారు. వారి ఆరోపణల్లో విశ్వసనీయత లేదని అన్నారు.కాంగ్రెస్ కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు.రాష్ట్రంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,బి.కొండయ్య,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,బలరామ్రెడ్డి,తిరుపతి రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్,వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి,కౌన్సిలర్ల బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,జిల్లా,మండల పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 ఏళ్ల ప్రజాసేవకు 'సేవా జ్యోతి'

- **గద్వాలలో ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప సభ.. మోదీ సందేశం వీక్షించిన బీజేపీ శ్రేణులు**

**గద్వాల అక్టోబర్ 07 (వుదయం కరస్పాండెంట్ )**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని గద్వాలలో వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్ర ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో స్వర్ణకారుల ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యం సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర సెక్రటరీ ఓఎస్ రెడ్డి మాట్లాడుతూ.. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానం 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ప్రత్యేక ఘట్టమన్నారు. దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణ అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.గద్వాలలో 'సేవా జ్యోతి' ర్యాలీ fఅనంతరం జిల్లా యువ నాయకురాలు డీకే. స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో సేవా జ్యోతి యాత్ర నిర్వహించారు. స్వర్ణకారుల ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమైన యాత్ర గాంధీ చౌక్, వైఎస్సార్ చౌక్ మీదుగా మార్కెట్ రోడ్డు వరకు సాగింది. పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్ ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణం కోసం ప్రతి భారతీయుడు 'మేం చేసి తీరుతాం' అనే సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సేవా జ్యోతి చౌరస్తా'గా నామకరణం ప్రధాని మోదీ 25 ఏళ్ల నిరంతర దేశసేవకు గుర్తింపుగా యాత్ర సాగిన ప్రాంతానికి *'సేవా జ్యోతి చౌరస్తా'*గా నామకరణం చేసినట్లు స్నిగ్ధ రెడ్డి తెలిపారు. మోదీ సేవా ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌రావ్, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి అక్కల రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్లు కృష్ణవేణి, బండల పద్మావతి, బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్, పట్టణ అధ్యక్షురాలు జయశ్రీ నరసింహ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు సమత మధుగౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టన్న, ఓబీసీ మోర్చా నాయకుడు దేవాదాస్, కౌన్సిలర్లు కుమ్మరి శ్రీను, శాలన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సేవా ప్రస్థానానికి ప్రతీక సేవా జ్యోతి యాత్ర : బీజేపీ నేతలు




**నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**

వికసిత్ భారత్ సంకల్ప సభలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం సేవా జ్యోతి యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్ల వీరేందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ పోతుగంటి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు, జిల్లా ఇన్‌చార్జి కెవీఎల్ఎన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానం దేశ అభివృద్ధి, సుపరిపాలన, ప్రజా సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించడం, యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడం, ఆత్మనిర్భర్ భారత్ నుంచి వికసిత్ భారత్ లక్ష్యం వైపు దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే తమ సంకల్పమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, సేవా అభియాన్ కోకన్వీనర్ చంద్రకళ, సోలంకి శ్రీనివాస్, మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ద్వారా చేపడుతున్న నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి)**




పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ద్వారా చెపడుతున్న నూతన నిర్మాణ పనులు త్వరగ పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా జిల్లాలో చేపడుతున్న నిర్మాణ పనులు వాటి ప్రస్తుత పురోగతిపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నూతన వైద్య ఉపకేంద్రాల నిర్మాణ పనులు మంజూరు అయిన మొత్తం 30 పనులలలో ఎన్ని గ్రౌండ్ అయ్యాయి, పనులు ఎంతవరకు జరిగాయి అనే వివరాలు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండింగ్ అయిన పనుల్లో నిధులు సరిపోక కొంత పెండింగ్ లో ఉన్న పనులకు ఇంకా ఎన్ని డబ్బులు కావాలో సరైన నివేదిక సమర్పిస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, పనులు మాత్రం నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వి. బి. జి రాంజీ పథకం కింద జిల్లాలో మంజూరు అయిన వి. ఒ బిల్డింగ్, పాఠశాలల్లో మరుగుదొడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, ఆహార నిల్వ గోదాములు, కిచెన్ షెడ్ తదితర పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతుల పై సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరు అయిన బాలుర, బాలికల మరుగుదొడ్లు పనులు అక్టోబర్ 23 లోగ పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. ఇంకా ఎక్కడెక్కడ పాఠశాలల్లో మరుగుదొడ్లు అవసరం ఉన్నాయో నివేదిక సమర్పిస్తే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని విద్యా శాఖ అధికారిని సూచించారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ భవనాలు సైతం త్వరగా పూర్తి చేసి పంచాయతీ సెక్రటరికి అప్పగించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని ఎ.ఈ లను ఆదేశించారు. ఒక్కో గ్రామ పంచాయతీ వారీగా సమీక్ష నిర్వహించారు.

జిల్లాలో మంజూరు చేసిన అంగన్వాడి భవనాల నిర్మాణ పనులు సైతం సమీక్షించారు. ఇంకా పనులు ప్రారంభించని వాటి పై కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు వివరణ అడిగారు. నిర్మాణంలో ఉన్న భవనాలు త్వరగా పూర్తి చేసి అప్పగించాలని సూచించారు.

మంజూరు అయిన 166 వి.ఒ బిల్డింగ్ లకు గాను ఇప్పటి వరకు ఎన్ని గ్రౌండ్ అయ్యాయి, పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. భాస్కర్ నాయక్, డిఆర్డీఓ పి. డి రామ మహేశ్వర్ రెడ్డి, సి. పి. ఒ హరిక్షష్ణ, డి. పి. ఒ రఘునాథ్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## జగదేపూర్ సబ్‌స్టేషన్ వద్ద రైతుల నిరసన

**సిద్దిపేట/జగదేవపూర్, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి)**



పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందక ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు జగదేపూర్ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట రైతులు చేపట్టిన నిరసన ధర్నాకు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రంలో రైతాంగం తీవ్ర అన్యాయానికి గురవుతోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, కనీసం పంటలు పండించుకోవడానికి ఉచిత విద్యుత్‌ను కూడా సరిగ్గా అందించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ప్రస్తుతం రోజూ కేవలం 7 గంటల కరెంటు మాత్రమే వస్తుండటంతో పొట్టకొచ్చిన పంటలు ఎండిపోయి రైతులు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. ఐటీ, పరిశ్రమలకు బదులుగా ముందుగా వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలోని 30 లక్షల పంప్‌సెట్లకు గత కేసీఆర్ పాలన మాదిరిగానే 24 గంటల ఉచిత విద్యుత్‌ను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వంటిమామిడి నుండి సిద్దిపేట వరకు రాజీవ్ రహదారిపై వంటావార్పు కార్యక్రమాలతో రోడ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో రూ.91,000 కోట్లతో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేశారని, సబ్‌స్టేషన్ల సంఖ్యను పెంచడమే కాకుండా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 7,778 మెగావాట్ల నుండి 19,450 మెగావాట్లకు పెంచి తెలంగాణను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. కొత్తగూడెం (800 మెగావాట్లు), భద్రాద్రి (1,080 మెగావాట్లు), భూపాలపల్లి (600 మెగావాట్లు), యాదాద్రి (4,000 మెగావాట్లు) థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు 3,600 మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. కానీ నేటి కాంగ్రెస్ పాలనలో ఒక్క కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణం కూడా జరగక విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని విమర్శించారు. రైతుల కడుపు కొడితే ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పదమూడు రైస్‌మిల్లులు.. ఒకే కాంట్రాక్టరా?

- **యాలాల పీఏసీఎస్ వ్యవహారంలో అసలు లెక్క ఏంటి?**
- **రూ.54 లక్షల ప్రాజెక్టు.. తొలి విడత రూ.34.71 లక్షలు**

**వికారాబాద్ అక్టోబర్ 7 (వుదయం బ్యూరో)**



యాలాల పీఏసీఎస్ రైస్‌మిల్ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది. రైస్‌మిల్ మిషనరీ కొనుగోలు, చెల్లింపులు, చెక్కులు, కాంట్రాక్టు కేటాయింపులు, గోదాములు, పనుల పూర్తిస్థితిపై బీఆర్ఎస్ నేతలు పలు ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా పదమూడు రైస్‌మిల్లుల పనులను ఒకే కాంట్రాక్టర్‌కు నామినేషన్ పద్ధతిలో అప్పగించారన్న ఆరోపణ ఈ వ్యవహారంలో ప్రధాన అంశంగా మారింది. అయితే పదమూడు మిల్లుల పూర్తి జాబితా, ఒక్కో మిల్లుకు కేటాయించిన మొత్తం, కాంట్రాక్టర్ పేరు, మొత్తం చెల్లింపులు వంటి అంశాలు అధికారిక పత్రాలతో ఇంకా పూర్తిగా నిర్ధారణ కాలేదు.

రూ.54 లక్షల రైస్‌మిల్ ప్రాజెక్టు.. రూ.34.71 లక్షల తొలి విడత

యాలాల పీఏసీఎస్ రైస్‌మిల్ మిషనరీ కోసం మొత్తం రూ.54 లక్షల ఆర్థిక పరిమాణం ఉన్నట్లు విడుదల ఉత్తర్వులో నమోదైంది. అందులో తొలి విడతగా రూ.34.71 లక్షలు విడుదల చేసే ప్రక్రియ ఉంది. ఇందులో సుమారు రూ.31.24 లక్షలు బ్యాంకు రుణం, రూ.3.47 లక్షలు పీఏసీఎస్ వాటాగా చూపించారు. మొత్తం ప్రాజెక్టు మొత్తంలో సుమారు రూ.19.28 లక్షలు మిగులుతున్నాయి. ఈ మిగిలిన మొత్తానికి సంబంధించిన తదుపరి చెల్లింపులు జరిగాయా? జరిగితే ఎప్పుడు? ఎవరి బిల్లుల ఆధారంగా జరిగాయి? అన్నది తేలాల్సి ఉంది.

**చెక్కులు ఎన్ని? ఎవరి పేరుతో? ఎంత మొత్తానికి?**

యాలాల పీఏసీఎస్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు చెక్కులు, బిల్లులు, చెల్లింపులపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అయితే మొత్తం ఎన్ని చెక్కులు జారీ అయ్యాయి, ఒక్కో చెక్కు విలువ ఎంత, ఏ తేదీన జారీ చేశారు, ఎవరి పేరుతో జారీ చేశారు, బ్యాంకు ద్వారా ఎంత మొత్తం బదిలీ అయింది అనే పూర్తి వివరాలకు పీఏసీఎస్ చెక్కు రిజిస్టర్, బ్యాంకు ఖాతా వివరాలు అవసరం. అందుబాటులో ఉన్న రికార్డులతో మొత్తం చెక్కుల సంఖ్యను నిర్ధారించకుండా సంఖ్య చెప్పడం సరికాదు.

**మిషనరీ ఎక్కడ? బిల్లుల్లో ఉన్నదా.. మిల్లులో ఉందా?**

రైస్‌మిల్ మిషనరీ కొనుగోలులో అసలు పరీక్ష ఇదే. సరఫరా బిల్లు ఉన్నంత మాత్రాన పని పూర్తయినట్లు కాదు. రవాణా పత్రం, సరఫరా రసీదు, స్థాపన ధ్రువపత్రం, సాంకేతిక తనిఖీ నివేదిక, స్థిరాస్తి రిజిస్టర్, భౌతిక పరిశీలన నివేదిక కూడా ఉండాలి. మిషనరీ వాస్తవంగా యాలాల రైస్‌మిల్‌లో ఉందా? పనిచేస్తుందా? అన్నది అధికారులు భౌతికంగా పరిశీలిస్తేనే స్పష్టమవుతుంది.

**పదమూడు మిల్లులకు ఒకే కాంట్రాక్టు?**

బీఆర్ఎస్ ఆరోపణ ప్రకారం పదమూడు రైస్‌మిల్లుల పనులు ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించారని చెబుతున్నారు. అదే నిజమైతే పదమూడు మిల్లులు ఎక్కడెక్కడ ఉన్నాయి? ఒక్కో మిల్లుకు ఎంత అంచనా? మొత్తం కాంట్రాక్టు విలువ ఎంత? నామినేషన్ ఎందుకు? టెండర్ ఎందుకు జరగలేదు? పీఏసీఎస్ పాలకవర్గం ఏ తీర్మానం చేసింది? అన్న ప్రశ్నలకు సమాధానం రావాలి. దీనికి సంబంధించి టెండర్ పత్రాలు, నామినేషన్ ఉత్తర్వులు, పని ఉత్తర్వులు, ఒప్పంద పత్రాలు బయటకు రావాల్సి ఉంది.

**జిల్లాలో పీఏసీఎస్ రైస్‌మిల్లులు.. అధికారిక లెక్క ఎంత?**

హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారిక వివరాల ప్రకారం పీఏసీఎస్‌లను బహుళ సేవా కేంద్రాలుగా అభివృద్ధి చేసే కార్యక్రమంలో ఐదు రైస్‌మిల్లులు, 28 గోదాములు, మూడు శీతల గిడ్డంగులు, ఎనిమిది రైతు వ్యవసాయ విక్రయ కేంద్రాలు, ఎనిమిది నిల్వకార్యాలయ భవనాలకు ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొంది. అయితే ఈ 28 గోదాములు మొత్తం పథకానికి సంబంధించినవి. అవన్నీ యాలాల పీఏసీఎస్‌కు చెందినవని చెప్పడం తప్పు. యాలాల పీఏసీఎస్‌కు ప్రత్యేకంగా ఎన్ని గోదాములు ఉన్నాయో తెలుసుకోవాలంటే ఆస్తుల రిజిస్టర్, మంజూరు ఉత్తర్వులు, నిర్మాణ రికార్డులు పరిశీలించాలి.

యాలాలే కాదు.. జిల్లాలో మరికొన్ని పీఏసీఎస్ రైస్‌మిల్లులు

అధికారిక పర్యావరణ అనుమతి రికార్డుల్లో వికారాబాద్ జిల్లాకు సంబంధించి యాలాల, ధారూర్, కుల్కచర్ల, నవాంద్గి-బషీరాబాద్ పీఏసీఎస్ రైస్‌మిల్లుల వివరాలు కనిపిస్తున్నాయి. యాలాల మిల్ దౌలాపూర్‌లో సర్వే నంబర్ 39లో నమోదై ఉంది. డీసీసీబీ పథకంలో ఐదు రైస్‌మిల్లులు ఉన్నట్లు పేర్కొనడం, బహిరంగ పర్యావరణ రికార్డుల్లో నాలుగు మిల్లులను స్పష్టంగా గుర్తించగలగడం మధ్య ఉన్న తేడాను కూడా అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.అవినీతి ఎంత జరిగిందన్న ప్రశ్నకు ఇప్పుడే తుది లెక్క లేదు

యాలాల రైస్‌మిల్ ప్రాజెక్టులో రూ.54 లక్షలు మొత్తం ప్రాజెక్టు విలువగా ఉండటం, రూ.34.71 లక్షల తొలి విడత విడుదల ప్రక్రియ ఉండటం రికార్డులతో చెప్పగలిగే అంశాలు. కానీ ఈ మొత్తం మొత్తాన్నే అవినీతిగా పేర్కొనడానికి ఆధారం లేదు. వాస్తవ అవినీతి లేదా నష్టం తేలాలంటే మంజూరు మొత్తం, వాస్తవ కొనుగోలు విలువ, సరఫరా అయిన మిషనరీ, చెల్లించిన మొత్తం, భౌతికంగా ఉన్న ఆస్తి విలువ, మిగిలిన నిధులు అన్నింటినీ ఆడిట్ చేయాలి.

ప్రతి చెక్కు.. ప్రతి బిల్లు.. ప్రతి మిషనరీ లెక్క బయటకు రావాలి

ఈ వ్యవహారంలో అసలు నిజం తెలుసుకోవాలంటే పీఏసీఎస్ తీర్మాన పుస్తకం, టెండర్ లేదా నామినేషన్ పత్రాలు, పని ఉత్తర్వులు, కాంట్రాక్టు ఒప్పందం, సరఫరా బిల్లులు, చెక్కు రిజిస్టర్, బ్యాంకు ఖాతా లావాదేవీలు, మిషనరీ స్థాపన ధ్రువపత్రాలు, సాంకేతిక తనిఖీ నివేదికలు, భౌతిక పరిశీలన నివేదికలు ప్రజల ముందుకు రావాలి.పదమూడు మిల్లుల పూర్తి జాబితా బయటపెట్టాలి పదమూడు మిల్లుల ఆరోపణ నిజమైతే మిల్లు పేరు, గ్రామం, పీఏసీఎస్ పేరు, మంజూరు మొత్తం, కాంట్రాక్టర్, కేటాయింపు విధానం, పని విలువ, చెల్లించిన మొత్తం, చెక్కుల వివరాలు, పని పూర్తిస్థితి అన్నింటినీ ఒక్కొక్కటిగా అధికారులు వెల్లడించాలి.

మాటలు కాదు.. పత్రాలే తుది సాక్ష్యం

యాలాల పీఏసీఎస్ రైస్‌మిల్ వ్యవహారంలో రాజకీయ ఆరోపణలు ఒకవైపు.. అధికారిక రికార్డులు మరోవైపు ఉన్నాయి. రూ.54 లక్షల ప్రాజెక్టు, రూ.34.71 లక్షల తొలి విడత వంటి అంశాలు రికార్డులతో పరిశీలించవచ్చు. కానీ పదమూడు మిల్లులకు ఒకే కాంట్రాక్టు, చెక్కుల మొత్తం, వాస్తవ అవినీతి మొత్తం వంటి అంశాలపై తుది నిర్ణయానికి ఇంకా పూర్తి పత్రాలు అవసరం. యాలాల రైస్‌మిల్ వ్యవహారంలో అసలు కథ బయటపడాలంటే ఒక్కటే మార్గం——చెక్కు నుంచి కాంట్రాక్టు వరకు, బిల్లు నుంచి మిషనరీ వరకు, కాగితం నుంచి క్షేత్రస్థాయి పరిశీలన వరకు మొత్తం లెక్కను ప్రజల ముందుంచాలి.

# సర్పంచ్ లతో ఎమ్మెల్యే ఆత్మీయ ముచ్చట

**టీ కప్పుతో ఆత్మీయ పలకరింపు**
**సర్పంచ్ లతో కలిసిమెలిసి ఎమ్మెల్యే**



**రాయపర్తి అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):** మండల కేంద్రంలో కార్యకర్తలతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆత్మీయంగా గడిపారు.కార్యకర్తలతో కలిసి టీ తాగుతూ వారితో సరదాగా ముచ్చటించారు.

స్థానికంగా నెలకొన్న పరిస్థితులు, ప్రజల సమస్యలు, పార్టీ కార్యక్రమాలపై వారితో చర్చించారు. ఎమ్మెల్యే తమతో సాధారణ కార్యకర్తలా కలిసిమెలిసి మాట్లాడటంతో కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, గుగులోతు స్వప్న విజయ్ కుమార్ ,బ్లాక్ అధ్యక్షులు జాటోతూ హమ్య నాయక్,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కాంచనపల్లి వనజరాణి, రవి ,కార్యకర్తలు ఎమ్మెల్యేతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# పిల్లలకు బాలామృతం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కోడిగుడ్లు పాలు పంపిణీ



**గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజు.**

**ఖానాపురం, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):** మండలంలోని రాగంపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోని 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు బాలామృతం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కోడిగుడ్లను పాలను పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ శాలివాన సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎలగందుల రాజు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సంబంధించిన కోడిగుడ్లు పాలు క్రమం తప్పకుండా అందించాలని అంగన్వాడీ టీచర్కు ఆయాకు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పట్టభద్రులను ఓటరుగా నమోదు చెయ్యాలి

**ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు కోసం క్లస్టర్ ఇన్చార్జిల నియామకం.**
**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి.**



**ఖానాపురం, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):** మండలంలోని 21 గ్రామపంచాయతీలో పరిధిలోని ప్రతి ఒక్క పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య నూతన క్లస్టర్ ఇన్చార్జిలకు తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు కోసం మండలంలోని మూడు క్లస్టర్లు ఖానాపురం, బుధరావుపేట, అశోక్ నగర్ క్లస్టర్లుగా విభజించి ముగ్గురు ముఖ్య నాయకులను నియమించినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తెలిపారు. ఖానాపురం క్లస్టర్ కు ఆబోతు అశోక్, దాసరి రమేష్, బుధరావుపేట క్లస్టర్ కు ఎస్కే మస్తాన్,కోరే రాము, అశోక్ నగర్ క్లస్టర్ కు రామసాయం ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తిలోక్ నాయుడు పుట్టినరోజు వేడుకలు



**హనుమకొండ సిటీ, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి) :** స్థానిక మల్లికాంబ మనోవికాస కేంద్రంలో తిలోక్ నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం ఎంతో ఘనంగా, వేడుకగా జరిగాయి. సహస్ర రాములు కుమారుడైన తిలోక్ నాయుడు పుట్టిన రోజును పురస్కరించుకుని కుటుంబ సభ్యులు ఈ మానవతా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కేంద్రంలోని విద్యార్థులకు, ఆశ్రిత పిల్లలకు పండ్లు, తీపి పదార్థాలు (స్వీట్లు) పంపిణీ చేయడంతో పాటు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పౌష్టికాహారాన్ని వడ్డించి తిలోక్ నాయుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో సత్యనారాయణ తాత, అమ్మమ్మ ధనలక్ష్మి, ప్రభాకర్లతో పాటు కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొని చిన్నారి తిలోక్ నాయుడు దీర్ఘాయుష్షుతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. చిన్నారి పుట్టినరోజు నాడు ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆశ్రమ ప్రతినిధులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా ఇంద్రసేనారెడ్డి



**హనుమకొండ టౌన్, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి) :** హనుమకొండ జిల్లా భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) జిల్లా అధికార ప్రతినిధిగా నరహరి ఇంద్రసేనారెడ్డిని నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, బీజేపీ పార్టీ ని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న ఇంద్రసేనారెడ్డికి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, విధానాలను

ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇంద్రసేనారెడ్డికి కొత్త బాధ్యతలు అప్పగించడంపై బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు, సంస్థాగతంగా బీజేవైఎంను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# రోళ్లకల్ లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు శివాలయ ప్రాంగణం సిద్ధం




**పర్వతగిరి, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి ):** పర్వతగిరి మండలంలోని రోలకల్ గ్రామపంచాయతీ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ సర్పంచ్ దేవి మంగ్య నాయక్ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా రోలకల్ గ్రామంలోని శివాలయం గుడి ప్రాంగణాన్ని గ్రామ సర్పంచ్ దేవి మంగ్య నాయక్ ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమలో దగ్గర వుండి చేపట్టారు.
బతుకమ్మ ఉత్సవాలు జరిగే శివాలయ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, మట్టి తదితరాలను డోజర్ సహాయంతో తొలగించి ప్రాంగణాన్ని నీట్‌గా శుభ్రం చేయించారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. సద్దుల బతుకమ్మను ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు గ్రామ ప్రజలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని, పండుగ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె కోరారు. గ్రామంలో పండుగ ఏర్పాట్లపై స్థానికులు సర్పంచ్ దేవి మంగ నాయక్‌ను అభినందించారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**క్రీడలతో శారీరక, మానసిక వికాసం..**
**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**



**వర్ధన్నపేట అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మున్సిపల్ పట్టణంలోని 6వ డివిజన్ డీసీ తండా సమీపంలో సేవాలాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. 6వ డివిజన్ కంటెస్టెడ్ అభ్యర్థి భూక్యా రామన్న అధ్యక్షతన ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. యువకులు క్రికెట్‌లో తమ ప్రతిభను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన సౌకర్యాలతో కూడిన మైదానం పట్టణంలో లేకపోవడం సమస్యగా ఉందన్నారు.ప్రభుత్వం స్పందించి పట్టణంలోని ప్రభుత్వ స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరారు. క్రీడల్లో రాణించి యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. టోర్నమెంట్‌లో విజేతకు రూ.30 వేల నగదు బహుమతి, ద్వితీయ బహుమతిగా రూ.15 వేల నగదు బహుమతి అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, మున్సిపల్ కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు, సిలివేరు కుమారస్వామి యాదవ్, తిరుపతి సురేష్, తుమ్మల అరుణశ్రీధర్, బానోత్ జ్యోతినవీన్, చిలువేరు రమరాజశేఖర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్లు గుజ్జ గోపాల్‌రావు, గుజ్జ సంపత్‌రెడ్డి, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# పట్టణంలో క్రికెట్ పోటీలను ప్రారంభం

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**
**యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలి.**
**క్రీడలు మానసిక వికాసానికి, శారీరకంగా దృడంగా ఎంతో దోహద పడుతాయి.**



**వర్ధన్నపేట , అక్టోబర్ 7 ( వుదయం ప్రతినిధి ):** వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 6వ డివిజన్( డిసి. తండా) దగ్గర (వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి) సమీపంలో సేవాలాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6వ డివిజన్ కంటెస్టెడ్ అభ్యర్థి భూక్యా రామన్న అధ్యక్షతన క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని, క్రీడలు మానసిక వికాసానికి, శారీరకంగా దృడంగా ఉండటానికి ఎంతో దోహద పడుతాయాన్నారు. యువకులు క్రికెట్లో తమ ప్రతిభను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన సౌకర్యాలతో కూడిన మైదానం అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టణంలోని ప్రభుత్వ స్థలంలో క్రీడా మైదానం నిర్మిస్తే యువతలో క్రికెట్ పై మరింత ఆసక్తి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. యువత క్రీడల్లో రాణించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ., రానున్న పట్టభద్రుల ఎన్నికలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువకులు ఓటర్లుగా నమోదు చేసుకొని పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించలన్నారు... అసోసియేషన్ వారు క్రికెట్ లో గెలిచిన వారికి మొదటి బహుమతి 30,000 లు, ద్వితీయ బహుమతి 15000 లుగా నిర్ణయించారు..ఈ కార్యక్రమంలో రమేష్ వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణతో పాటు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్స్ గుజ్జ వీర రాఘవ రావు, సిలివేరు కుమారస్వామి యాదవ్, తిరుపతి సురేష్,తుమ్మల అరుణశ్రీధర్ బానోత్ జ్యోతినవీన్, చిలువేరు రమరాజ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్ లు గుజ్జ గోపాల్ రావు, గుజ్జ సంపత్ రెడ్డి జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, నాయకులు పూజారి రఘు,మిద్దెపాక రవీందర్, జన్ను రాములు,అంగోతు బిక్షపతి బానోత్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ . అజీమ్,మాజీ దేవస్థానం చైర్మన్ ఎరుకొండ వేణు గోపాల్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, పొనుగోటి చందర్ రావు,తోటకూరి శ్రీధర్, వసంత్ నాయక్,భూక్యా రామన్న నాయక్, బానోత్ రమేష్, సపావత్ వెంకన్న, డివిజన్ అధ్యక్షులు కొండేటి సుధాకర్, కొండేటి సంపత్, బక్కతట్ల శ్రీను,గుడ్ల సుభాష్,మారపెల్లి వంశీ, మరుపట్ల వేణు,బాల్లే రమేష్,నక్క రాజు, తరగల విష్ణు, తరగల కిషోర్,శ్రీనాద్, మేరుగు రాజేష్, కొబడేటి నాని, కంజర్ల రాజు, తోట రవి, మేకల శ్రీను,

# వర్ధన్నపేట పట్టణంలో పలు భాధితులకు పరమర్శలు



**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**వర్ధన్నపేట , అక్టోబర్ 7 ( వుదయం ప్రతినిధి ):** వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బుధవారం 2వ డివిజన్ కు చెందిన ముంజ సదానందం (హోటల్ సదానందం ) ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో శస్త్ర చికిత్స చేసుకొని తిరిగి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి సదానందంను పరామర్శించి, దైర్యంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.. అనంతరం 7వ డివిజన్ లో BRS పార్టీకి చెందిన సోషల్ మీడియా వారియర్ మోటపోతుల మనోహర్ ఇటీవల గుండె సంబంధిత చికిత్స చేసుకొని ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మనోహర్ ను పరామర్శించి దైర్యంగా ఉండాలని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ గుజ్జ వీర రాఘవ రావు, సిలివేరు కుమారస్వామి యాదవ్, తిరుపతి సురేష్, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,మాజీ మార్కెట్ చైర్మన్ లు గుజ్జ సంపత్ రెడ్డి,గుజ్జ గోపాల్ రావు, జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, నాయకులు పూజారి రఘు, తోటకూరి శ్రీధర్, బానోత్ నవీన్, తుమ్మల శ్రీధర్,బానోత్ రమేష్, సపావత్ వెంకన్న, భూక్యా గోరా, తరగల విష్ణు, కిషోర్, నీరటి ఎల్లయ్య పాల్గొన్నారు.

# అత్యవసరంగా కాలేయ మార్పిడి అవసరం

**రూ.30 లక్షల ఆర్థిక సాయం కోసం కుటుంబం వేడుకోలు.**




**పర్వతగిరి , అక్టోబర్ 7 ( వుదయం ప్రతినిధి ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలానికి చెందిన పుల్లూరి దిలీప్ కుమార్ (36) తీవ్ర స్థాయి కాలేయ వ్యాధితో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. వైద్యులు అత్యవసరంగా కాలేయ మార్పిడి (లివర్ ట్రాన్స్‌ప్లాంట్) చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. చికిత్స, ఆసుపత్రి ఖర్చులు, శస్త్రచికిత్స అనంతర వైద్య సేవలకు కలిపి సుమారు రూ.30 లక్షలు ఖర్చవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. దిలీప్ కుమార్ కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉంటూ భార్య, ఇద్దరు చిన్నారులైన కుమారుల పోషణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

ప్రస్తుతం ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఇప్పటివరకు ఆయన చికిత్స కోసం కుటుంబ సభ్యులు తమ వద్ద ఉన్న పొదుపు మొత్తాన్ని ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇద్దరు చిన్నారులు పాఠశాలకు వెళ్తుండగా, తండ్రి త్వరగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని ఆశగా ఎదురుచూస్తున్నారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దిలీప్ కుమార్ ప్రాణాలను కాపాడేందుకు అత్యవసరంగా లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సి ఉండటంతో దాతలు, సేవా సంస్థలు, ప్రజలు తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. దిలీప్ కుమార్ చికిత్సకు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి ఓ కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు.

# డాక్టర్. పల్లెపాడు దామోదర్ గ్రాండ్ నియామకం

**'రైల్ యాత్రీ వెల్ఫేర్ సొసైటీ' జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు**



**హనుమకొండ, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి) :** భారత, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాల గుర్తింపు పొందిన 'రైల్ యాత్రీ వెల్ఫేర్ సొసైటీ' జాతీయ కార్యదర్శిగా హన్మకొండకు చెందిన డాక్టర్. పల్లెపాడు దామోదర్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు భూప్ సింగ్ పాల్ అక్టోబర్ 5న అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ పదవిలో ఆయన ఆగస్టు 1, 2029 వరకు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్. దామోదర్ మాట్లాడుతూ.. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 623 రైల్వే స్టేషన్ల ద్వారా రోజూ ప్రయాణించే దాదాపు 20 లక్షల మంది ప్రయాణికుల హక్కుల రక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రయాణికులలో అవగాహన పెంచుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలపడమే కాకుండా, తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు భూప్ సింగ్ పాల్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్. దామోదర్ నియామకం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## వైన్స్ షాపుల యజమానులు ఆటోల ద్వారా

# బెల్ట్ షాపులకు మద్యం పంపిణీ..

**గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.**
**మండల వ్యాప్తంగా 195 నుండి 238 వరకు ఉండే అవకాశం.**
**వైన్స్ షాపు యజమానులు బెల్టు షాపులకు క్వాటర్కు 20, ఆఫ్ కు 40, ఫులుకు 80, బీర్లకు 20 అదనంగా వసూలు.**
**వైన్స్ షాపు యజమానులకు కలెక్షన్ ఫుల్ మద్యం తాగేవారికి జేబులు చిల్లు.**
**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ.**
**మండల ప్రజల ఆరోపణ.**



**ఖానాపురం, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):** వైన్స్ షాప్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి గ్రామాల్లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ వైన్స్ షాప్ యజమానులు ఆటో ద్వారా ప్రతి గ్రామానికి సంబంధిత బ్రాండ్లతో కూడిన మద్యం బాటిలను ఎంఆర్పి ధర కంటే అధిక ధరలకు బెల్ట్ షాపులకు వివిధ రకాల మద్యం బాటిలను పంపిస్తూ షాపు యజమానులు జేబులు నింపుకొంటూ అధిక రేట్లకు మద్యం బాటిలను కొనుక్కొని తాగే ప్రజలు జేబులు ఖాళీ చేసుకుంటున్నాట్లు మండల వ్యాప్తంగా పలువురు మద్యం సేవించే వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాపులను నిర్మూలించే ఎక్సైజ్ శాఖ అధికారులు, వైన్స్ షాపు యజమానులు గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ గల్లికో బెల్ట్ షాపు ఏర్పాటు చేసుకునే విధంగా వైన్స్ షాప్ యజమానులు ప్రోత్సహిస్తుంటే బెల్ట్ షాపులను నిర్మూలించే ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసిన తెలియనట్టు చూసి చూడనట్లు వ్యవహరించడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి అని మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాప్ యజమానులతో ఎక్సైజ్ శాఖ అధికారులు కుమ్మక్కైనట్లు పలు గ్రామాలలో ప్రజలు గుసగుసలాడుతున్నారు. మండలం వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీల పరిధిలోని లెక్కలేనన్ని బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. ప్రతిరోజు మండల కేంద్రంలో ఉన్న వైన్స్ షాప్ నుండి మరియు అశోక్ నగర్ గ్రామంలో ఉన్న వైన్స్ షాపునుండి ప్రతిరోజు మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న బెల్ట్ షాపులకు ఆటోల ద్వారా వైన్స్ షాపు యజమానులు క్వాటర్కు 20 రూపాయలు, ఆఫ్ కు 40 రూపాయలు, ఫులుకు 80 రూపాయలు బీర్లకు 20 రూపాయల చొప్పున ఎంఆర్పి ధర కంటే అధికంగా వేసి ఆయా గ్రామాల బెల్ట్ షాపులకు ఆటోల ద్వారా వివిధ రకాల మద్యం బాటిల్లను పంపిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపు వద్ద మద్యం సేవించే వ్యక్తులు మద్యం బాటిల్ ను కొనుక్కుందామని వెళ్తే వైన్స్ షాపు వారు అదనంగా ₹20 గా బెల్ట్ షాప్ వారు మరో 20 నుంచి 30 రూపాయలు అదనంగా తీసుకొని మద్యం బాటిల్ ను విక్రమ్ చేస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులుగాని, వైన్స్ షాపు యజమానులు ప్రజలను తాగుబోతులుగా చేస్తూ జేబులు ఖాళీ చేస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని బెల్టు షాపులలో ఎంఆర్పి ధర కంటే ఎక్కువ అమ్మకుండా చూడవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరుగుతున్నాయని ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులో పద్యంను ఎంఆర్పి కంటే ఒక రూపాయి ఎక్కువ అమ్మకుండా చర్యలు తీసుకోవాలని లేని యెడల గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను నిర్మూలించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయమే నర్సంపేట డివిజన్ ఎక్సైజ్ సీఐ జయశ్రీని వివరణ కోరగా గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండడమే మొదటి తప్పు, వైన్స్ షాపు యజమాలు ఆటోల ద్వారా మద్యం బాటిల్లను సప్లై చేయడం రెండవ తప్పు ఇలాంటి సంఘటనలు నా దృష్టికి రాలేదని తెలుపుతూ, నేను ఈ మధ్యనే కొత్తగా ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు చేపట్టానని తెలుపుతూ, డివిజన్లోని ఆరు మండలాల్లోని గ్రామాలలో గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలుపుతూ, ఆటోల ద్వారా బెల్ట్ షాపులకు మద్యం బాటిల్లను సప్లై చేస్తే అట్టి వైన్ షాప్ లైసెన్స్ హోల్డర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని నూతన ఎక్సైజ్ సీఐ తెలిపారు.

# ప్రపంచంలో మొట్టమొదటిగా మన దేశంలో 5000 సం.ల కిందట ప్రత్తి పండించిన దేశం

**నాణ్యమైన పత్తి సాగుపై దృష్టి సారించాలి..**
**రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రియ పద్ధతులు పాటించాలి.**
**ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ పీయూ మేనేజర్**



**వర్ధన్నపేట అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):** నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేసేందుకు రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ రసాయనాల వినియోగాన్ని తగ్గించాలని ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ పర్వతగిరి పీయూమేనేజర్ గటిక మృదుల సూచించారు.ప్రపంచ పత్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో WWF-BCI ప్రాజెక్టులో భాగంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులతో కార్యక్రమం నిర్వహిస్తూ ప్రపంచ ప్రత్తి దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 7న జరుపుకుంటారని తెలిపారు. ప్రపంచంలో మొట్టమొదటిగా మన భారత దేశంలో 5000 సంవత్సరముల కిందట ప్రత్తి పండించినారని ప్రాచీన దేశస్తులు తెలియజేశారని తెలిపారు ఈ సందర్భంగా మృదుల మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పత్తి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. వస్త్ర పరిశ్రమలో పత్తి కీలకమైన ముడిసరుకుగా ఉండటంతో పాటు వైద్య సామగ్రి, నూనెలు, పశుగ్రాసం తదితర రంగాల్లోనూ పత్తి ఉత్పత్తులకు ప్రాధాన్యం ఉందన్నారు. పత్తి ఉత్పత్తిలో రైతులు పోషిస్తున్న కీలక పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు.పత్తి సాగులో రసాయనాల వినియోగాన్ని తగ్గించి సస్యరక్షణ చర్యల్లో భాగంగా సేంద్రియ పద్ధతులను అవలంబించాలని సూచించారు. వర్మీకంపోస్టు, సిటీ కంపోస్టు, జీవ సంబంధిత కషాయాలను వినియోగించడం ద్వారా నాణ్యమైన పత్తి ఉత్పత్తితో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చన్నారు. జీవ వైవిధ్యాన్ని పెంపొందిస్తూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన నేలను అందించాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు.పత్తిని ఏరే సమయంలో చెత్త, చెదారం, తల వెంట్రుకలు తదితరాలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పత్తి రవాణా, నిల్వ సమయంలోనూ నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు స్కైలాబ్, బాబు, వెంకన్న, బద్రునాయక్,సుజాత,మౌనిక,మమత, సరస్వతి తదితరులతో పాటు రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు

# నీటిని అందించడమే ఎమ్మెల్యే దొంతి లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యడ్ల.**



**ఖానాపురం, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):** పాకాల సరస్సు తుంగబంధం చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీరు సమృద్ధిగా వెళ్లే విధంగా కాలువలో పేరుకుపోయిన పూడిక మట్టి గుర్రం డెక్కకు నాచు చెత్తా చెదారాన్ని జెసిబి సహాయంతో శుభ్రం చేయిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యడ్ల జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం పాకాల సరస్సు రెండు కాలువల కింద రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోకుండా కాపాడేందుకు చివరి ఆయకట్టు వరకు రైతులకు సమృద్ధిగా నీరు అందించి రైతుల పంట పొలాలను కాపాడాలనె ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆదేశాల అనుసారం బుధవారం కాలువను శుభ్రం చేసే పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని తుంగబంధం కాలువ బంధం మత్తడి దగ్గర నుండి రాగంపేట, కొత్తూరు, రంగాపురం శివారు వరకు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం శుభ్రం చేసి రైతుల పంట పొలాలను కాపాడే విధంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మండవ ప్రసాదరావు, వార్డు సభ్యులు శాఖమూరి ముఖేష్ చౌదరి, చలిగంటి మల్లికార్జున్, వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**తిరుమలాపూర్ గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల గుడ్ బై**



**చిట్యాల, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి):** చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆ పార్టీలకు గుడ్ బై చెప్పారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపగాని స్వామి, నాయకులు కంచర్ల శ్రీనివాస్, గోలకొండ విజేందర్, బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత ఉపాధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపగాని శివరాములు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు ఎలగొండ శంకర్, చెన్నమల్ల మొగిలి, బీసీ సెల్ నాయకులు ఆరెల్లి సంతోష్, అనుముల రవి, గజ్జి నరేష్, గోనె కొమురయ్య తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారా అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దబ్బెట అనిల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గజ్జి రవి, సర్పంచ్ జన్నే సురేష్, వార్డు సభ్యుడు కంచు బిక్షపతి, యూత్ అధ్యక్షుడు కంచర్ల రాంబాబు, మురహరి బాను చందర్, చేన్న నిశాంత్, బాలుగ నీలేష్, గోపగాని వెంకటేశ్వర్లు, గోపగాని శివ, నీరటి నారాయణ, నాగిరెడ్డి శంకర్, గోనె కొమురయ్య, గోలకొండ పైడయ్య, జన్నే ఓదెలు, కోర్రీ అశోక్లు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## తేలికపాటి వ్యాయామాలతోనే.. ఫిట్‌గా, చురుగ్గా..!



ఈ రోజుల్లో చాలామంది ఎక్కువ సమయాన్ని ఆఫీస్ పనులకే కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో గంటల తరబడి కుర్చీకే అంకితమవుతున్నారు. కనీసం వ్యాయామం చేసే సమయం కూడా దొరకట్లేదు చాలామందికి. దీనివల్ల శారీరక శ్రమ లోపిస్తుంది. లేనిపోని అనారోగ్యాలూ చుట్టుముడతాయి. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే 'జోన్ జీరో ఎక్సర్‌సైజ్'ను అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు. జిమ్‌లో చెమటోడ్చకుండా, శరీరంపై ఒత్తిడి పడకుండా చేసే చిన్న చిన్న వ్యాయామాలివి. గుండె కొట్టుకునే వేగాన్ని క్రమబద్ధీకరిస్తూ, ఆయాసం లేకుండా సరదాగా ఈ వర్కవుట్లు చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. జోన్ జీరో వ్యాయామం అనేది అతి తక్కువ శ్రమ, తీవ్రతతో కూడిన వ్యాయామం. ఇది గుండె కొట్టుకునే వేగాన్ని అదుపులో ఉంచుతుంది. అందుకే వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యాలున్న వారు, కీళ్ల నొప్పులు వేధించే వారు, ఏవైనా ఆరోగ్య సమస్యల నుంచి అప్పుడప్పుడే కోలుకున్న వారు, పని పని అంటూ నిరంతరం కుర్చీకే అతుక్కుపోయే వారు.. ఈ జోన్ జీరో వ్యాయామాలతో మంచి ఫలితాల్ని పొందచ్చంటున్నారు. తద్వారా శరీరంపై ఒత్తిడి పడకుండానే ఫిట్‌గా, చురుగ్గా మారే అవకాశాలు ఎక్కువంటున్నారు. నెమ్మదిగా నడవడం, వీలైనప్పుడు నిలబడి ఉండడం, తేలికపాటి స్ట్రెచింగ్, ట్విస్టింగ్ వ్యాయామాలు; రోజువారీ ఇంటి పనులు, భోజనం తర్వాత నడక.. వంటివన్నీ జోన్ జీరో వ్యాయామాల కిందకే వస్తాయంటున్నారు. జోన్ జీరో వ్యాయామాల్లో భాగంగా శరీరంపై ఒత్తిడి పడకపోయినా, చెమటోడ్చకపోయినా.. చక్కటి ఫిట్‌నెస్ సొంతమవుతుందంటున్నారు నిపుణులు. వీటిని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల ఇటు శారీరకంగా, అటు మానసికంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు.

దీర్ఘకాలం పాటు ఈ వ్యాయామాల్ని సాధన చేయడం వల్ల శరీరంలోని అదనపు క్యాలరీలు కరిగి బరువు తగ్గచ్చు. భోజనం తర్వాత పది నిమిషాలు నడవడం వల్ల గ్లూకోజ్ స్థాయులు పెరగకుండా జాగ్రత్తపడచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల దీర్ఘకాలంలో మధుమేహ ముప్పు తప్పుతుందంటున్నారు నిపుణులు. బిజీ లైఫ్‌స్టైల్ వల్ల ఒత్తిడి, చిరాకు సహజం. వీటిని దూరం చేసుకొని మానసిక ప్రశాంతతను చేకూర్చడంలోనూ జోన్ జీరో వ్యాయామాలు సహకరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువసేపు కదలకుండా అలాగే కూర్చోవడం వల్ల కీళ్లు, కండరాలు పట్టేస్తుంటాయి. అదే కాసేపు అటూ ఇటూ తిరగడం, చిన్న చిన్న పనులు చేసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగై ఆయా సమస్యల నుంచి విముక్తి పొందచ్చు. జోన్ జీరో వ్యాయామాలు ఆకలిని పెంచే అవకాశం కూడా ఉన్నందువల్ల.. బద్ధకాన్ని వీడి ఈ సింపుల్ వ్యాయామాలు చేస్తే మంచి ఫలితం ఉంటుంది అంటున్నారు నిపుణులు. శరీరంపై ఒత్తిడి పడని ఈ వ్యాయామాల వల్ల గాయాలయ్యే ప్రమాదం కూడా తక్కువే అంటున్నారు నిపుణులు. కాబట్టి నిర్భయంగా వీటిని సాధన చేస్తూ ఫిట్‌నెస్‌ను సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు. జోన్ జీరో ఎక్సర్‌సైజెస్‌ని ఎలా, ఎప్పుడు మొదలుపెట్టాలన్న సందిగ్ధత కొంతమందిలో ఉంటుంది. అయితే వీటికోసం ప్రత్యేక సమయమంటూ ఏదీ ఉండదని, రోజువారీ పనుల్లోనే వీటిని భాగం చేసుకోవడం వల్ల ఆశించిన ఫలితాలు పొందచ్చంటున్నారు నిపుణులు. ఉదాహరణకు.. కాఫీ/టీ బ్రేక్ సమయాల్లో స్విఫ్ట్, బెండింగ్ వంటి చిన్నపాటి వ్యాయామాలు చేయడం, దగ్గరి ప్రదేశాలకు నడుస్తూనే వెళ్లి రావడం.. ఇలాంటివి అలవాటు చేసుకోవాలి. ఇవి దీర్ఘకాలంలో శారీరక ఫిట్‌నెస్‌ను, మానసిక ప్రశాంతతను, తక్షణ శక్తిని అందిస్తాయి. ఫలితంగా చురుగ్గా, హ్యాపీగా ఉండచ్చు అంటున్నారు. అయితే సులువుగా చేసే ఈ జోన్ జీరో వ్యాయామాలు ప్రత్యేక ఫిట్‌నెస్ అవసరాలున్న వారికి సరిపడక పోవచ్చంటున్నారు నిపుణులు. కాబట్టి వారి వ్యక్తిగత అవసరాలు, ఫిట్‌నెస్ లక్ష్యాల్ని బట్టి నిపుణుల సలహా మేరకు కార్డియో, స్ట్రెంత్ ట్రైనింగ్.. వంటివి సాధన చేయాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు సొంతం చేసుకోవచ్చు.

వ్యాయామం, పరుగు, కఠినమైన శారీరక శ్రమ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ణాలుగా ఉంటాయి. సాధారణంగా క్రమం తప్పకుండా చేసే వ్యాయామం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీర్ఘకాలంలో గుండె జబ్బులు, ఆకస్మిక గుండె ఆగిపోవడం వంటి సమస్యల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అయితే ఒక్కసారిగా శరీర సామర్థ్యానికి మించి తీవ్రమైన వ్యాయామం చేయడం వల్ల గుండెపై అదనపు ఒత్తిడి పడుతుంది, ముఖ్యంగా ముందుగా గుర్తించని గుండె సమస్య ఉన్నవారిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వ్యాయామాన్ని కొత్తగా ప్రారంభించే

## తీవ్రమైన వ్యాయామాలను ఒకేసారి చేస్తే గుండెకు నష్టమే..



వారు లేదా చాలాకాలం విరామం తర్వాత మళ్లీ వ్యాయామం మొదలుపెట్టేవారు తొలుత నెమ్మదిగా ప్రారంభించడం మంచిది. శరీరం, గుండె వ్యాయామానికి అలవాటు పడే కొద్దీ క్రమంగా తీవ్రతను పెంచాలి. వ్యాయామం చేస్తున్నప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఒక్కసారిగా తల తిరగడం, మైకం, ఛాతీలో బిగుతు లేదా ఒత్తిడి, దవడ, మెడ, భుజం లేదా ఎడమ చేతిలో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని సాధారణ అలసటగా భావించి కొనసాగించకూడదు. కార్డియాక్ అరెస్ట్ అంటే గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోవడం, దాంతో శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా నిలిచిపోతుంది. వ్యాయామ సమయంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రతి క్షణం కీలకమే. వ్యక్తి ఒక్కసారిగా కుప్పకూలితే వెంటనే అత్యవసర వైద్య సేవలకు సమాచారం అందించి, ఆలస్యం చేయకుండా సీపీఆర్ ప్రారంభించాలి. మొదటి కొన్ని నిమిషాల్లో తీసుకునే వేగవంతమైన చర్య ప్రాణాలను కాపాడడంలో కీలకంగా ఉంటుంది.

అయితే ముఖ్యంగా యువతలో వ్యాయామం చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండె సంబంధిత ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కుటుంబంలో గుండె సంబంధిత సమస్యల చరిత్ర ఉండడం, గుర్తించని గుండె సమస్యలు లేదా శరీరం అలవాటు పడక ముందే పరిమితికి మించి తీవ్రమైన వ్యాయామం చేయడం ఇందుకు కార

వ్యాయామాన్ని సురక్షితంగా చేయడానికి కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరం. వ్యాయామం ప్రారంభించే ముందు సరైన వార్మప్ చేయడం వల్ల శరీరం శారీరక శ్రమకు సిద్ధమవుతుంది, గుండెపై పడే ఒత్తిడి కూడా తగ్గుతుంది. మొదటి నుంచే అధిక తీవ్రతతో వ్యాయామం చేయకుండా క్రమంగా స్థాయిని పెంచాలి. తగినంత నీరు తాగడం, విశ్రాంతి తీసుకోవడం కూడా ముఖ్యమే. శరీరం అలసిపోయినప్పుడు లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు తీవ్రమైన వ్యాయామాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా అధిక తీవ్రత కలిగిన ఫిట్ నెస్ లేదా శిక్షణ కార్యక్రమాల్లో చేరే ముందు వైద్యపరీక్షలు చేయించుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. గుండె సమస్యల చరిత్ర ఉన్న వారు లేదా తమకు తెలియని గుండె సమస్య ఉండే అవకాశం ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ వంటి అంశాలను కూడా పరీక్షించుకోవడం ద్వారా అంతర్గత ఆరోగ్య సమస్యలను గుర్తించే అవకాశం ఉంటుంది.

గుండె ఆరోగ్యానికి కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెర, ధూమపానం, అధిక బరువు వంటి అంశాలను ప్రధాన ప్రమాద కారకాలుగా పరిగణిస్తారు. అయితే మన చుట్టూ ఉన్న పర్యావరణం కూడా గుండె, రక్తనాళాల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. మనం పీల్చే గాలి, పాత పైపుల ద్వారా వచ్చే నీరు, చుట్టుపక్కల ఉండే అధిక శబ్దం, తీవ్రమైన వేడి వంటి అంశాలు కూడా దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు కొలెస్ట్రాల్, రక్తపోటు నియంత్రణలో ఉన్నప్పటికీ, ఏళ్ల తరబడి రద్దీగా ఉండే రహదారి పక్కన లేదా పారిశ్రామిక కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో నివసించే వ్యక్తికి పర్యావరణం కారణంగా అదనపు గుండె సంబంధిత ప్రమాదం ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల గుండె జబ్బుల నివారణలో వ్యక్తిగత ఆరోగ్య పరీక్షలతోపాటు పర్యావరణ ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. వాయు కాలుష్యం శ్వాసకోశ సమస్యలకు మాత్రమే కారణమవుతుందని చాలామంది భావిస్తారు. కానీ దాని ప్రభావం గుండె, రక్తనాళాలపైనా ఉంటుంది. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు ఊపిరితిత్తుల్లోకి లోతుగా చేరి వాపును పెంచడంతో పాటు రక్తనాళాల పనితీరులో మార్పులు, రక్తం గడ్డకట్టే అవకాశాన్ని పెంచుతాయి. దీర్ఘకాలం కాలుష్యానికి గురికావడం గుండెపోటు, పక్షవాతం వంటి గుండె సంబంధిత సమస్యలతో ముడిపడి ఉందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. 2019లో యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది వాయు కాలుష్యంతో సంబంధం ఉన్న సుమారు 88 లక్షల అదనపు మరణాలు సంభవిస్తున్నట్లు అంచనా వేశారు. వీటిలో గుండె, రక్తనాళాల వ్యాధుల వాటా గణనీయంగా ఉన్నట్లు పరిశోధకులు తెలిపారు. వ్యక్తిగతంగా ధూమపానం మానేయడం లేదా రక్తపోటును మందులతో నియంత్రించడం సాధ్యమే అయినా, నివాసం లేదా పనిచేసే ప్రాంతంలోని గాలి నాణ్యతను ఒక్క వ్యక్తి మార్చలేడు. అందుకే వాహనాల ఉద్గారాలు, పారిశ్రామిక కాలుష్యం, పట్టణ ప్రణాళిక, గాలి నాణ్యత ప్రమాణాలపై సమిష్టి చర్యలు అవసరం. పర్యావరణంలో ఉండే సీసం, అధిక శబ్దం, తీవ్రమైన వేడి కూడా గుండె ఆరోగ్యానికి సంబంధించిన ప్రమాదాలను పెంచే

## గుండె జబ్బులు వచ్చేందుకు ఇవే కాదు, పర్యావరణం కూడా కారణమే..

అంశాలుగా మారుతున్నాయి. పాత ఇళ్లు, కలుషితమైన నేల, పాత నీటి పైపుల ద్వారా సీసానికి గురయ్యే అవకాశం ఉంటుంది. ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో 14,289 మంది అమెరికా పెద్దలను 19 సంవత్సరాలకు పైగా పరిశీలించగా, తక్కువ స్థాయి సీసం ప్రభావం కూడా గుండె సంబంధిత మరణాలతో సంబంధం ఉన్నట్లు పరిశోధకులు అంచనా వేశారు. మరోవైపు రహదారులు, విమానాశ్రయాలు, రైల్వే మార్గాల నుంచి వచ్చే నిరంతర శబ్దం నిద్రకు ఆటంకం కలిగించి శరీరంలో ఒత్తిడి ప్రతిస్పందనను పదేపదే ప్రేరేపిస్తాయి. దీంతో రక్తపోటు, రక్తనాళాల పనితీరులో మార్పులు వచ్చే అవకాశం ఉంది. తీవ్రమైన వేడి సమయంలో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించేందుకు గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. వృద్ధులు, ఇప్పటికే గుండె జబ్బులు ఉన్నవారు ఇలాంటి పరిస్థితుల్లో మరింత జాగ్రత్తగా ఉండాలి. అడవుల్లో మంటల నుంచి వచ్చే పొగలోని సూక్ష్మ కణాలు కూడా దూర ప్రాంతాలకు చేరి గుండె, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారిపై అదనపు ప్రభావం చూపిస్తాయి. గుండె జబ్బుల నివారణలో పర్యావరణ అంశాలను కూడా భాగం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. వైద్యులు సాధారణంగా ధూమపానం, ఆహారం, వ్యాయామం, కుటుంబ చరిత్ర, మందుల వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఇకపై రద్దీగా ఉండే రహదారులు లేదా పారిశ్రామిక ప్రాంతాలకు సమీపంలో నివసిస్తున్నా, ఇంటి వయసు, పరిస్థితి ఎలా ఉంది, నీటి నాణ్యత ఎలా ఉంది, పని ప్రదేశంలో లోహాలు లేదా రసాయనాల ప్రభావం ఉందా, ట్రాఫిక్ లేదా విమానాల శబ్దానికి తరచూ గురవుతున్నారా వంటి విషయాలను కూడా తెలుసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది.



## పిల్లల జుట్టు నెరిసిపోతోందా?

వయసు పైబడే కొద్దీ తెల్లవెంట్రుకలు రావడం సహజమే! కానీ ప్రస్తుతం చిన్న పిల్లలకి కూడా జుట్టు నెరిసిపోవడం చూస్తున్నాం. పోషకాహార లోపం, వాతావరణ కాలుష్యంతో పాటు ఇందుకు పలు కారణాలున్నాయంటున్నారు నిపుణులు. దీనివల్ల చిన్నతనంలోనే పిల్లల వయసు ఎక్కువగా కనిపించి క్రమంగా వారిలో ఆత్మన్యూనతా భావానికి దారితీసే ప్రమాదం ఉందంటున్నారు. మరి, ఈ సమస్య నుంచి పిల్లల్ని బయటపడేసే మార్గాలేంటో తెలుసుకుందాం రండి...



పిల్లల్లో జుట్టు తెల్లబడడానికి కొన్ని సమస్యలు కారణం కావచ్చంటున్నారు నిపుణులు. కొన్ని సమస్యలు వంశపారంపర్యంగా రావడం మనం గమనిస్తూనే ఉంటాం. వాటిలో జుట్టు తెల్లబడడం కూడా ఒకటి. పిల్లల తల్లిదండ్రులకో, వారి తాతముత్తాతలకో ఈ సమస్య ఉంటే వారికి కూడా చిన్నతనంలోనే వచ్చే అవకాశాలుంటాయంటున్నారు నిపుణులు.

విటమిన్ బి12 లోపం, రక్తహీనత, థైరాయిడ్, ఒత్తిడి.. వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల్లోనూ తెల్ల వెంట్రుకలు వచ్చే అవకాశం ఉంటుందట.

పిల్లల్లో తెల్లజుట్టు నివారణకు కొన్ని సహజసిద్ధమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయంటున్నారు నిపుణులు.

బాదం నూనె, ఉసిరి నూనె.. ఈ రెండింటినీ సమపాళ్లలో తీసుకొని రాత్రి పడుకొనే ముందు జుట్టు కుదుళ్లలో బాగా మర్దన చేయాలి. అలాగే రాత్రంతా ఉండనిచ్చి ఉదయాన్నే శుభ్రంగా తలస్నానం చేయించాలి. జుట్టుకు పెట్టుకొనే నూనెలో కరివేపాకు వేసి కొద్దిసేపు మరిగించాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వాలి. ఇలా తయారైన నూనెను జుట్టుకు తరచూ పెడుతుండాలి. ఐరన్, విటమిన్ బి, కాపర్, ఫోలికామ్లం.. వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారంతో పాటు యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయల్ని పిల్లలకు ఎక్కువగా అందించాలి. అలాగే పిల్లలకు పదే పదే తలస్నానం చేయించడం, గాఢత ఎక్కువగా ఉండే షాంపూలు వాడడం.. వంటివి ఎంత తగ్గిస్తే అంత మంచిది అంటున్నారు నిపుణులు. ఇవన్నీ సహజసిద్ధమైనవే కాబట్టి ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండకపోవచ్చు. అయితే ఈ చిట్కాలను పాటించడంతో పాటు సంబంధిత వైద్య నిపుణుల్ని సంప్రదించి వారి సలహాలు కూడా తీసుకోవడం మర్చిపోకూడదు.

## నిద్రలో పళ్లు కొరకడం.. పెద్ద సమస్యా?

పిల్లలు రాత్రిపూట నిద్రలో పళ్లు కొరకడం, పళ్లు నూరడం, దవడలు గట్టిగా బిగించడం అనేది సహజమే. దీనిని వైద్య పరిభాషలో 'బ్రక్సిజం' అంటారు. మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లల్లో.. దాదాపు 40శాతం మందిలో ఈ బ్రక్సిజం అనే సమస్య కనిపిస్తుంది. అయితే, వాళ్లు పెద్దగా అయ్యేకొద్దీ దీనినుంచి బయటపడతారు. బ్రక్సిజం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి అవేక్ బక్రిజం.. అంటే మెలకువలో ఉన్నప్పుడు పళ్లు కొరకడం. రెండోది స్లీప్ బ్రక్సిజం.. నిద్రలో పళ్లు కొరకడం. ఇలా నిద్రలో పళ్లు కొరకడం అనేది చాలా కామన్‌గా కనిపిస్తుంది. అయితే, ఎప్పుడో ఓసారి.. నెలలో ఒక్కసారి ఇలా పళ్లు కొరుకుతున్నాడంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారంలో నాలుగైదు రోజులు ఇలా పళ్లు కొరకడం, అదికూడా ఐదారు నెలలపాటు ఉంటేనే దానిని 'బ్రక్సిజం'గా గుర్తిస్తాం. ఇలాంటి సమస్యతో వైద్యుల దగ్గరికి వచ్చే పిల్లల్లో అడినాయిడ్స్, అటెన్షన్ డెఫీషియెన్సీ, హైపర్ యాక్టివ్, ఏడీహెచ్‌డీ, తినేటప్పుడు యాసిడ్ రిఫ్లక్స్ రావడం లాంటి సమస్యలు ఏవైనా ఉన్నాయా?

అనేది చూస్తాం. సరిగ్గా నిద్ర పోకపోవడం, గురక పెట్టడం, నోరు తెరిచి నిద్రపోవడం, పళ్లు, దవడల్లో నొప్పి, దవడ కండరాలు బిగుసుకుపోవడం లాంటి సమస్యలు, కొత్తగా పళ్లు వస్తున్నాయా? అనేది కూడా పరిశీలిస్తాం. ఎందుకంటే.. ఇలాంటి సమస్యలు ఉన్న పిల్లలు తరచుగా నిద్రలో పళ్లు కొరుకుతుంటారు. కొన్నిసార్లు ఒత్తిడి, ఆందోళన ఉన్నా ఇలాంటి సమస్య కనిపిస్తుంది. తరచుగా పళ్లు కొరికే పిల్లలు.. పొద్దున్న లేవగానే తలనొప్పి అంటారు. పళ్లు, దవడల్లోనూ నొప్పితో బాధపడతారు. అయితే, ఈ నిద్రలో పళ్లు కొరకడం అనే సమస్యకు ప్రత్యేకంగా చికిత్స, మందులు ఏమీలేవు. సమస్యకు ఒత్తిడే కారణమైతే.. తల్లిదండ్రులే కాస్త జాగ్రత్తగా వ్యవహరించాలి. సమస్య మరీ ఎక్కువగా ఉంది. నోరుకూడా తెరవలేనంతగా నొప్పితో బాధపడుతున్నారు అంటే.. డెంటిస్ట్‌కు సిఫారసు చేస్తాం. వాళ్లు పరిశీలించి.. పళ్లు, ఎనామిల్ బాగా దెబ్బతింటున్నట్లు గుర్తిస్తే, 'బ్రక్సిజం నైట్‌గార్డ్' సూచిస్తారు. అవసరమైతే ఓరల్ మోటర్ థెరపీకి పంపిస్తారు.



## పరిమళాలతో సమస్యలూ ఉన్నాయి!



నలుగురిలో ఉన్నప్పుడు... సువాసనలు వెదజల్లాలని పెర్‌ఫ్యూమ్స్, డియోడరెంట్లను ఉపయోగిస్తాం. అయితే, వీటిని సరిగా వాడకపోతే కలిగే అనర్థాలెన్నో. అవేంటో తెలుసా?

పెర్‌ఫ్యూమ్‌ల్లో ఆల్కహాల్, సింథటిక్ ఆయిల్స్, రసాయనాలు ఉంటాయి. ఇవి పట్టు, షిఫాన్, ఆర్గాంజా వంటి సున్నితమైన వస్త్రాలపై పడితే రంగు మారడం, మచ్చలు పడటం, లేదా ఆ ప్రదేశంలో క్లాత్ పల్చగా మారి చిరిగిపోవడం వంటివి జరుగుతాయి. అందుకే, నేరుగా కాకుండా దూరం నుంచే స్ప్రే చేయాలి. పరిమళ ద్రవ్యాలు, బంగారు నగలు, వెండి వస్తువులు, ముత్యాలు, కుందన్లు... వంటి వాటిపై పడితే నల్లగా మారతాయి. వాటి సహజ మెరుపుని కోల్పోతాయి. అలంకరణ ఆరంభించకముందే పెర్‌ఫ్యూమ్‌ని వాడితే ఈ ఇబ్బంది రాదు.

ఘాటైన వాసనలు ఉండే పెర్‌ఫ్యూమ్‌లను పరిమితికి మించి వాడితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తొచ్చు. ముఖ్యంగా వీటిల్లోని రసాయనాలు ఎండలోకి వెళ్తే కొందరిలో అలర్జీలను కలిగిస్తాయి. చర్మానికి నేరుగా పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేయకుండా తేలికపాటి మాయిశ్చరైజర్ లేదా పెట్రోలియం జెల్ రాసుకుని వాడితే సరి.

## జుట్టు రాలేందుకు కేవలం పోషకాహార లోపమే కారణమా..

దువ్వెనపై, దిండు మీద లేదా స్నానం చేసినప్పుడు సాధారణం కంటే ఎక్కువగా జుట్టు కనిపించడం ఆందోళన కలిగిస్తుంది. కొంతమేర జుట్టు రాలడం సహజమే అయినప్పటికీ, అకస్మాత్తుగా లేదా ఎక్కువగా జుట్టు రాలడం వెనుక వివిధ కారణాలు ఉంటాయి. జన్యుపరమైన కారణాలు, హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి, అనారోగ్యం, కొన్ని మందులు, పోషకాల లోపం వంటి అంశాలు జుట్టు రాలడానికి కారణం అవుతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు తగినంతగా అందకపోతే జుట్టు కుదుళ్ల సాధారణ పెరుగుదల చక్రం ప్రభావితమవుతుంది. ముఖ్యంగా ఇనుము, విటమిన్ డి, విటమిన్ బి12, ఫోలేట్, జింక్ లోపాలతో పాటు ఆహారంలో తగినంత ప్రోటీన్ లేకపోవడం కూడా జుట్టు రాలడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే జుట్టు రాలడం ఒక్కటే ఏదైనా పోషక లోపం ఉందని నిర్ధారించదు. ఇనుము లోపం జుట్టు ఎక్కువగా రాలుతున్నప్పుడు పరిశీలించే ముఖ్య మైన పోషక సంబంధిత కారణాల్లో ఒకటి. శరీరమంతా ఆక్సిజన్‌ను తీసుకెళ్లే హిమోగ్లోబిన్ తయారీలో ఇనుము కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో ఇనుము నిల్వలు తగ్గడం కొందరిలో జుట్టు రాలడాన్ని పెంచుతుంది. అధికంగా రుతుస్రావం అయ్యేవారు, ఆహారం ద్వారా తగినంత ఇనుము తీసుకోనివారు, కొన్ని అనారోగ్య పరిస్థితులు ఉన్నవారు ఇనుము లోపానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. విటమిన్ డి కూడా జుట్టు ఆరోగ్యంతో సంబంధం కలిగి ఉంటుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అలాగే విటమిన్ బి12 కణాల సాధారణ పనితీరు, ఎర్ర రక్తకణాల తయారీకి అవసరం. ముఖ్యంగా జంతు ఆహారాలను పూర్తిగా మానేసినవారిలో బి12 లోపం వచ్చే అవకాశం ఉంటుంది. ఫోలేట్ కణ విభజన, డీఎన్ఏ తయారీలో కీలకమైన పోషకం. ఆకుకూరలు, పప్పులు, బీన్స్ వంటి ఫోలేట్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా దాని అవసరాన్ని తీర్చుకోవచ్చు. జింక్ కూడా రోగనిరోధక వ్యవస్థ పనితీరు, ప్రోటీన్ తయారీ, కణ విభజన వంటి అనేక ప్రక్రియల్లో కీలక పాత్ర



పోషిస్తుం ది. తీవ్రమైన జింక్ లోపం జుట్టు రాలడం, జుట్టు నాణ్యతలో మార్పులతో సంబంధం కలిగి ఉంటుంది. అయితే వైద్యుల సలహా లేకుండా అధిక మోతాదులో జింక్ ట్యాబ్లెట్లను తీసుకోవడం మంచిది కాదు. జుట్టు ప్రధానంగా కెరాటిన్ అనే నిర్మాణాత్మక ప్రోటీన్‌తో తయారవుతుంది కాబట్టి, ఆహారంలో తగినంత ప్రోటీన్ లేకపోవడం కూడా జుట్టు పెరుగుదలపై ప్రభావం చూపుతుంది.

### ఫేస్‌బుక్ తెరవగానే ఇకపై ఫుల్‌స్క్రీన్ వీడియోలు!

సాధారణంగా ఫేస్‌బుక్ ఖాతా తెరవగానే.. ముందుగా సన్నిహితుల పోస్టులు, గ్రూప్‌లు దర్శనమిస్తాయి. ఇప్పుడు ఆ అనుభూతి మారనుంది. మెటా సంస్థ సరికొత్త షార్ట్ వీడియో ఎక్స్‌పీరియన్స్‌ను తీసుకురాబోతుంది. ఇకపై ఫేస్‌బుక్ తెరవగానే ఫుల్ స్క్రీన్ షార్ట్స్ వీడియోలు దర్శనమివ్వనున్నాయి. ఇప్పటికే భారత్‌లోని కొందరి యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తోంది.




# MDR వల్ల యూపీఐ లావాదేవీలపై ప్రభావం ఉండదు: ఆర్‌బీఐ గవర్నర్



యూపీఐపై విధించిన చిన్నపాటి ఎండీఆర్ ఛార్జీల (MDR) వల్ల లావాదేవీలపై పెద్దగా ప్రభావం ఉండబోదని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రస్తుతానికి లావాదేవీల్లో ఎలాంటి తగ్గుదలా లేదని చెప్పారు. వ్యక్తిగతంగానూ ప్రభావం ఉంటుందని తాను అనుకోవడం లేదన్నారు. రూ.2 వేలు దాటిన నిర్దిష్ట యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేటు విధిస్తూ గత నెల కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఎంపీసీ భేటీ నిర్ణయాలు వెల్లడించేందుకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో దీనిపై ఆర్‌బీఐ గవర్నర్ దీనిపై మాట్లాడారు.
సమీప భవిష్యత్తులో రేట్ల తగ్గింపు ఉండబోదని ఈ సందర్భంగా గవర్నర్ స్పష్టంచేశారు. అలాగే బ్యాంకుల రుణ వృద్ధి పటిష్ఠంగా కొనసాగుతుందని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు దోహదపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మార్కెట్‌లో నిధుల లభ్యత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (NBFC) ఆస్తుల నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం పట్ల ఆర్‌బీఐ అప్రమత్తంగా ఉందని, అలాంటి తీవ్ర పరిస్థితులు తలెత్తబోవని ఆయన స్పష్టంచేశారు. అయినా కొన్ని వారాలుగా కనిపిస్తున్న అధిక లిక్విడిటీ ఎక్కువ కాలం కొనసాగదని పేర్కొన్నారు.
వడ్డీరేట్లు పెరిగాయ్..
0.25శాతం పెంచిన ఆర్‌బీఐ ప్రవాస భారతీయుల నుంచి బ్యాంకులు దాదాపు 133 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్ఆర్(బి) డిపాజిట్లను సమీకరించడం దేశ స్థూల ఆర్థిక మూలాలు బలంగా ఉన్నాయనడానికి నిదర్శనమని చెప్పారు. ఈ నిధులను బ్యాంకులు బాధ్యతాయుతంగా వినియోగిస్తాయన్న నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాటా సన్స్ వ్యవహారం ప్రస్తావనకు రాగా.. స్పందించేందుకు ఆర్‌బీఐ గవర్నర్ నిరాకరించారు. టాటా సన్స్ తన ఎన్‌బీఎఫ్‌సీ లైసెన్స్‌ను సరెండర్‌కు నిరాకరించడం, స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కావాలని ఆదేశించడంపై విలేకరుల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలను దాటవేయడం గమనార్హం.

# ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లు పెంచిన బజాజ్ ఫైనాన్స్




ఆర్‌బీఐ (RBI) కీలక వడ్డీ రేట్లను పెంచిన విషయం తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లు పెంచడంతో రెపోరేటు 5.25 నుంచి 5.50 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో ప్రముఖ బ్యాంకులు, ఇతర ఫైనాన్స్ సంస్థలు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను పెంచనున్నాయి. ఆర్‌బీఐ నిర్ణయం వెలువడగానే.. తొలుత నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ బజాజ్ ఫైనాన్స్ తన ఎఫ్‌డీ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. 15 నుంచి 40 బేసిస్ పాయింట్ల వరకు సవరించింది. కొత్త వడ్డీ రేట్లు అక్టోబర్ 7 నుంచే అమల్లోకి వచ్చాయి. సాధారణ పౌరులకు 31 నుంచి 60 నెలల కాలపరిమిత గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7.75 శాతం వడ్డీ లభిస్తుంది. గతంలో ఇది 7.40 శాతం. ఇదే వ్యవధులపై సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం నుంచి 8.15 శాతం వడ్డీ లభిస్తుంది. 12 – 17 నెలల కాల వ్యవధిగల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును బజాజ్ ఫైనాన్స్ 20 బేసిస్ పాయిం ట్లు పెంచడంతో 6.80 శాతానికి చేరింది. సీనియర్ సిటిజన్లకు 6.95 శాతం నుంచి 7.40 శాతానికి పెంచింది. 18– 30 నెలల వ్యవధి గల ఎఫ్‌డీలపై 15 బేసిస్ పాయింట్లు పెంచడంతో వడ్డీ 7 శాతానికి చేరింది. సీనియర్ సిటిజన్లకు 7.40 శాతం వడ్డీ లభిస్తుంది. 31–60 నెలల కాలపరిమితి గల రుణాలపై వడ్డీ రేటును 40 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో వడ్డీ రేటు 8.15 శాతానికి చేరింది. పాత డిపాజిట్లను రెన్యువల్ చేసుకునే ఖాతాదారులకు అదనంగా మరో 10 బేసిస్ పాయింట్ల వడ్డీని ఆఫర్ చేస్తోంది. 31 – 60 నెలల వ్యవధికి రెగ్యులర్ డిపాజిటర్లకు గరిష్ఠంగా 7.85 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.25 శాతం వరకు వడ్డీ అందుతుంది. కొత్త డిపాజిట్లకు, రెన్యువల్ డిపాజిట్లకు రెండింటికీ ఈ వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

# నష్టాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. దీంతో గత రెండు సెషన్ల లాభాల ర్యాలీకి బ్రేక్ పడింది. ఆర్‌బీఐ కీలక వడ్డీ రేట్ల పెంపు సూచీలపై ప్రభావం చూపింది. దాదాపు మూడున్నరేళ్ల తర్వాత ఈ పెంపు చేపట్టడంతో రెపో రేటు 5.5 శాతానికి చేరింది. దీంతో ముఖ్యంగా మెటల్, రియాల్టీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. దీంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి.
సెన్సెక్స్ ఉదయం 72,965.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,067.81) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా సూచీ నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 72,468.72 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 429.11 పాయింట్లు కోల్పోయి 72,638.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 173.05 పాయింట్లు పతనమై 22,603.05 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 96.77గా ఉంది. సెన్సెక్స్ 30లో కోటక్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 101.93 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,116.41 వద్ద ట్రేడవుతోంది.

# వడ్డీరేట్ల పెంపు.. హోమ్ లోన్ ఈఎంఐపై భారమెంత..?



కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచి రుణగ్రహీతలకు షాకిచ్చింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI). అంతేకాదు.. సమీప భవిష్యత్తులో రేట్ల కోత చేపట్టే అవకాశం లేదని సంకేతాలిచ్చింది. దాదాపు మూడున్నరేళ్ల తర్వాత ఈ పెంపు చేపట్టడంతో రెపో రేటు 5.5శాతానికి చేరింది. తాజా నిర్ణయంతో ఈ వడ్డీరేటుతో ముడిపడి ఉన్న గృహ, వాహన రుణాలు ప్రియం కానున్నాయి. మరి ఈఎంఐలు ఎంత పెరగనున్నాయి..? రుణగ్రహీతలపై ఎంత భారం పడనుంది..?
ఫ్లోటింగ్ రేటుతో రుణాలు తీసుకున్న వారిపై ఈ పెంపు ప్రభావం పడనుంది. ఈ రెపో రేటు (Repo Rate) పెంపును బ్యాంకులు విభిన్న మార్గాల్లో రుణ గ్రహీతలకు బదిలీ చేస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో ఈఎంఐ (Loan EMI) పెరగొచ్చు. లేదంటే నెలవారీ వాయిదా మొత్తం మారకుండా.. రుణ కాల వ్యవధి మరింత ఎక్కువ కాలం ఉండొచ్చు. లోన్ తీసుకున్న మొత్తం, వడ్డీ రేటు, కాలావధి ఆధారంగా రుణగ్రహీతలపై ఈ ప్రభావం ఉంటుంది.
ఉదాహరణకు మీరు 30 ఏళ్ల కాలవ్యవధికి రూ.50లక్షల గృహ రుణం తీసుకున్నారనుకుందాం. దీనికి ప్రభుత్వ రంగ బ్యాంకులో 7.25 శాతం వడ్డీ అనుకుంటే.. ఆర్‌బీఐ నిర్ణయంతో వడ్డీరేటు 7.50శాతానికి పెరగనుంది. అప్పుడు నెలవారీ ఈఎంఐ రూ.34,109 నుంచి రూ.34,961కి మారుతుంది. అంటే.. ప్రతినెలా రుణగ్రహీతపై రూ.852 మేర భారం పడనుంది.
ఇదే రుణ మొత్తం, కాలావధికి ప్రైవేటు బ్యాంకులో రుణం తీసుకున్నారనుకుందాం. అక్కడ ప్రస్తుత వడ్డీరేటు 7.75శాతం అనుకుంటే.. రెపో రేటు పెంపుతో వడ్డీ రేటు 8 శాతానికి మారనుంది. అప్పుడు నెలవారీ ఈఎంఐ రూ.35,821 నుంచి రూ.36,688కి పెరగనుంది. అంటే.. రూ.867 మేర రుణగ్రహీత అదనంగా చెల్లించాల్సి రావొచ్చు. నెలవారీగా చూసుకుంటే ఈ మొత్తం స్వల్పంగానే కన్పించినా.. దీర్ఘకాలంలో రుణగ్రహీతపై పడే భారం ఎక్కువే. ఉదాహరణకు లోన్ తీసుకుని ఏడాదే అయి ఉంటే.. మరో 29 ఏళ్లకు ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. అంటే.. దాదాపు రూ.3లక్షల మేర వడ్డీ పెరుగుతుంది. మీరు తీసుకున్న రుణం ఫ్లోటింట్ రేటుతో లింక్ అయి ఉందా లేదా అనేది తెలుసుకోవాలి.






### అగార్కర్.. మిమ్మల్ని చరిత్ర గొప్పగా గౌరవిస్తుంది: గంభీర్

భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలక్టర్‌గా మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్ పదవీకాలం అక్టోబర్ 4తో ముగిసింది. ఈ క్రమంలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా వేదికగా.. అగార్కర్ సేవలను కొనియాడుతూ భావోద్వేగపూరిత పోస్టు పెట్టాడు. ఇప్పటికే బీసీసీఐ కొత్త సెలక్టర్ పదవి కోసం దరఖాస్తులను ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ‘‘డియర్.. అజిత్ భాయ్.. మీతో కలిసి పనిచేయడం గొప్ప గౌరవం. ఈ మూడు ఐసీసీ ట్రోఫీలు మీ దృఢమైన విశ్వాసానికి నిదర్శనం. ఎల్లవేళలా జట్టుకే తొలి ప్రాధాన్యం ఇస్తారు. చరిత్ర మిమ్మల్ని ఎప్పటికీ గుర్తుపెట్టుకొని గౌరవిస్తుంది. జట్టు ఎంపిక సమయంలో ఎదురైన విమర్శలకూ భయపడలేదు. మీ భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా’’ అని గంభీర్ శుభాకాంక్షలు తెలిపారు.

# భువీకి అవకాశం.. మరో వెటరన్‌కు ఊపిరి పోసింది!



టీమ్ఇండియా సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. న్యూజిలాండ్‌తో ఈనెల 22న ఆరంభమయ్యే అయిదు టీ20ల సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో 36 ఏళ్ల భువీ కూడా ఉన్నాడు. ఐపీఎల్‌లో మెరుగైన ప్రదర్శనే చేసినప్పటికీ.. అతడిని ఇంత కాలం జాతీయ జట్టులోకి తీసుకోకపోవడానికి ప్రధాన కారణం అజిత్ అగార్కరే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామం ఇప్పుడు మరో వెటరన్‌కు కూడా పునరాగమనంపై ఆశలు చిగురించేందుకు కారణమవుతోంది..!
అగార్కర్.. మిమ్మల్ని చరిత్ర గొప్పగా గౌరవిస్తుంది: గంభీర్
సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా అగార్కర్ దిగిపోయిన వెంటనే టీమ్ఇండియాలో భువీకి చోటు దక్కడం గమనార్హం. అగార్కర్ హయాంలో భువనేశ్వర్ పునరాగమనం జరగలేదు. అనుభవం ఉన్న పలువురు ఆటగాళ్ల ప్రదర్శనలు ఎలా ఉన్నప్పటికీ.. వారిని జట్టులోకి తీసుకొనేందుకు అప్పుడు ఇష్టపడలేదని తెలుస్తోంది. ఆర్సీబీ జట్టు వరుసగా రెండు సార్లు ఐపీఎల్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు భువీ. పవర్ ప్లేలో తనదైన స్వింగ్ బౌలింగ్‌తో బ్యాటర్లను బెంబేలెత్తించాడు. దేశవాళీలోనూ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. అయినప్పటికీ జాతీయ జట్టులోకి రాలేకపోయాడు. భువీ విషయంలో సెంట్రల్ జోన్ సెలక్టర్ రుద్ర ప్రతాప్ సింగ్‌కు పెద్దగా మద్దతు లభించలేదని తెలుస్తోంది. ఎప్పుడైతే అగార్కర్ దిగిపోయాడో.. ఈ అనుభవమున్న సీమర్ గురించి ప్రజ్ఞాన్ ఓజాను, ఇతరులను ఒప్పించడం అతడికి పెద్ద కష్టమేమీ కాలేదని సమాచారం. గత కొన్నాళ్లుగా మహ్మద్ షమీ దేశవాళీలోనూ అదరగొడుతున్నాడు. కానీ, సెలక్షన్ కమిటీ దృష్టిని మాత్రం ఆకర్షించలేకపోయాడు. ఐసీసీ టోర్నీల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసినా.. అతడిని మాత్రం రెగ్యులర్‌గా జట్టులోకి తీసుకోలేదు. ఇప్పుడు కొత్త చీఫ్ సెలక్టర్ రాబోతున్నాడు. దేశవాళీలో మంచి ప్రదర్శన చేస్తే తప్పకుండా అవకాశం లభిస్తుందనే దానికి భువీ కూడా ఉదాహరణగా నిలిచాడు. దీంతో షమీ కూడా తనకు ఛాన్స్ వస్తుందన్న ఆశాభావంతో ఉన్నాడు. భువీ, షమీ ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వారే కావడం గమనార్హం. ‘‘భారత జట్టులోకి పునరాగమనం చేసేందుకు భువీకి నాలుగేళ్లు పట్టింది. సెలక్టర్లు చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు. వెటరన్ పేసర్‌ను తీసుకొనేందుకు ధైర్యం చూపించిన సెలక్టర్లకు అభినందనలు. భారత జట్టు గతేడాది నుంచి చాలా మంది యువ పేసర్లను ప్రయత్నించింది. నైపుణ్యం పరంగా భువీ అద్భుతం. నాణ్యమైన ఆటగాడు. కొత్త బంతితో బౌలింగ్ చేస్తాడు. వికెట్‌కు రెండు వైపులా స్వింగ్ చేయగల సమర్థుడు. డెత్ ఓవర్లలోనూ తీవ్రమైన ఒత్తిడిని హ్యాండిల్ చేయగలడు. ఇప్పుడు పిలుపునకు అతడు పూర్తిగా అర్హుడు. హాంకాంగ్ సిక్సెస్‌కు సారథి అయిన భువీ.. ఇప్పుడు భారత జట్టులోకి అడుగు పెట్టడం మరింత సంతోషాన్నిస్తోంది’’ అని దినేశ్ కార్తిక్ తెలిపాడు. వీరిద్దరూ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు పనిచేసిన సంగతి తెలిసిందే.

# మూడేళ్ల కిందటే మంధానకు ‘కెప్టెన్సీ’ వస్తుందనుకున్నా: మిథాలీ రాజ్



దాదాపు పదేళ్లపాటు భారత మహిళా జట్టుకు సారథ్యం వహించిన హర్మన్ ప్రీత్ కౌర్ ఆ బాధ్యతల నుంచి వైదొలిగింది. ఆ వెంటనే 30 ఏళ్ల స్మృతి మంధానను కెప్టెన్‌గా చేస్తూ బీసీసీఐ ప్రకటన చేసింది. హర్మన్ వైదొలగడానికి ప్రధాన కారణంగా మంధానతో విభేదాలేనని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. డ్రెస్సింగ్ రూమ్‌లో వీరు వేర్వేరు వర్గాలుగా విడిపోయారని.. కనీసం నేరుగా చూసుకోవడం కూడా ఉండేది కాదని రూమర్లు వచ్చాయి. అయితే, మూడేళ్ల కిందటే హర్మన్ స్థానంలో మంధానకు కెప్టెన్సీ అప్పగిస్తారని భావించినట్లు క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ తర్వాత పీటీఐతో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి.
‘‘వన్డే ఫార్మాట్‌కు కెప్టెన్‌గా స్మృతి మంధానకు మూడేళ్ల కిందటే అవకాశం వస్తుందని భావించా. ఆమెకు వన్డే, టెస్టు సారథ్యం అప్పగించి.. మరో యువ క్రికెటర్ షఫాలీ లేదా రిచా ఎవరికైనా టీ20 జట్టు పగ్గాలు అప్పగిస్తే బాగుండేది’’ అని మిథాలీ తెలిపారు.
సాధారణంగా పురుషుల క్రికెట్‌తో పోలిస్తే మహిళా క్రికెట్‌లో నాయకత్వ మార్పుపై బయట పెద్దగా చర్చ జరగదు. మిథాలీ రాజ్ నుంచి సారథ్య బాధ్యతలను హర్మన్ తీసుకున్నప్పుడు కూడా.. వీరిద్దరి మధ్య సంబంధాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పుడు మంధాన, హర్మన్ మధ్య కూడా పరిస్థితి ఇలాగే కనిపిస్తోంది. ఇటీవల ఆసియా క్రీడలు, ఆసియా గేమ్స్‌లో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. కానీ, హర్మన్ బ్యాటర్‌గా పూర్తిగా విఫలమైంది. మరోవైపు స్మృతి మంధాన అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది. మరోవైపు స్మృతి మంధానకు సారథ్యం అప్పగించాలనే డిమాండ్లూ జట్టులో నుంచే వచ్చినట్లు క్రికెట్ వర్గాల సమాచారం. దీంతో సెలక్టర్లు కూడా మంధాన వైపే మొగ్గు చూపించారు. తనకు ఒకే జట్టు కెప్టెన్సీ ఆఫర్ చేయడంతో హర్మన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇలాగే కొనసాగితే మరికొద్ది రోజుల్లోనే ఆమె ఆటకూ గుడ్ బై చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదేమో.

# సెంచరీతో విధ్వంసం.. టాప్ -10లోకి దూసుకొచ్చిన శ్రేయస్



వెస్టిండీస్‌తో తొలి టీ20 మ్యాచ్‌లో భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ విధ్వంసకర సెంచరీతో అలరించాడు. 170+ టార్గెట్‌ను కూడా టీమ్ఇండియా అలవోకగా ఛేదించేసింది. అంతర్జాతీయ కెరీర్‌లో అదే తొలి టీ20 సెంచరీ. మరి ఈ దూకుడైన ఆటకు ఐసీసీ ర్యాంకుల్లో ప్రతిఫలం వచ్చింది. ఏకంగా 18 స్థానాలు ఎగబాకి.. టాప్ –10లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం శ్రేయస్ 786 పాయింట్లతో ఏడో స్థానంలో ఉన్నాడు. ఇక ఈ విభాగంలో భారత్ ఆటగాళ్లు ఇషాన్ కిషన్ (902), అభిషేక్ శర్మ (887) తొలి రెండు స్థానాల్లో నిలిచారు. ఆసియా క్రీడలు ఫైనల్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడినప్పటికీ తిలక్ వర్మ (719) తొమ్మిది నుంచి పదికి పడిపోయాడు. శ్రేయస్ ముందుకు రావడమే అందుక్కారణం. టీ20 బౌలింగ్‌లో అక్షర్ పటేల్ 16 స్థానాలు, జస్‌ప్రీత్ బుమ్రా మూడు స్థానాలు దూసుకొచ్చారు. ప్రస్తుతం అక్షర్ 7వ ర్యాంక్, బుమ్రా పదో ర్యాంక్‌లో ఉన్నారు. వన్డే ఫార్మాట్ లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. విండీస్‌తో రెండో వన్డేలో అతడు డబుల్ సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, మూడో మ్యాచ్‌లో త్వరగా పెవిలియన్‌కు చేరాడు. కానీ, తన ర్యాంక్‌పై ప్రభావం పడలేదు. స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ (781) మూడో స్థానానికి పడిపోయాడు.

# రోహిత్ కెప్టెన్సీ నన్ను మార్చింది: తిలక్ వర్మ

భారత టీ20 జట్టుకు వైస్ కెప్టెన్ మన తెలుగు కుర్రాడు తిలక్ వర్మనే. నాయకత్వ లక్షణాలను అందుకోవడంలో రోహిత్, విరాట్ కోహ్లీ పరోక్షంగా సాయపడ్డారని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. వీరిద్దరి సారథ్యాన్ని దగ్గర్నుంచి చూసి గమనించినట్లు తెలిపాడు. విరాట్‌తో పోలిస్తే రోహిత్ కెప్టెన్సీ ప్రభావం తనపై ఎక్కువగా ఉంటుందన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మంచి వ్యూహాలను అమలు చేయడంలో హిట్‌మ్యాన్ స్టైల్ భిన్నమైందని పేర్కొన్నాడు.
‘‘నేను విరాట్ కోహ్లీ సారథ్యంలో ఆడలేదు. రోహిత్ నాయకత్వంలోనే ఆడా. భారత్ జట్టుతో పాటు ముంబయి ఇండియన్స్ తరపున మేమిద్దరం కలిసి ఆడాం. అతడి నుంచి చాలా విషయాలను నేర్చుకున్నా. మైదానంలో ఉంటే అతడి నిబద్ధత అద్భుతం. ఆ సమయంలో నేను ఎక్కువగా రోహిత్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించను. అప్పటికే మైండ్‌లో చాలా విషయాల గురించి ఆలోచిస్తూ ఉంటాడు. కానీ, మైదానం బయటకు వచ్చాక చాలా విషయాలపై చర్చిస్తా. విరాట్, రోహిత్ తుది జట్టులో ఉన్నప్పుడు నేను ఎక్కువగా డగౌట్‌కే పరిమితైన రోజులు ఉన్నాయి. బెంచ్‌పై కూర్చొని వారిద్దరిని గమనిస్తూ ఉంటా. సారథిగా రోహిత్ భాయ్ తన బౌలర్లను ఎలా వినియోగిస్తున్నాడనేది చూస్తుంటా.



వుదయం సినిమా MOVIE TIME!

# అఖండ-3పై కీలక అప్డేట్..!

వుదయం సినిమా: దర్శకుడు బోయపాటి శ్రీను తన తదుపరి ప్రాజెక్ట్ 'అఖండ-3'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేడు ఉదయం తిరుమలలోని వెంకటేశ్వరస్వామిని దర్శనం కోసం వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమా గురించి పలు విషయాలను వెల్లడించారు. 'అఖండ-3' తప్పకుండా వస్తుందని, అయితే సినిమాపై ఆసక్తిని కొనసాగించేందుకు సరైన సమయం చూసి అప్‌డేట్స్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.'అఖండ-3' గురించి అడిగిన ప్రశ్నకు బోయపాటి శ్రీను స్పందిస్తూ.. ఈ సినిమాను తప్పకుండా చేస్తామని చెప్పారు. సినిమాకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు కాకుండా, కొంత గ్యాప్ ఇస్తూ వెల్లడిస్తేనే ప్రేక్షకుల్లో ఆసక్తి కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు. బాలకృష్ణతో కలిసి ఈ ప్రాజెక్ట్‌ను సరైన సమయంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు.బాలకృష్ణతో సినిమా చేయడం అదృష్టంగా భావిస్తానని బోయపాటి శ్రీను అన్నారు. ఆయన ఒక లెజెండ్ అని, అలాంటి హీరోతో సినిమా చేస్తే అది మరో స్థాయిలో ఉంటుందని పేర్కొన్నారు. 'అఖండ' తర్వాత బాలయ్య-బోయపాటి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న నేపథ్యంలో 'అఖండ-3'పై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్ భారతదేశంలో అగ్రస్థానంలో ఉందని బోయపాటి శ్రీను అన్నారు. తెలుగు సినిమా పరిశ్రమకు ఇది చాలా గొప్ప సమయమని పేర్కొన్నారు. పరిశ్రమ ఈ స్థాయికి చేరుకోవడం పట్ల ప్రతి ఒక్కరూ సంతోషించాల్సిన విషయమన్నారు. తెలుగు సినీ పరిశ్రమకు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి సీనియర్ హీరోలు నాలుగు పిల్లర్లుగా నిలిచారని బోయపాటి శ్రీను పేర్కొన్నారు. వారిని ఫౌండేషన్‌గా అభివర్ణిస్తూ.. వారిలో బాలకృష్ణ, చిరంజీవి దిగ్గజ నటులని కొనియాడారు. ఇలాంటి దిగ్గజ హీరోలతో కలిసి పనిచేయాలంటే అదృష్టం ఉండాలని బోయపాటి శ్రీను అన్నారు. వారి స్థాయికి తగ్గట్టుగా సినిమాలను రూపొందించాల్సి ఉంటుందని చెప్పారు. చిన్న హీరోల సినిమాలు, తమ సినిమాలు ఇలా అన్ని అంశాలను బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు.





## 'ది ట్రెయిటర్స్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

వుదయం సినిమా: భారతదేశంలో ప్రత్యేక ఒరిజినల్స్‌కు పేరు పొందిన ప్రముఖ స్ట్రీమింగ్ సర్వీస్ ప్రైమ్ వీడియో, 'ది ట్రెయిటర్స్ తెలుగు' ట్రైలర్‌ను ఈరోజు విడుదల చేసింది. నమ్మకం, మోసం, ద్రోహం చుట్టూ సాగే ఈ ఉత్కంఠభరితమైన గేమ్‌కు ట్రైలర్ ఆసక్తికరమైన పరిచయాన్ని అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రియాలిటీ ఫార్మాట్‌ను తెలుగు ప్రేక్షకుల కోసం ప్రత్యేకమైన స్థానిక హంగులతో తీసుకొస్తున్నారు. విభిన్న రంగాలకు చెందిన 20 మంది సెలబ్రిటీలు ఈ గేమ్‌లో పాల్గొంటున్నారు. చిన్మయి శ్రీపాద, హర్ష వర్ధన్, ప్రగతి మహావాది, శ్రీదేవి చౌదరి, నిఖిల్ విజయేంద్ర సింహ, విద్యు రామన్, విష్ణు ఓయ్, శ్రావ్య వర్మ, డాక్టర్ మేఘనాథ్ రెడ్డి, మౌనీషా చౌదరి, స్వీకర్ అగస్తి, ఆశికా పదుకొనే, వర్షా డి'సౌజా, ప్రణవ్ అలియాస్ అభినవకవి, ఎస్ఎస్ వర్ధన్, రహత్ అచంట, గౌరవ్ సునీల్, సాయి రోనక్, పుప్పాల ధనుంజయ, ఫాల్గుణి బంగేరా ఈ షోలో పాల్గొంటున్నారు. స్టార్ హీరో తేజ సజ్జ రియాలిటీ షో హోస్ట్‌గా తొలిసారి పరిచయం అవుతున్నారు. మొత్తం 10 ఎపిసోడ్లుగా రూపొందిన ఈ సిరీస్‌లో పోటీదారులు నమ్మకమే ప్రమాదంగా మారే ఒక ప్రపంచంలోకి అడుగుపెడతారు. ఎవరిని నమ్మాలి? ఎవరిని అనుమానించాలి? ఎవరు ట్రెయిటర్స్? అనే ప్రశ్నల చుట్టూ గేమ్ సాగుతుంది. SOL Production నిర్మించిన 'ది ట్రెయిటర్స్ తెలుగు' తెలుగులో, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రైమ్ వీడియోలో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ కానుంది. ప్రతి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు కొత్త ఎపిసోడ్ విడుదల కానుంది. 'ది ట్రెయిటర్స్ తెలుగు', ప్రైమ్ వీడియోలో విడుదలైన 'ది ట్రెయిటర్స్ హిందీ' సీజన్ 2 విజయానికి కొనసాగింపుగా వస్తోంది. 'ది ట్రెయిటర్స్ హిందీ' సీజన్ 2 తన విడుదలైన వారంలో ప్రపంచవ్యాప్తంగా ప్రైమ్ వీడియోలో అత్యధికంగా చుసిన నాన్-ఇంగ్లీష్ టైటిల్‌గా నిలిచింది.ట్రైలర్ ప్రేక్షకులను 'ది ట్రెయిటర్స్ తెలుగు' ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. ఇందులో పోటీదారులు, వ్యూహాత్మక మోసాలతో కూడిన గేమ్‌లోకి అడుగుపెడతారు. 'ఇన్నోసెంట్స్' తమలో దాగి ఉన్న ట్రెయిటర్స్‌ను సమయం ముగిసేలోపు గుర్తించాలి. స్నేహాలు పరీక్షకు గురవుతాయి. నమ్మకాలు మారిపోతాయి. ప్రతి సంభాషణ, ఆరోపణ, పొత్తు వెనుక ఒక రహస్య ఉద్దేశం ఉండొచ్చు. ఈ మొత్తం గేమ్‌కు కేంద్రబిందువుగా ఉన్న తేజ సజ్జ తన ఎనర్జీ, స్పాంటేనిటీతో పోటీదారులను, ప్రేక్షకులను ముందుకు నడిపిస్తారు. ఇక్కడ కనిపించేది ఏదీ పూర్తిగా అనుకున్నట్లుగా ఉండదు.



## 'ది ట్రెజర్ చెస్ట్'ను ఆవిష్కరించిన అల్లు స్నేహా రెడ్డి

వుదయం సినిమా: అరుదైన ఆభరణాలు, అద్భుతమైన డిజైన్లు, నైపుణ్యంతో కూడిన కళాత్మకతను ఒకే వేదికపై పరిచయం చేస్తూ శ్రీ మహాలక్ష్మి జువెల్లర్స్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో 'ది ట్రెజర్ చెస్ట్' ప్రత్యేక జువెలరీ షోకేస్ నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఈ ప్రత్యేక ప్రదర్శన జరగనుంది.హెరిటేజ్ డైమండ్ జువెలరీ, ఆకట్టుకునే సోలిటైర్ డైమండ్స్, అందమైన పోల్కీ ఆభరణాలతో పాటు విలువైన రత్నాలతో రూపొందించిన ప్రత్యేకమైన నగలను ఈ షోకేస్‌లో ప్రదర్శిస్తున్నారు. కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా ప్రత్యేకంగా డిజైన్ చేసే అవకాశం, వ్యక్తిగత జువెలరీ కన్సల్టేషన్ వంటి ప్రత్యేక సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.అక్టోబర్ 7న శ్రీమతి అల్లు స్నేహా రెడ్డి చేతుల మీదుగా 'ది ట్రెజర్ చెస్ట్' ఘనంగా ప్రారంభమైంది. సంప్రదాయ ఆభరణాల కళాత్మకతకు ఆధునిక డిజైన్లను జోడిస్తూ రూపొందించిన ఈ ప్రత్యేక ప్రదర్శనలో జీవితంలోని అరుదైన, ప్రత్యేక సందర్భాల కోసం రూపొందించిన అద్భుతమైన ఆభరణాలను జువెలరీ ప్రియులు వీక్షించవచ్చు.




## 'కామ్రేడ్ కళ్యాణ్' ట్రైలర్ రిలీజ్

వుదయం సినిమా: 'కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' శ్రీ విష్ణు పీరియడ్ ఫ్లేవర్, రొమాన్స్, కామెడీ, ఎమోషన్, విప్లవ బ్యాక్ డ్రాప్‌తో 'కామ్రేడ్ కళ్యాణ్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జనకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కోన వెంకట్ సమర్పిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్



ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మిస్తున్నారు. అక్టోబర్ 9న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పాటలకు వచ్చిన ఆసక్తిని కొనసాగిస్తూ మేకర్స్ తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.కళ్యాణ్ ఓ లోకల్ థియేటర్‌ను నడుపుతుంటాడు. అతని అమ్మ మాత్రం నందమూరి బాలకృష్ణకు వీరాభిమాని. సరదాగా సాగిపోయే కళ్యాణ్ జీవితంలోకి ఒడిశాకు చెందిన ఓ అమ్మాయి వస్తుంది. ఆమెతో ప్రేమలో పడతాడు. అయితే భాషా సమస్య వీరి ప్రేమకు అడ్డంకిగా మారుతుంది. ఇంతలో కళ్యాణ్ కోసం పోలీసులు వేట మొదలుపెడతారు. అతను మోస్ట్ వాంటెడ్ నక్సలైట్ అని తెలిసి కథ ఒక్కసారిగా సీరియస్ మలుపు తిరుగుతుంది. జైలులో ఉన్న తమ నక్సలైట్ సహచరులను విడిపించేందుకు కళ్యాణ్, అతని గ్యాంగ్ ఓ కీలక రాజకీయ నాయకుడిని కిడ్నాప్ చేయడం ఆసక్తిని పెంచుతుంది.

## 9న థియేటర్స్ లో సప్తసాగరాలు సప్తగిరులు



వుదయం సినిమా: నివిన్ పౌలీ, సూరి, అంజలి ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ సినిమాను తెలుగులో సప్తసాగరాలు సప్తగిరులు పేరుతో డబ్ చేసి రిలీజ్ చేయనున్నారు.సప్తసాగరాలు సప్తగిరులు సినిమాను కలర్స్ అండ్ క్లాప్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఎం.సుబ్బారెడ్డి ఈ సినిమాను తెలుగులో గ్రాండ్ గా అక్టోబర్ 9న విడుదల చేస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది, ఇటీవల విడుదలైన మందాడి సినిమాతో సక్సెస్ సాధించిన సూరి అలాగే బెతలహెమ్ కుటుంబ యూనిట్ సినిమాతో సంచలన విజయం సాధించిన నివీన్ పులె ఈ సినిమాలో నటించడం విశేషం రొమాంటిక్ సైకాలాజికల్ థ్రిల్లర్ నేపథ్యం లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది తమిళ్ లో తంగ మీన్కల్, తారమణి, పెరంబు వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రామ్ ఈ సినిమాను డైరెక్ట్ చేశాడు, యువన్ శంకర్ రాజా ఈ సినిమాకు సంగీతం అందించారు.సంచారి పేరుతో ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం సప్తసాగరాలు సప్తగిరులు పేరుతో అక్టోబర్ 9న థియేటర్స్ లో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.

## "మయూఖ" ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

వుదయం సినిమా: పాయల్ చెంగప్ప ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా "మయూఖ".ఈ చిత్రాన్ని శ్రీ తేజ్ ఎస్.కె. దర్శకత్వం వహిస్తున్నారు, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై శశిధర్ నల్ల నిర్మిస్తున్నారు. సినిమా బండి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పలు ఇంట్రెస్టింగ్ మూవీస్ నిర్మించిన శ్రీకాంత్ కాండ్రేగుల శ్రీతేజ్ ఎస్.కె. గా స్క్రీన్ నేమ్ మార్చుకుని ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం విశేషం. "మయూఖ" సినిమా ఈ నెల 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రంలోని హైలైట్స్ ను ఈరోజు జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ శ్రీ తేజ్ ఎస్.కె.- మా మయూఖ సినిమాకు ఇటీవల న్యూయార్క్ ఫిలిం ఫెస్టివల్ లో బెస్ట్ మిస్టరీ మూవీగా అవార్డ్ వచ్చింది. థ్రిల్లర్ కేటగిరిలో సెకండ్ బెస్ట్ వచ్చింది. ఈ అవార్డ్ వస్తుందని మేము ఎక్స్ పెక్ట్ చేయలేదు. మా మూవీ అవార్డ్ కు సెలెక్ట్ అయ్యిందని తెలిసి టీమ్ అంతా హ్యాపీగా ఫీలయ్యాం. మేము కేన్స్ ఫిలిం ఫెస్టివల్ కు కూడా మా మూవీని అప్లై చేశాం. మీరు మా మూవీ ప్రమోషనల్ కంటెంట్ చూస్తే కొరియన్, హాలీవుడ్ మూవీ తరహా స్టోరీ టెల్లింగ్, కలర్ గ్రేడింగ్ కనిపిస్తుంటుంది. స్టోరి కొద్ది కొద్దిగా రివీల్ అవుతూ సెకండాఫ్ వచ్చేసరికి పీక్స్ కు వెళ్తుంది. ఇటీవల మన ప్రేక్షకులు ఓటీటీల్లో థ్రిల్లర్ వెబ్ సిరీస్ లు, సినిమాలు బాగా చూస్తూ వస్తున్నారు. సో వాళ్లకు నచ్చేలా మన కంటెంట్ ఉండాలంటే కొత్తగా, క్వాలిటీగా ప్రయత్నించాలి. మయూఖ చిత్రానికి మేము అలాంటి ప్రయత్నమే చేశాం.- ఈ కథను మొదట నటి మహేశ్వరి (గులాబీ ఫేమ్) కి చెప్పాం. ఆమె మేము చెప్పిన రెండు కథలు విన్నారు. ఈ స్టోరీతో పాటు మరొక కథ ఆమెకు బాగా నచ్చింది. ఆ కథకు ఆమె లాక్ అయ్యారు. పాయల్ కన్నడలో మంచి ఎంటర్ టైనింగ్ మూవీస్ చేశారు. ఆమె మా కథలోని క్యారెక్టర్ కు బాగా సరిపోతారని అనిపించింది. ఆమె చేసిన వెబ్ సిరీస్ లతో ఇప్పటికే తెలుగు ఆడియెన్స్ కు రీచ్ అయ్యారు. ఈ కథలో ఆమె పాత్రను మన



డైరెక్టర్ శ్రీ తేజ్ ఎస్.కె

## "అంతర్యామి"లోని 'ఏ మౌనమో' సాంగ్ విడుదల



వుదయం సినిమా: శివ సత్యం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై, అమృత్ ప్రెజెంట్స్ సమర్పణలో రూపొందుతున్న చిత్రం "అంతర్యామి" (Karma Awaits You). బాబుషాన్ మొహంతి హీరోగా, వేద్వికా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఎ. శివ సత్యం కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు.ఈ చిత్రంలోని 'ఏ మౌనమో' పాటను ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ చేతుల మీదుగా ఘనంగా విడుదల చేశారు. పాట విడుదల అనంతరం దీనికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తోంది. సినిమాలోని కథ, భావోద్వేగాలకు అనుగుణంగా రూపొందిన ఈ పాట ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని చిత్ర యూనిట్ చెబుతోంది."అంతర్యామి" చిత్రంలో ఆమని, కస్తూరి, శ్రీతమ్ దాస్, ప్రదీప్ బట్టా, మైఖేల్ సిద్ధు, పవన్ రాయల్, దేబాంశి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వాసు కుప్పిలి పరిచయం అవుతున్నారు.చిత్రానికి ఛాయాగ్రహణం: మహేందర్ ఎస్, కె. గుణశేఖరన్, సంగీతం: జి.జె. కార్తికేయన్, ఎడిటింగ్: అశోక్ బోయిన, కొరియోగ్రఫీ: ఆర్. పవన్, సాగర్ వెలూరు, పబ్లిసిటీ డిజైన్: వివా రెడ్డి.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బుస్సా బాలరాజు.నిర్మాతలు: శీల సత్యనారాయణ, జ్ఞానరంజన్ సాహు, అమృత్ నిషాద్."కర్మ అవైట్స్ యూ" అనే ఆసక్తికరమైన

## "కెమిస్ట్రీ"తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్న హీరోయిన్ నభా నటేష్



వుదయం సినిమా: హీరోయిన్ నభా నటేష్ మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రిన్స్ ధ్రువ సర్జా హీరోగా నటిస్తున్న కెమిస్ట్రీ సినిమాలో నభా హీరోయిన్ గా అలరించబోతోంది. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి.విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. దర్శకుడు విశాల్ ఆత్రేయ రూపొందిస్తున్నారు. ఈ రోజు ఈ చిత్ర టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. కెరీర్ బిగినింగ్ లో రొమాంటిక్ మూవీస్ లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ కొంత గ్యాప్ తర్వాత మళ్లీ ఈ జానర్ లో కెమిస్ట్రీ సినిమా చేస్తోంది. చాలా రోజుల తర్వాత ఒక కంప్లీట్ లవ్ స్టోరీలో కెమిస్ట్రీ సినిమాతోనే నభా కనిపించడం విశేషం. ధ్రువ సర్జా, నభానటేష్ మధ్య ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ఈ సినిమాకు హైలైట్ గా నిలవనుంది. ఈ ఫ్రెష్ పెయిర్ ను తెరపై చూసేందుకు ఆడియెన్స్ వేచి చూస్తున్నారు. ఈ ఏడాది

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No: 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.